21-09Pg1exHMNWJQEKV 1 VJA_21-09Pg1exHMNWJQEKV.qxd 9/21/2025 12:42 AM Page 1

మొజాయిక్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 231 పేజీలు: 12 వెల: 8.00

అమెరికా ఒత్తిడికి తలొగ్గిన ఐరోపా కూటమి 9లో

2027లో బుల్లెట్ రైలు పరుగులు

# ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం




శనివారం మాచర్లలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

## వచ్చేజూన్‌కు 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్'ను పూర్తిగా నిర్మూలిద్దాం

చెత్తనేకాదు, చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం

వరికపూడిశెల పూర్తి చేసి పల్నాడు పల్లెలకు సాగునీరు అందిస్తాం

ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కారంపూడి వీరారాధన ఉత్సవాలు

మాచర్ల 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో సిఎం చంద్రబాబు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబరు 20:** రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్రంరాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై సీఎం మాట్లాడుతూ మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటి వారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేక పోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి విద్రోహ శక్తులుగా మారకూడదు అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. చెత్తనే కాదు చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కోసం పల్నాడుకు వచ్చాను. స్వచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్‌టన్నుల చెత్తనురోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా >>2



## ట్రంప్ పేల్చిన 'వీసా' బాంబు

హెచ్1బి వీసాలకు ఇక ఫీజు లక్ష డాలర్లు

ఐటీ, సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ కార్పొరేట్లకు మరింత భారం

భారత్ టెక్కీల కట్టడికే ట్రంప్ తాజా నిర్ణయం

**వాషింగ్టన్‌డీసీ, సెప్టెంబరు 20:** భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో శరాఘాతం ఆలాంటి నిర్ణయం అమలుచేస్తున్నారు. నయాన్నోభయాన్నో భారత్‌ను దారికితెచ్చుకోవాలన్న కుటిలయత్నాలు ఎక్కడా ఫలించకపోవడంతో ఇపుడు విదేశీ వీసాలపై పెన్ను పెట్టారు. హెచ్‌వన్‌బి వీసా కోసం కొత్త నిబంధనలను అమల్లోకి తెచ్చారు. ఇకపై హెచ్1బీ వీసా అప్లికేషన్ ఫీజు 100,000 డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు దాదాపు 88 లక్షలు వసూలు చేయాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.1లక్ష నుంచి రూ.6 లక్షల మధ్య ఉండేది. వాషింగ్టన్ డీసీ వైట్ హౌస్‌లో ఓవల్ ఆఫీస్‌లో శనివారం ఆయన ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం లక్షలాది మంది విదేశీ నిపుణులను, ముఖ్యంగా అమెరికా హెచ్1బి వీసాపై ఎక్కువగా ఆధారపడిన భారతీయ ఐటీ, టెక్నాలజీ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. హెచ్‌వన్‌బీ వీసా 1990లో ప్రారంభమైంది. అమెరికాలో కొరత ఉన్న రంగాల్లో ఉన్నత విద్యావంతులు, నిపుణులైన విదేశీ నిపుణులను నియమించుకోవ >>2



## లాల్ 'దాదా'

ప్రముఖ మలయాళనటుడు మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, 23న ప్రదానం

బహుభాషానటునిగా గుర్తింపు పొందిన 'పద్మభూషణ'డు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** బహుభాషా చిత్రాల మళయాళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. అవార్డుల ఎంపిక కమిటీ మోహన్‌లాల్‌నున ఎంపికచేసినట్లు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖప్రకటించింది. చలన చిత్రరంగంలో మోహన్‌లాల్ జీవితం భావితరాలకు స్ఫూర్తినిచ్చేదిగా ఉందని, దర్శకుడు, నిర్మాతగాను, బహుబాషా నటుడిగాను అనితరసాధ్యమైన నటనను ప్రదర్శించారని కేంద్ర ప్రభుత్వం కొనియాడింది. భారత చలనచిత్ర రంగానికి అత్యుత్తమ ప్రమాణాలను తీర్చిదిద్దిన ప్రముఖులని సమాచారశాఖ వెల్లడించింది. 71వ జాతీయ చలనచిత్రోత్సవాల్లో ఈ అవార్డును బహూకరించనున్నట్లు కేంద్రంప్రకటించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఈనెల 23వ తేదీ జరుగుతుంది. గత ఏడాది ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం లభించింది. 1978లో తిరణోత్తమ్‌తో చిత్రరంగ ప్రవేశం చేశారు మోహన్‌లాల్. నాలుగు దశాబ్దాలకు పైగా సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతున్న మోహన్‌లాల్ మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో 350కిపైగా చిత్రాల్లో నటించారు. గతంలో ప్రముఖ నటులు డా.అక్కినేని నాగేశ్వరరావు, ఎల్వీప్రసాద్, డా.రామానాయుడు, బిఎన్‌రెడ్డి వంటి ప్రముఖులు ఈ అవార్డును పొందినవారిలో ఉన్నారు.

**మోహన్‌లాల్ బహుముఖ ప్రజ్ఞావంతుడు: ప్రధానిమోడీ** మోదీ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన మోహన్ లాల్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. మలయాళ సినిమాకు మోహన్‌లాల్ ఒక జ్యోతి వంటి వారని ప్రశంసించారు. మోహన్‌లాల్ సాధించిన విజయాలు రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరుకుంటున్నాను. మోహన్‌లాల్ ప్రముఖ ప్రజ్ఞాశాలి. దశాబ్దాలుగా చేసిన గొప్ప కృషితో ఆయన మలయాళ సినిమా, నాటక రంగానికి ఒక వెలుగులా నిలుస్తున్నారు.

లిక్కర్ స్కామ్

## ముగిసిన సిట్ సోదాలు

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ సోదాలు ముగిసిన ఆ పరిధిలోని పోలీసు అధికారులు తెలిపారు.ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు సోదాలు ముమ్మరం చేసింది, ఈ క్రమంలో హైదరాబాద్, చెన్నైలో చేపట్టిన సోదాలు ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి కార్యాలయాల్లో సమారు 7 గంటల పాటు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్, కొండాపూర్‌లోని వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలో సోదాలు చేసి.. హార్డ్ డిస్క్‌లు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే.. అనిల్ రెడ్డికి సంబంధించి చెన్నైలో 9 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాలు కూడా ముగిసినట్లు అధికారులు వివరించారు. నిందితుడు వైఎస్ అనిల్‌రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. అనిల్ రెడ్డి కంపెనీల ద్వారా ముడుపుల లావాదేవీలు జరిగినట్లు సిట్ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈమేరకు సోదాలు నిర్వహించారు. >>2

# విద్యుత్తు సుంకాలపై సర్కారుకు ఊరట

## తిరిగి చెల్లించాలన్న హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే



**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ వాణిజ్య వినియోగదారుల నుంచి వసూలు చేసే సుంకాలను 6 పైసల నుంచి రూపాయికి పెంచుతూ 2022 ఏప్రిల్ 8న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోఎంఎస్ నంబరు 7ను కొట్టేస్తూ,దాని ప్రకారం వసూలు చేసిన రూ.6,200 కోట్ల మొత్తాన్ని వినియోగదారులకు తిరిగి చెల్లించాలని ఏపీ హైకోర్టు గత జూన్ 26న జారీ చేసిన ఆదేశాలపై స్టే విధించింది. ఈ మేరకు జస్టిస్ పిఎస్ నర్సింహ,జస్టిస్ ఎఎస్ చందూర్కర్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను 2026 ఫిబ్రవరికి వాయిదా వేసింది. ఏపీ విద్యుత్తు సుంకాల చట్టం-1939 లోని సెక్షన్ 3 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు విక్రయ లైసెన్సుదారుల నుంచి యూనిట్‌కు 4 పైసల చొప్పున సుంకం వసూలు చేస్తూ వచ్చింది. 1994లో ప్రభుత్వం ఈ సుంకాన్ని 4 పైసల నుంచి 6 పైసలకు పెంచిందాఇ. అయితే ఈ ఆర్థిక భారాన్ని ధరించడం తమకు కష్టమవుతుంది కాబట్టి ఈ మొత్తాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని డిస్కంలు చేసిన విజ్ఞప్తిని అంగీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 1994లో జిఓ నంబరు 277 విడుదల చేసింది. ఈ 6 పైసలను ఎప్పటికీ అలాగే ఉంచే అవకాశం లేకుండా 'విభిన్న వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన లెక్కల ప్రకారం సుంకం విధించడానికి అవకాశం కల్పిస్తున్నాం'అని పేర్కొంటూ ఏపి విద్యుత్తు సుంకం చట్టానికి 2021 ఆగస్టు 26న సవరణ చేసింది. దాన్ని అనుసరించి గృహ,వ్యవసాయ వినియోగదారులను మినహాయించి మిగిలిన వాణిజ్య,పరిశ్రమల వినియోగదారులపై విద్యుత్ సుంకాన్ని యూనిట్‌కు 6 పైసల నుంచి రూ.1కి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022 ఏప్రిల్ 8న జీఓఎంఎస్ నంబరు 7 జారీ చేసింది. దాని ప్రకారం డిస్కంలు వినియోగదారుల నుంచి మొత్తం రూ.6,292.18 కోట్లు వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించాయి. ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ 1,700 మంది హైకోర్టును ఆశ్రయించగా,ఏకసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లోని కొన్నింటిని సమర్థిస్తూ,మరికొన్నింటిని కొట్టేస్తూ 2023 సెప్టెంబరు 15న తీర్పు చెప్పింది.అయితే ఇందులో కొన్ని అంశాలు వినియోగదారులకు వ్యతిరేకంగా,మరికొన్ని అంశాలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో ఇరువర్గాలు ఏకసభ్య ధర్మాసనం తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశాయి. వినియోగదారుల నుంచి సుంకం వసూలు చేయడానికి డిస్కంలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదన్న ఉద్దేశ్యంతోనే ఏకసభ్య ధర్మాసనం గత నిర్ణయాన్ని కొట్టేసిందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు సుంకాల వసూలకు అనుమతిస్తూ 2024 అక్టోబరు 23న జీఓఎంఎస్ నం.22 జారీ చేసింది. అలాగే డిస్కంలు ప్రతి యూనిట్‌పై 6 పైసల నుంచి రూ.1 వరకు సుంకాలు చెల్లించాలని పేర్కొంటూ 2024 డిసెంబరు 19న విద్యుత్ చట్టసవరణ చేసింది. ఆ సవరణ 2021 ఆగస్టు 26 నుంచే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. దాంతో వాణిజ్య వినియోగదారులు ఈ అంశాన్ని హైకోర్టు డివిజన్ ధర్మాసనం ఎదుట సవాల్ చేశారు. దానిపై విచారించిన హైకోర్టు విద్యుత్ సుంకాన్ని 6 పైసల నుంచి రూ.1కి పెంచుతూ విద్యుత్ చట్టం లోని సెక్షన్ 3కు చేసిన సవరణను సమర్థించింది. విద్యుత్ సుంకం విధింపు కోసం విభిన్న వినియోగదారులను గుర్తించే అధికారాన్ని ప్రభుత్వానికి అప్పగించడాన్ని కొట్టేసింది. అలాగే విద్యుత్ సుంకం బకాయిలను పాత తేదీ నుంచి వసూలు చేసుకోవడానికి అనుమతిస్తూ చేసిన సవరణలనూ డిస్మిస్ చేసింది. జీఓ ఎంఎస్ నంబరు 22 కొట్టేయ డంతో పాటు,మొత్తం వివాద కాలంలో 1994 >>2

## రేపటి నుంచి తగ్గనున్న పాల ధరలు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పాల ధరలు తగ్గనున్నాయి. సంగం, విజయ డెయిరీలు పాల ధరను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. అంతే కాదు. పన్నీరు, వెన్న, నెయ్యి వంటి ఇతర పాల ఉత్పత్తుల ధరలను కూడా తగ్గిస్తున్నట్లు ఆయా డెయిరీలు ప్రకటించాయి. ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా కీలక మార్పులు తీసుకొచ్చింది. కేవలం రెండు స్లాబులకే జీఎస్టీలను పరిమితం చేసింది. దీంతో పేద, మధ్య తరగతి వర్గాలకు సంబంధించిన వస్తువులు ఎక్కువగా 5శాతం స్లాబు పరిధిలోకి వచ్చాయి. ఫలితంగా వాటి ధరలు భారీగా తగ్గనున్నాయి. ఇప్పటికే సబ్బులు, షాంపులు, ఇతర వస్తువుల ధరలను తగ్గిస్తూ ఆయా కంపెనీలు ప్రకటించాయి. అయితే, తగ్గిన ధరలు ఈనెల 22వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. కేంద్రం జీఎస్టీ తగ్గింపు కారణంగా ఏపీలో >>2

## పంచాయతీల్లో పట్టణ స్థాయి ప్రగతి



గ్రామాల్లో మరింతగా మౌలిక సౌకర్యాలు

విధానాల్లో సమూలమార్పులకు ప్రణాళిక

పంచాయతీల పునర్వర్గీకరణపై సమీక్ష జరిపిన డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ పంచాయతీల్లో పట్టణ స్థాయి సౌకర్యాల కల్పన లక్ష్యంగా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్నారురాష్ట్ర ఉపముఖ్యమంత్రి( పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) పవన్ కళ్యాణ్ అన్నారు.దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి కలలను సాకారం చేస్తూ ప్రతి పల్లెలో మౌలిక వసతులు మెరుగుపరచే దిశగా పంచాయతీ కార్యాలయాల్లో పౌర సేవలు సత్వరమే సక్రమంగా అందేలా పాలన వ్యవస్థను పునర్వ్యవస్థీకరణ చేయబోతున్నారు. అందుకోసం గతంలో ఉన్న లోపభూయిష్ట విధానాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తారు. ఈ మేరకు శుక్రవారం శాసన సభలోని ఉపముఖ్యమంత్రి వారి కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, సాధారణ పరిపాలన శాఖ, ఆర్థిక, న్యాయ శాఖల ఉన్నతాధికారులుతో పంచాయతీల పునర్వర్గీకరణ, నూతన సంస్కరణల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో అమలు చేస్తున్న విధానాలు, >>2


## అయేషా మీరా హత్య కేసు పునర్విచారణ

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో 18 ఏళ్ళ క్రితం ఇబ్రహీంపట్నంలోని ఉమెన్స్ హాస్టల్లో బి.ఫార్మసీ స్టూడెంట్ ఆయేషా మీరాపై హత్యాచారం జరిగింది. ఈ కేసును సిబిఐ పునర్విచారించి కేసులో నిందితుడిగా చేర్చిన సత్యంబాబుపై పెట్టిన ఐపీసీ 376,302 సెక్షన్లపై 19 సిబీఐ కోర్టుకు హాజరై అభ్యంతరాలుంటే చెప్పాలని పేర్కొంటూ ఆమె తల్లిదండ్రులకు నోటీసులు పంపింది. ఈ మేరకు ఆయేషా మీరా తల్లిదండ్రులు విజయవాడలో ఉన్న సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. సిబీఐ తమ కూతురి హత్య కేసులో అందించిన నివేదిక కాపీని తమకు ఇవ్వాలని కోరుతూ ఆయాషా తండ్రి పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌ను పరిశీలించిన కోర్టు తదుపరి విచారణను అక్టోబరు 10వ తేదీకి వాయిదా వేసింది.

పరకామణి చోరీ కేసు

# సిఐడి దర్యాప్తు

## నిందితుడు రవికుమార్ పునర్విచారణ దిశగా చర్యలు



**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించుకునే విదేశీ కరెన్సీని ఓ ఉద్యోగి చేతివాటం చూపి గతంలో చోరీచేశాడనే విజిలెన్స్ అధికారి ఫిర్యాదుపై నమోదైన కేసును తిరిగి పునర్విచారణ చేయాలని హైకోర్టు న్యాయస్థానం ఆదేశించింది. పరకామణిలో ఉద్యోగిగా పనిచేసిన సివి రవికుమార్ అనే అతను 2023 ఏప్రిల్‌లో పరకామణి భవనంలో కరెన్సీ లెక్కింపు నుండి విదేశీ కరెన్సీని చోరీ చేశాడు. ఈ ఘటనను అప్పట్లోనే పరకామణి ఏవిఎస్ఓగా ఉన్న వై.సతీశ్‌కుమార్ గమనించి అతనిని పట్టుకున్నాడు. తదనంతరం తిరుమల 1టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 24/2023 ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. తదనంతరం ఈ కేసు తిరుపతి >>2

## 9 మంది ఐఎఎస్‌లు బదిలీ 2లో

ఎంపి మిథున్‌రెడ్డిని రెండో రోజు విచారించిన సిట్

21-09pg2exHMNWJQECP 2nd_21-09pg2exHMNWJQECP.qxd 9/21/2025 12:36 AM Page 1





శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో పారిశుద్ధ్యపనుల్లో చీపురుపట్టి రోడ్డు ఊడుస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

# ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం

>> పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతో పాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశాం. 33 వేలకు పైగా మెజారిటీతో మాచర్ల చరిత్రలో లేని విధంగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు గెలిపించారు. మాచర్ల పేరు వినగానే నాకు తోట చంద్రయ్య, జాలయ్య, నంబూరి శేషగిరిరావు లాంటి ప్రజాస్వామ్య వీరులు గుర్తొ స్తారు. కత్తి మెడపై పెట్టినా కూడా జై చంద్రబాబు అంటూ చం ద్రయ్య ప్రాణాలు వదిలాడు. జాలయ్యను అతి కిరాతంగా హత మార్చారు. ప్రజాస్వామ్యం కోసం నంబూరి శేషగిరిరావు పోరాడారు. వారందరికీ నిండు మనసుతో నివాళులు అర్పిస్తున్నాను". అని సీఎం చంద్రబాబు అన్నారు. వరికపుడిశెలను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదిపల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారు. మేం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే పోలవరం పూర్తి అయ్యేది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక పనులు వేగవవంతం అయ్యాయని తెలిపారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు.ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందని అన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. కారంపొడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మిర్చి రైతుల విజ్ఞప్తి మేరకు మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. స్వచ్ఛాంధ్ర పచ్చదనం పెంపులో అంతా భాగస్వాములు కావాలిస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. అక్టోబర్ 2 కంటే ముందుగానే గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను 100 శాతం క్లియర్ చేశాం. ఈ లక్ష్య సాధనలో సమర్థవంతంగా పనిచేసిన శానిటేషన్ కార్మికులకు, మునిసిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు. సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టిస్తూనే.. ప్రజలు ఇచ్చే చెత్తకు నిత్యావసరాలు ఇస్తూ డబ్బులు ఆదా చేస్తున్నాం. చెత్త నుంచి కరెంటు, కాంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్ కు పంపిస్తున్నాం. అలాగే డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫై మిత్ర సురక్షిత శిబిరాలు, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులకు బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబర్ 2న సఫాయి మిత్రలు, శానిటేషన్ వర్కర్లు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు స్వచ్ఛ వాలంటీర్లను జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పేదలకు లబ్ది కలిగేలా నిర్ణయాలు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు సూపర్ హిట్ చేశారని సీఎం అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశామన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు.

## విద్యుత్తు సుంకాలపై సర్కారుకు ఊరట

>> డిసెంబరు 9న జారీ చేసిన జిఓ నంబరు 277 మాత్రమే అమల్లో ఉంటుందని,దాని ప్రకారం డిస్కంలు కేవలం 6 పైసలు మాత్రమే వినియోగదారుల నుంచి వసూలు చేయడానికి వీలుంటుందని ఈ ఏడాది జూన్ 26న ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసింది. ఆ తీర్పులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీపై శుక్రవారం జస్టిస్ పీఎస్ నర్సింహ నేతృత్వం లోని ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ రూ.1 సుంకం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన రూ.6,200 కోట్లు వెనక్కు ఇవ్వాలని హైకోర్టు చెప్పిందని,దానిపై స్టే విధించాలని కోరారు. అందుకు జస్టిస్ నర్సింహ స్పందిస్తూ 'అది పన్ను కాదు.సుంకం ఆ మొత్తాన్ని మీరు ఎక్కడ పెట్టారు. ఆ డబ్బు ఎక్కడికిపోయింది. ఏ ప్రయోజనం కోసం ఉపయోగించారు' అని ప్రశ్నించారు. అందుకు ముకుల్ రోహత్గీ బదులిస్తూ అది సుంకమైనా పన్నులాంటిదేనని, ప్రభుత్వ అవసరాల కోసం ఖజానాకు వెళ్లిందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర జాబితా లోని ఎంట్రీ 53 క్రింద ఉంది కాబట్టి చట్ట సవరణ చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం తాము వినియోగదారులకు రూ.6,200 కోట్లు తిరిగి చెల్లించాలని చెప్పిందన్నారు. అందుకు జస్టిస్ నర్సింహ స్పందిస్తూ ఒకవేళ చట్టం రాజ్యాంగ విరుద్ధమైతే ఆ మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించాల్సిందేనని,రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిని ఉద్దేశించి అన్నారు. అందుకు ముకుల్ రోహిత్గీ బదులిస్తూ దీనిపై సుప్రీం కోర్టు తుది నిర్ణయం వెలువరించేంత వరకూ స్టే ఇవ్వాలని కోరారు. ప్రతివాదుల తరపున సీనియర్ న్యాయవాదులు బసవప్రభుపాటిల్,ఆదినారాయణరావు వాదనలు వినిపిస్తూ హైకోర్టు సింగిల్,డివిజన్ బెంచ్‌ల తీర్పులు తమకు అనుకూలంగా ఉన్నట్లు చెప్పారు. పెంచిన సుంకాలు చెల్లించాల్సిన అవసరం లేదని హైకోర్టు చెప్పిందన్నారు. అనంతరం జస్టిస్ నర్సింహ పై ఉత్తర్వులు జారీ చేసారు.

## రేపటి నుంచి తగ్గనున్న పాల ధరలు

>>పాలు, పాల ఉత్పత్తుల ధరలు తగ్గబోతున్నాయి. సంగం డెయిరీ, విజయ డెయిరీలు ధరలు తగ్గించాయి. జీఎస్టీ తగ్గడంతో డెయిరీలో ధరలను తగ్గించాయి. ఈ మేరకు విజయ డెయిరీ లీటరు పాలపై రూ.5 వరకు తగ్గించింది. అదేవిధంగా పన్నీరు, వెన్న, నెయ్యి ధరలను కూడా తగ్గించింది. సంగం డెయిరీ కూడా పాల ఉత్పత్తుల ధరలను తగ్గించింది. జీఎస్టీ తగ్గడంతో సంగం డెయిరీ, విజయ డెయిరీలు ధరలను తగ్గించాయి. విజయ (టెట్రా) పాలు లీటరుపై రూ.5, పన్నీరు కిలో రూ.20, వెన్న కిలో రూ.30, నెయ్యి కిలో రూ.30, ఫ్లేవర్డ్ మిల్క్ లీటరుపై రూ.5 వరకు తగ్గించినట్లు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. తగ్గించిన ధరలు ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్నాయి.సంగం డెయిరీ పాల ఉత్పత్తుల ధరలు తగ్గాయి. డెయిరీ ఎండీ గోపాల్ కృష్ణన్ మాట్లాడుతూ.. యూహెచ్‌టీ పాలు లీటరుపై రూ.2, పన్నీరు కిలో రూ.15, నెయ్యి కిలో రూ.30, వెన్న కిలో రూ.30, మిల్క్ షేక్ లు లీటరు రూ.5, బేకరీ ప్రొడక్టుల కిలోపై రూ.20 తగ్గించినట్లు చెప్పారు





# ఓజీ క్రేజీ

## మొదటి టిక్కెట్టు లక్షకు కొనుగోలు

**చిత్తూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నటించిన సినిమా ఓజీకి విపరీతమైన క్రేజీ లభిస్తోంది. చిత్తూరు జనసేన నాయకుడు, పవన్‌కళ్యాణ్ అభిమాని లోచన్ శ్రీరామ్ ఓజీ సినిమా మొదటి టిక్కెట్టును 1 లక్ష రూపాయలు పెట్టి కొనుగోలు చేశాడు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా సెప్టెంబర్ 25న రాష్ట్ర వ్యాప్తంగా విడుదల అవుతుంది. చిత్తూరులో ఓజీ సినిమా రాఘవ ధియేటర్‌లో విడుదల కానుండటంతో శనివారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అభిమాని, జనసేన నేత లోచన్ శ్రీరామ్ రాఘవ ధియేటర్ మేనేజర్ శేఖర్ నుండి ఓజీ సినిమా మొదటి టిక్కెట్లును కొనుగోలు చేశాడు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఓజీ సినిమా ప్రీమియర్ షో టికెట్టు ధరను వెయ్యి రూపాయలుగా నిర్ణయిస్తూ ప్రత్యేకంగా జిఓ జారీ చేసిన విషయం తెలిసిందే. తన అభిమాన నటుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా మొదటి టిక్కెట్టును రూ.1 లక్ష పెట్టి కొనుగోలు చేశానని, ఈ డబ్బును జనసేన నేతలకు అందించి చిత్తూరు నాయనిచెరువు పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్ట డానికి వినియోగించాలని కోరడం జరిగిందని, అందుకు వారు సమ్మతిచారని లోచన్ శ్రీరామ్ పేర్కొన్నాడు.

# 9 మంది ఐఏఎస్‌లు బదలీ

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 9 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ జెన్‌కో ఎండీగా నాగలక్ష్మి,. ఆర్‌అండ్ బీ డెరెక్టర్‌గా ప్రశాంతి.ఎక్సైజ్ డెరెక్టర్‌గా శ్రీధర్,.సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్‌గా భార్గవ్.స్టాంప్స్ రిజిస్ట్రేషన్స్ ఐజీగా అంబేద్కర్ కృష్ణా జిల్లా జేసీగా నవీన్,ఖాదీ గ్రామీణ పరిశ్రమల సీఈవోగా కట్టా సింహాచలం..నెల్లూరు జిల్లా జేసీగా వెంకటేశ్వర్లు.ఎస్ఈసీ కార్యదర్శిగా మల్లిఖార్జున్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది.ఈ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.

## వారం - వర్జ్యం

21-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
● అమావాస్య రా.1.25
పూర్వఫల్గుణి ఉ.9.33
వర్జ్యం : సా.5.19-7.02
దు.సా.4.25-5.14
రాహుకాలం - సా.4.30-6.00

## వారఫలం

**మేషం :** అధిక శ్రమ చేయకుండానే లక్ష్యసాధనను సాధనను సాధిస్తారు. ప్రయాణాలు.

**వృషభం:** బంధువులను సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం.

**మిథునం:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ఓర్పుతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.

**కర్కాటకం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**సింహం:** కీలక నిర్ణయాలలో స్వతంత్ర ఆలోచనా శ్రేయస్కరం. వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** పారిశ్రామిక రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు చేస్తారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. నూతన పెట్టుబడులలో నిదానం అవసరం.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. నూతన విద్యలయందు ఆసక్తిని చూపుతారు.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** కుటుంబంలో నూతన బాధ్యతలు చేపడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది

**మీనం :** సంతానం పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఇంటా బయట అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పరకామణి చోరీ కేసు సిఐడి దర్యాప్తు

>> రెండవ అదనపు మున్సిప్ కోర్టులో విచారణ చేపట్టారు. 2023మేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు.అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది. గతంలో వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు, గత టిటిడి బోర్డులో పెద్దలు, ఓ ఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించి వాటాలు పంచుకుని లోక్‌అదాలత్‌లో రాజీచేశారనేది ప్రధాన ఆరోపణ. ఇదే అంశంగా తిరుమల పరకామణిలో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని తాజాగా బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. ఇదే కేసుపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో ఫిర్యాదు చేయడంతో కేసు విచారణ చేపట్టిన ధర్మాసనం పూర్తిస్థాయిలో దేవుని పరకామణిలో సొమ్మును కాజేసిన రవికుమార్‌ను తప్పించిన పోలీస్ అధికారి, టిటిడి ఉన్నతాధికారి ఎవరనే కోణంలో కేసును పునర్విచారణ చేయాలని సిఐడి ఐజిని ఆదేశించింది. ఇందుకు సంబంధించి మూడురోజుల్లో ఈకేసు వివరాలు సిఐడి ఐజి ద్వారా న్యాయస్థానానికి తెలియాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో పరకామణిలో వందకోట్ల రూపాయలు విలువైన విదేశీ కరెన్సీ చోరీకేసులో నిందితుడుగా ఉన్న రవికుమార్‌ను సిఐడి విచారణ చేస్తే దానివెనుక ఉన్న పాత్రధారులు ఎవరనేది, ఎంతమొత్తంలో చేతులుమారాయనేది తీగలాగితే డొంక కదలనుందనేది టిటిడి వర్గాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయంపై శనివారం ప్రస్తుత టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి ఇద్దరూ కూడా పూర్తి సిసికెమెరా ఆధారాలతో మీడియాముందుకు వచ్చారు. ఎంతో విలువైన దేవుని కానుకలు విదేశీ కరెన్సీ డాలర్లు దొంగతనం జరిగినా మధ్యస్థం చేసిన అధికారులు ఎవరనేది,రవికుమార్ ఎక్కడెక్కడ ఆస్తులు కూడబెట్టారు, అక్రమంగా సంపాదించారు అనే వివరాలు కూడా ఇప్పుడు సిఐడి విచారణతో వెలుగులోకి రానుంది. మొత్తంమీద శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పరకామణి చోరీకేసు పునర్విచారణ సిఐడి చేపట్టనుండటం ప్రపంచంలోని శ్రీవారి భక్తుల్లో కూడా ఒకింత ఆసక్తికర అంశంగా మారింది.

## ఎంపి మిథున్‌రెడ్డిని రెండో రోజు విచారించిన సిట్



**విజయివాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడైన వైసిపి ఎంపీ మిథున్‌రెడ్డిని రెండో రోజు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. లిక్కరు కుంభకోణంలో ఎంపీ మిథున్‌రెడ్డి కీలక నిందితునిగా ఉన్నారు.ప్రస్తుతం ఆయన రాజమహేంద్రవరం కేంద్రకారాగారం రిమాండ్ ఖైదీగా ఉన్నరు. ఈ క్రమంలో ఎంపీ మిథున్‌రెడ్డిని విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టును సిట్ కోరింది.కోర్టుఎంపీ మిథున్‌రెడ్డిని విచారించేందుకు సిట్‌కు రెండు రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది.ఈ క్రమంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి ఆయనను విజయవాడకు తరలించారు. శనివారం సాయంత్రం విచారణ పూర్తయింది. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించనున్నారు. ఇక మిథున్‌రెడ్డి తొలిరోజు విచారణ 4 గంటల్లోనే ముగిసింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన విచారణ మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. మిథున్‌రెడ్డిని రెండు రోజుల కస్టడీకి తీసుకున్న సిట్ అధికారులు తొలిరోజైన శుక్రవారం 50 కి పైగా ప్రశ్నలు సంధించినట్లు సమాచారం.ఈ రోజు కూడా మిథున్‌రెడ్డి పలు అంశాలకు సంబంధించి ప్రశ్నించినట్లు సమా చారం.కీలకంగా ఆయన చెందిన ఖాతాల్లో రూ.కోట్లు జమ ఏలా అయ్యాయని ప్రశ్నించారంటున్నారు.

## ట్రంప్ పేల్చిన 'వీసా' బాంబు

>> దానికి దీనిని ప్రవేశపెట్టారు. అయితే కంపెనీలు దీనిని దుర్వినియోగం చేస్తున్నాయని ట్రంప్ సహా ఆయన ప్రభుత్వంలోని పలువురు ధ్వజమెత్తుతున్నారు. ఈ నిర్ణయంతో హెచ్1బి వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని ఆపడంతో పాటు ఇకపై అమెరికా కంపెనీలు అత్యున్నత నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులను మాత్రమే నియమించుకుంటాయని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. ఈచర్య అమెరికా ఉద్యోగాలను కాపాడడమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టిస్తుందని నమ్ముతోంది. ట్రంప్ సంతకం చేసిన ఉత్తర్వుల్లోని నిర్ణయాలపై వైట్‌హౌస్ స్టాఫ్ సెక్రటరీ విల్ షార్ఫ్ వివరాలు వెల్లడించారు.హెచ్1బి వ్యవస్థలో జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టడానికే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నిజానికి హెచ్1బీ వీసా వ్యవస్థ అత్యధికంగా దుర్వినియోగం అవుతున్న వలస విధానాల్లో ఒకటి. ఈ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశం అమెరికన్లు పని చేయలేని రంగాల్లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే తీసుకురావడం లక్ష్యంగా జారీ అయ్యేవి.

## పట్టణ స్థాయి ప్రగతి

>> అందులో లోపాలు, చేయాల్సిన మార్పులు చేర్పుల ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నూతనంగా అమలు చేయనున్న ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు.దాదాపు 50ఏళ్ల నాటి సిబ్బంది నమూనాకు మార్పు చేర్పులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుంది. కార్యక్రమంలో జి.ఏ.డి. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి .ఎస్. రావత్ గారు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్ చంద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకమిషనర్ కృష్ణతేజ, న్యాయ శాఖకార్యదర్శిప్రతిభాదేవి, ఒ.ఎస్.డి. వెంకటకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిట్ సోదాలు

>> పలు డాక్యుమెంట్లను పరిశీలించారు. గతంలో అనిల్‌రెడ్డి ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేసినట్లు తెలుస్తోంది. అలాగే వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో ఇసుక స్కాంకు పాల్పడినట్లు అనిల్‌పై ఆరోపణలున్నాయి. చిత్తూరు జిల్లా లోని శాంతిపురానికి చెందిన అనిల్‌రెడ్డిపై మరికొన్ని ఆరోపణలున్నట్లు కూడ సమాచారం.ఇక లిక్కర్ కేసు దర్యాప్తులో ఖజానాకు రూ.4వేల కోట్లు గండిపడినట్లు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ గుర్తించినట్లు సమాచారొ. కిక్ బ్యాగుల రూపంలో వేల కోట్ల రూపాయలు మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ వ్యాఖ్యానించినట్లు కథనం. తొలుత సిఐడీ నమోదు చేసిందని, దాని ద్వారా దర్యాప్తు చేసినట్లు పేర్కొంది. శనివారం జరిగిన సోదాల్లో రూ.38 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. ఏకకాలంలో ఏపీ,తెలంగాణతో పాటు చెన్నై,తంజావూరు సహా పలు చోట్ల తనిఖీలు చేపట్టినట్లు చెప్పింది. అంతేకాకుండా పలు కీలక పత్రాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది.



విజయనగరంలో విషాదం

## పురుగుల మందు తాగి దంపతుల ఆత్మహత్య

### అనారోగ్య సమస్యలే కారణం

**విజయనగరం, సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి** విజయనగరంలో విషాదం చోటు చేసుకుంది. నగరంలోని వి.టి.అగ్రహారానికి చెందిన ఇద్దరు వృద్ధ దంపతులు అనారోగ్య సమస్యలతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వి.టి.అగ్రహారానికి చెందిన కానూరి సత్యనారాయణ (62), కానూరి పార్వతి (55) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీర్ఘకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న పార్వతి ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో ఆమె భర్త సత్యనారాయణ కూడా మానసిక సమస్యతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి దంపతులిద్దరు ఇంటి తలుపులు వేసుకుని పురుగుల మందు తాగి పడుకున్నారు.శనివారం ఉదయం పది గంటల వరకు తలుపులు తీయకపోవడాన్ని గమనించిన స్థానికులు అనుమానంతో సమీపంలో జూట్ మిల్లు వద్ద ఉంటున్న కుమారుడికి సమాచారం అందజేశారు. కుమారుడు వచ్చిన తర్వాత స్థానికులు తలుపులు తెరిచి చూసేటప్పటికే వీరిద్దరూ మృతి చెంది ఉన్నారు. దీంతో వారి కుమారుడు విజయనగరం గ్రామీణ పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. గ్రామీణ ఎస్సై అశోక్ కుమార్ మృతుల కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్‌గా పారఖార్ జైన్



**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమా చార పౌర సంబం ధాల శాఖకమిషనర్‌గా పారఖార్ జైన్ నియ మిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు జైన్ సచివాలయంలోని ఆర్. టీ.జీ.ఎస్. సిఈఓగా బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల వరకు సమాచారశాఖ సంచాలకుని చేసిన హిమాన్షు శుక్లానెల్లూరు జిల్లా కలెక్టరుగా నియమితులయ్యారు.ఈ క్రమంలో సమాచార పౌర సంబంధాలశాఖ కమిషనర్‌గా పారఖార్ జైన్ నియమితులయ్యారు.



స్కోచ్ అవార్డును అందుకుంటున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవిత

# బిసి యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం: మంత్రి సవిత

### పోటీ పరీక్షల్లో బీసీ యువతకు ఉచిత శిక్షణకు స్కోచ్అవార్డు

### ఢిల్లీలో అవార్డు అందుకున్న మంత్రి

### అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన తరగతులకు గౌరవ ప్రదమైన జీవనంతో పాటు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ యువతకు ప్రభుత్వ నిర్వహణలో భాగస్వామ్యం కల్పిస్తూ అధిక ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాల అందించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.న్యూఢిల్లీలోని ఓక్ హాల్ లో శనివారం జరిగిన స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ సోషల్ జస్టిస్ సెక్యూరిటీ విభాగంలో బంగారు స్కోచ్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. అన్న ఎన్టీఆర్ వెనుకబడిన తరగతులను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సాహించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారు. అభివృద్ధి అట్టడుగు వర్గాలకు తీసుకెళ్లినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాని నరేంద్రమోడి భావిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో బీసీ నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమ శాఖ వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో మెగా డీస్సీకి ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా నిర్వహించిన శిక్షణా కేంద్రాల్లో 1,674 మందికి, ఆన్ లైన్ ద్వారా మరో 4,774మందికి ఇలా మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో శిక్షణ పొందిన వారిలో 246 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారన్నారు. విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా 83 మందికి సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ అందజేయగా, వారిలో గ్రూప్ 2మెయిన్స్‌కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ 1కు పది మంది ఎంపికయ్యారన్నారు. ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారన్నారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు మరో మరో ఆరుగురు, ఆర్.ఆర్.బి లోకో పైలట్ గా మరో అభ్యర్థి ఎంపికయ్యారన్నారు. మరికొన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు మరికొందరు అర్హత సాధించారన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ అందజేసినందుకు గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు బీసీ సంక్షేమ శాఖకు ప్రకటించడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. అవార్డు స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. రాబోయే కాలంలో బీసీ యువతకు అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందివ్వనున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నామన్నారు. విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో మెగా బీసీ స్టడీ సర్కిళ్లను నిర్మించే ఆలోచన ఉందన్నారు. అంతకుముందు స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చార్, ప్రొఫెసర్ మహేందర్ దేవ్ చేతుల మీదుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులుఎస్.సవిత అవార్డు స్వీకరించారు.

# దుకాణాలు, ఫ్యాక్టరీల్లో పని గంటలు పెంపు

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లోని దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీల్లో పని గంటలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే పనిగంటల పెంపు సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. శాసనసభలో ఏపీ దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు2025, ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు2025 లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లులకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దుకాణాలు, సంస్థల్లో ప్రస్తుతం రోజుకు 8 పని గంటలు ఉంది. దీన్ని మరో రెండు గంటలకు అదనంగా 10 గంటలకు పెంచారు. వారానికి 48 పని గంటల్లో మాత్రం ఏ విధమైన మార్పును చేయలేదు. ఫ్యాక్టరీల్లో ప్రస్తుతం 9 పని గంటలు ఉండగా దీన్ని 10 గంటలకు పెంచారు. దాంతో మొత్తం వారానికి 48 పని గంటలే ఉంటాయి. ఫ్యాక్టరీల్లో విశ్రాంతి సమయంతో కలిపి 12 గంటలకు మించకూడదు. ప్రతి ఆరు గంటలకు అర్ధగంట విశ్రాంతి ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఓవర్ టైం మూడు నెలలకు కలిపి దాదాపు 75 గంటలు ఉండగా దీన్ని 144 గంటలకు పెంపు చేశారు. దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీల్లోనూ మహిళలను రాత్రిపూట విధులకు అనుమతిస్తారు. నిబంధనలను పాటించాలి: ప్రస్తుతం ఫ్యాక్టరీల్లో రాత్రి 7గంటలు, దుకాణాల్లో 8.30గంటల వరకు అనుమతించేందుకు అవకాశం ఉండగా దీన్ని రాత్రి 7గంటలు, 8.30 గంటల నుంచి ఉదయం 6గంటల వరకు అనుమతించేలా సవరణ చేశారు. రాత్రి షిఫ్టు చేసేందుకు తప్పనిసరిగా ఆయా మహిళల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇంటి నుంచి పని ప్రదేశం వరకు రవాణా సదుపాయం, భద్రత కల్పించాలి. దుకాణాలు, సంస్థల్లో 20 మందిలోపు సిబ్బంది ఉంటే చట్టం నుంచి మినహాయింపును ఇచ్చారు. అయితే నిబంధనలను మాత్రం పాటించాల్సి ఉంటుంది. వారానికి 72 గంటలు వారానికి 90 గంటలు అంటూ పని వేళలపై కొంతకాలంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. దీనిని ఖండించే వాళ్లే కాకుండా సహా సమర్థించే వాళ్లూ ఉన్నారు. ఈ నేపథ్యంలో అసలు ఉద్యోగులు ఏమనుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేసింది ఓ సర్వే సంస్థ. ఇందులో 78 శాతం మంది భారతీయులు కుటుంబమే తమకు ప్రాధాన్యమని పేర్కొనడం గమనార్హం. దాని తర్వాతే ఏదైనా అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రముఖ జాబ్‌సైట్ ఇండీడ్ ఫ్యూచర్ కెరీర్ రిజల్యూషన్ రిపోర్ట్‌ను విడుదల చేసింది.

సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో ఐదుగురిలో నలుగురు (78 శాతం) కుటుంబ బంధాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఇండీడ్ తెలిపింది. 2025 కెరీర్‌లో రాణించడం కంటే భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో గడపడానికే అధిక ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. తక్కువ పని ఒత్తిడి ఉండే విధంగా చూసుకోవడంతో పాటు మానసిక ఆరోగ్యంపైన సైతం దృష్టి పెట్టాలనుకుంటున్నట్లు ఉద్యోగులు వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయన్న ఆశాభావాన్ని ఇదే సర్వేలో పలువురు వ్యక్తం చేశారు.



విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌కు అందిస్తున్న ఎంపిలు

## విజయవాడ ఉత్సవ్‌కు ఉపరాష్ట్రపతిని ఆహ్వానించిన ఎంపి కేశినేని చిన్ని

**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ కొలువైన విజయవాడలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిష్టాత్మకంగా నిర వ్వహించనున్న విజయవాడ ఉత్సవ్ కార్య క్రమానికి రావాల్సిందిగా భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌ను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని ప్రత్యేకంగా అహ్వానించారు. కేంద్ర పౌరవిమానయానాశాఖామంత్రి రామ్మోహన్ నాయుడు, అమలాపురం యంపి హరీష్ బాలయోగి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబుతో కలసి శనివారం న్యూడిల్లీలో ఉపరాష్ట్రపతిని కలిసి విజయవాడ ఉత్సవ్ ఆహ్వానపత్రికను అందచేసి ఉత్సవ్‌కు హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఉత్సవ విశేషాలను కేశినేని చిన్ని ఉపరాష్ట్రపతికి వివరిస్తూ విజయవాడ నగర సాంస్కృతిక వైభవాన్ని ప్రోత్సహించటమే లక్ష్యంగా ఈఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 22 నుండి జరిగే ఈఉత్సవాల్లో బాగంగా గొల్లపూడిలో విజయవాడ ఎక్స్‌పో, పున్నమీఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాల వేదికలపై సాంస్కృతిక ప్రదర్శనలు, పౌరాణిక నాటకాల ప్రదర్శనలు, ప్రఖ్యాత కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయటంతోపాటు కృష్ణానదీ తీరాన నిర్వహించనున్న లేజర్ షోలు ప్రజల్ని విశేషంగా ఆకట్టుకుంటాయన్నారు. విజయవాడలో తొలిసారి ప్రపంచస్థాయిలో ఏర్పాటు చేస్తున్న ఈకార్నివాల్ భారతదేశంలోనే అతిపెద్దకార్నివాల్‌గా నిలిచిపోతుందని ఉపరాష్ట్రపతికి వివరించి తప్పని సరిగా ఈఉత్సవ్‌కు రావాలని విజ్ఞప్తి చేసారు. ఉత్సవ్ విశేషాలు తెలుసుకున్న ఉపరాష్ట్రపతి ఈ ఉత్సవాలకు తప్పని సరిగా హాజరవుతానని హామీ ఇచ్చారు.


भारतीय प्रौद्योगिकी संस्थान खड़गपुर

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్

ప్రకటన నం.: R/08/2025 తేది: సెప్టెంబర్ 09, 2025

పై ఇనిస్టిట్యూట్, డా॥ బి.సి. రాయ్ మల్టీ స్పెషాలిటీ మెడికల్ రీసెర్చ్ సెంటర్ కొరకు క్రింది స్థానాలకు భారత జాతీయులు, PIOs, OCIs నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

1. ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్
2. అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్
3. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్
4. సీనియర్ రెసిడెంట్

వివరాలకు మరియు అప్‌డేట్స్ కొరకు www.iitkgp.ac.in వీక్షించండి.

ఇ-మెయిల్ ద్వారా దరఖాస్తు యొక్క దాఖలుకు చివరి తేది: 03.10.2025

రిజిస్ట్రార్

CBC 21255/12/0013/2526



ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ

లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ-520002

**నోటీసు**

ఫైల్ నెం. ఎంఐఎస్/డిఐఆర్/ఓఎల్ఎస్‌ఇ/552/2017/VJA-పార్ట్ (1)

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి చట్టం, 2014లోని సెక్షన్ 39(1) ప్రకారం ప్రజలకు తెలియజేయబడుచున్నది ఏమనగా అమరావతి రాజధాని నగరానికి సుమారు 217 చ.కి.మీ. (అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ ప్రాంతాన్ని మినహాయించి) విస్తీర్ణంలో డ్రాఫ్ట్ అర్బన్ డిజైన్ మరియు ఆర్కిటెక్చరల్ గైడ్‌లైన్స్ సిద్ధం చేయబడ్డాయి. ఇవి APCRDA చట్టం, 2014లోని సెక్షన్ 38(2-L)(3) ప్రకారం రూపొందించబడినవిగా నోటిఫై చేయబడుతున్నాయి.

ఈ డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్ మరియు వాటి వివరాలు http://www.crda.ap.gov.in వెబ్‌సైట్‌లో మరియు APCRDA కార్యాలయం, లెనిన్ సెంటర్, గవర్నర్‌పేట, విజయవాడ-520002నందు కార్యాలయ పనిదినములలో పరిశీలనకు అందుబాటులో ఉన్నాయి.

ఈ ప్రకటనపై ఎవరికైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే వారు వాటిని తప్పనిసరిగా లిఖితపూర్వకంగా కమిషనర్, APCRDA లెనిన్ సెంటర్, గవర్నర్‌పేట, విజయవాడ-520002కి పంపవలసి ఉంటుంది లేదా http://www.crda.ap.gov.in లో అప్‌లోడ్ చేయవచ్చును. ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 30 రోజులలోపు పంపవచ్చును.

ఇతర మార్గాల్లో పంపిన అభ్యంతరాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోనబడవు. ఇ-మెయిల్ ద్వారా పంపినవి సైతం పరిగణించబడవు. అభ్యంతరం, సూచన పంపే వ్యక్తి తప్పనిసరిగా తన పేరు, చిరునామా, మొబైల్ నంబర్లు లేదా ల్యాండ్‌లైన్, ఫ్యాక్స్, ఇ-మెయిల్ వివరాలు ఇవ్వాలి. వివరాలు లేకపోతే ఆ అభ్యంతరాలు/ సూచనలు పరిగణించబడవు.

సం/- కమిషనర్, ఏ.పి.సి.ఆర్.డి.ఏ.


## మరో మూడు రోజులు వానలు కురిసే అవకాశం

**విజయవాడ,సెప్టెంబరు 20 ,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీని వర్షాలు వదిలిపెట్టడం లేదు. తాజా వాతావరణ పరిస్థితులను బట్టి మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. శనివారం ఎన్టీఆర్, కృష్ణా, ఉమ్మడి గోదావరి, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి, విజయవాడ నగర పరిసరాల్లో కుంభవృష్టి కురిసింది. దీంతో 65వ జాతీయ రహదారిపై భారీగా నీరు వచ్చి చేరింది. ఇక దక్షిణ కోస్తాంధ్ర, రాయల సీమ, ఉత్తర అంతర కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

## యుద్ధ ప్రాతిపదికన రాజధాని నిర్మాణ పనులు

**విజయవాడ.సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ ధాని అమరావతి నిర్మాణ పనులు సీఆర్డీఏ (క్రడా) ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. క్రడా వద్ద ఉన్న ల్యాండ్ బ్యాంక్ ను సమర్థంగా వినియోగించుకునేందుకు అన్ని విధాలా దృష్టి సారించింది. నిధుల సమీకరణతో పాటు నగరంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకునేందుకు ఇది తోడ్పడుతుందని భావిస్తోంది. రాజధాని కోసం తొలి విడత సమీకరణలో 34,000 ఎకరాలను సీఆర్డీఏ తీసుకుంది. భవిష్యత్తు అవసరాల కోసం సీఆర్డీఏ తన వద్ద 5,020 ఎకరాల మిగులు భూములను ఉంచుకుంది. ఈ భూములను అమ్మగా వచ్చిన నిధులతో నిర్మాణ పనులను చేపట్టాలని ప్రణాళిక వేస్తున్నారు. భూముల వేలం కంటే అనువైన ప్రాంతాల్లో ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసితే అమరావతి అభివృద్ధికి ఊతం ఇచ్చినట్లు అవుతుందన్నారు.


జిల్లా కలెక్టరు, నెల్లూరు వారి ప్రోసీడింగులు ఆర్.సి.జి1/310/2022, తేది. 19.09.2025 నందు ఆమోదించబడినది.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**ఫారం నెం.6 (ఎ)**

2013వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ పునరావాసం పునః స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19 సబ్ రూల్ (1) ననుసరించి.

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువ సుదహరించిన షెడ్యూల్ దాఖలా భూములకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం మొహమ్మదాపురం గ్రామం నందు నెల్లూరుకు పోయే పైపు లైను కొరకు విరువూరు గ్రామంలో విస్తీర్ణం ఎ.1.45 సెంట్లు పట్టా భూమి ప్రజా ప్రయోజనాలా నిమిత్తము అవసరమని, భూమి కావలయునని శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 2013వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ పునరావాసం పునః స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19 సబ్ రూల్ (1) ననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మదికి ఇందు మూలముగా నోటీసు జారి చేయడమైనది.

2018 భూసేకరణ, పునరావాసము, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పునః స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము సామాజిక ప్రభావ అంచనా "విరువూరు గ్రామం నందు పైపు లైను నిర్మాణము కొరకు" ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూ లేవు. శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు వారు చట్టములోని విభాగము 12. క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించేందుకు శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, నెల్లూరు వారికి, వారి సిబ్బంది పనివారికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టములోని సెక్షన్ 11 (4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ రెవిన్యూ డివిజనల్ అధికారి, నెల్లూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకము మరియు కొనుగోలు (క్రయ, విక్రయాలు) ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు ఆక్షేపణలు ఉన్న యెడల సంభందించిన వ్యక్తి/ వ్యక్తులు ప్రకటన ప్రచురించబడిన శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు మరియు శ్రీ రెవిన్యూ డివిజనల్ అధికారి, నెల్లూరు వారి ఎదుట అభ్యంతరములు దాఖలు చేసుకొనవచ్చును.

సంబంధిత భూముల యొక్క ప్లానులు కార్యాలయపు పని దినములలో శ్రీయుత శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరు, నెల్లూరు, వారి కార్యాలయములోగాని, శ్రీయుత నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయములో గానీ తనిఖీ చేసుకొనవచ్చును.

కావున పైన చెప్పబడిన ప్రాజెక్ట్ కొరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం లోని, విరువూరు గ్రామం నందు విస్తీర్ణం 0.1.45 సెంట్ల లేదా హెక్టార్ల లో 0.586806 వాటి భూముల వివరాములు క్రింది విధంగా ఉన్నవని తెలియజేయటమైనది.

**షెడ్యూల్**

ప్రాజెక్టు పేరు : పొదలకూరు మండలం విరువూరు గ్రామం నందు వాటర్ సప్లై స్కీమ్ పైపు లైను నిర్మాణము కొరకు

మండలం: పొదలకూరు గ్రామం: విరువూరు

| క్రమ సం | సర్వే నెం./సబ్ డివిజన్ నెం. | పూర్తి విస్తీర్ణం | భూమి రకం | సేకరించిన విస్తీర్ణం (ఎకరాలు) | సంబందిత ఆసామి పేరు మరియు పట్టదారు చిరునామా (పట్టాదారు/ అనుభవదారు) | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు, కట్టడములు మరియు ఇతర వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 30-1A | 2.72 | పట్టా (మాగాణి) | 0.09 | బచ్చల సురేశ్ కుమార్ రెడ్డి తండ్రి శ్రీనివాసులు రెడ్డి | ప్రభుత్వ భూమి | బచ్చల సురేశ్ కుమార్ రెడ్డి | శ్రీనివాసులు రెడ్డి | ప్రభుత్వ భూమి | వరి పైరు |
| 2. | 30-2B | 0.50 | పట్టా (మాగాణి) | 0.03 | పంచాయతీ స్థలం | ప్రభుత్వ భూమి | పంచాయతీ స్థలం | బచ్చల సురేశ్ కుమార్ రెడ్డి | ప్రభుత్వ భూమి | వరి పైరు |
| 3. | 31-1 | 1.87 | పట్టా (మాగాణి) | 0.13 | శ్రీ రామమందిరం | ప్రభుత్వ భూమి | గౌరవు శ్రీనివాసులు | వయ్యల రావమ్మ | బచ్చల సురేశ్ కుమార్ రెడ్డి | వరి పైరు |
| 4. | 32-1A | 0.73 | పట్టా (మాగాణి) | 0.05 | వయ్యల రావమ్మ భర్త శేషయ్య | ప్రభుత్వ భూమి | వయ్యల రావమ్మ | వయ్యల రావమ్మ | గౌరవు శ్రీనివాసులు | వరి పైరు |
| 5. | 32-2A | 0.75 | పట్టా (మాగాణి) | 0.04 | వయ్యల రావమ్మ భర్త శేషయ్య | ప్రభుత్వ భూమి | వయ్యల రావమ్మ | వయ్యల రావమ్మ | వయ్యల రావమ్మ | వరి పైరు |
| 6. | 32-3A | 0.39 | పట్టా | 0.02 (మాగాణి) | వయ్యల రావమ్మ భర్త శేషయ్య | ప్రభుత్వ భూమి | వయ్యల రావమ్మ | వయ్యల రావమ్మ | వయ్యల రావమ్మ | వరి పైరు |
| 7. | 32-4A | 0.64 | పట్టా (మాగాణి) | 0.04 | వయ్యల రావమ్మ భర్త శేషయ్య | ప్రభుత్వ భూమి | వయ్యల రావమ్మ | వయ్యల రావమ్మ | వయ్యల రావమ్మ | వరి పైరు |
| 8. | 32-5A | 0.60 | పట్టా (మాగాణి) | 0.04 | నూతి శ్రీనివాసులు తండ్రి పెంచలయ్య | ప్రభుత్వ భూమి | నూతి పెంచలయ్య | నూతి శ్రీనివాసులు | వయ్యల రావమ్మ | వరి పైరు |
| 9. | 33-1A | 2.87 | పట్టా (మాగాణి) | 0.09 | నూతి శ్రీనివాసులు తండ్రి పెంచలయ్య | ప్రభుత్వ భూమి | నూతి శ్రీనివాసులు | బచ్చల సుమేధ | నూతి కృష్ణయ్య | వరి పైరు, బోరు-1 షెడు-1 |
| 10. | 33-2A | 1.05 | పట్టా (మాగాణి) | 0.11 | నూతి చిన పెంచలయ్య తండ్రి పెంచలయ్య | ప్రభుత్వ భూమి | నూతి కృష్ణయ్య | నూతి శ్రీనివాసులు | నూతి చిన పెంచలయ్య | వరి పైరు |
| 11. | 33-2A | | పట్టా (మాగాణి) | 0.06 | నూతి శ్రీనివాసులు తండ్రి పెంచలయ్య | ప్రభుత్వ భూమి | నూతి కృష్ణయ్య | నూతి శ్రీనివాసులు | నూతి చిన పెంచలయ్య | వరి పైరు |
| 12. | 34-1 | 1.46 | పట్టా (మాగాణి) | 0.14 | బచ్చల సుమేధా భర్త సురేశ్ కుమార్ రెడ్డి | ప్రభుత్వ భూమి | బచ్చల సుమేధ | డొంక | నూతి శ్రీనివాసులు | వరి పైరు బోరు-1, షెడు-1, టెంకాయ చెట్లు-1 |
| 13. | 36-2A | 0.66 | పట్టా (మాగాణి) | 0.07 | చిర్రా గీర్వాణి కుమారి అలియాస్ నిర్మలా భర్త రామచంద్రా రెడ్డి | డొంక | చిర్రా గీర్వాణి | చిర్రా గీర్వాణి | డొంక | వరి పైరు |
| 14. | 37-2 | 1.60 | పట్టా (మాగాణి) | 0.34 | చిర్రా గీర్వాణి కుమారి అలియాస్ నిర్మలా భర్త రామచంద్రా రెడ్డి | ప్రభుత్వ భూమి | చిర్రా గీర్వాణి | చిర్రా పెంచల రెడ్డి | చిర్రా పెంచల రెడ్డి | వరి పైరు బోరు-1, షెడు-1 |
| 15. | 38-1 | 8.05 | పట్టా (మాగాణి) | 0.20 | చిర్రా పెంచల రెడ్డి తండ్రి విజయ నరశింహా రెడ్డి | చిర్రా పెంచలరెడ్డి | రోడ్డు | కాలవ | చిర్రా రామ చంద్ర రెడ్డి | వరి పైరు |
| మొత్తము | | 23.89 | | 1.45 | | | | | | |


సం/- హిమాన్షు శుక్ల, జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా





# మురిగిపోతున్న కేంద్ర నిధులు..ఆగిపోతున్న గ్రామాల అభివృద్ధి

రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లపై స్పష్టత వచ్చిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే సంకేతాలు ఉండటంతో అధికార యంత్రాంగం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాను గ్రామాలు, వార్డుల వారీగా సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బంది డాటాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల కలెక్టర్లను ఆదేశించింది. జిల్లా, రెవిన్యూ డివిజన్, మండలం, పంచాయతీ, వార్డుల సంఖ్య ఆధారంగా వివరాలు ఉండాలని తెలపడంతో అందుకు సంబంధించిన వివరాలను కూడా అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 566 ఎంపిపిలు, జడ్పీటీసీలు, 5773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని, వాటికి ఎన్నికలు జరుగుతాయని



ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కంటే ఈసారి ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. రాష్ట్రంలో 71 గ్రామ అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలు, వార్డుల సంఖ్యను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య 12,778, వార్డుల సంఖ్య 1,12,694గా లెక్క తేల్చింది. గత ఎన్నికల నాటికి గ్రామ పంచాయతీలు 12,848 ఉన్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు పుర పాలక, నగర పాలక సంస్థల్లో విలీనం కావడం వల్ల పంచాయతీల సంఖ్య తగ్గిందని అధికారులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే పంచాయతీ ఎన్నికలు 2019లో జరిగిన సంగతి తెలిసిందే.

స్థానిక ఎన్నికల్లో ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. స్థానిక ఎన్నికలకు సంబంధించి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ఇందుకు సంబంధించి బిల్లును గవర్నర్ వద్దకు పంపినా ఇంత వరకు గవర్నర్ ఆమోదం తెలుపకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికలు మరింత జాప్యం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మందుగా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీలు జీహెచ్ఎంసీ, నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో కలవడంతో ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. గత లెక్కల ప్రకారం ప్రస్తుతం 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 570ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలున్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల డైరెక్టర్ సృజన ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్‌కు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అవసరమయ్యే నోడల్ అధికారులను ఎంపికచేశారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది ఇంకా స్పష్టతరాకున్నా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. రెండు విడతల ఎన్నికల నిర్వహణ కోసం సరిపడా ఉద్యోగులు, ఇతర అన్నిరకాల పనులను ఇదివరకే పూర్తిచేశారు. తాజాగా ఏ అధికారికి ఎలాంటి నిర్వహణ అప్పగించాలనేది నిర్ణయానికి వచ్చారు. ఎన్నికల సమయంలో వీరికి వివిధ రకాల బాధ్యతలు అప్పగించనున్నారు. ఒక్కొక్కరు ఒక్కోరకమైన పనులను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ మేరకు జాబితాకు కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మోడల్ కోడ్అమలు. ఎన్నికల ఖర్చును పర్యవేక్షిస్తారు. జడ్పీ సీఈఓ జిల్లా అదనపు ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్నారు. సామగ్రి పంపిణీ వ్యవహారం చూస్తారు. డీపీవో సరిపడా ఎన్నికల సిబ్బంది (మ్యాన్పవర్) కేటాయించేలా వ్యవహరిస్తారు. డీఎల్పీఓ బ్యాలెట్ బాక్సుల నిర్వహణ పరిశీలిస్తారు. జిల్లా రవాణా అధికారి ఎన్నికల సామగ్రి తరలించే వాహనాలను సమకూర్చుతారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తారు. సహకార అధికారి ఎన్నికల ఖర్చుల వివరాలను పరిశీలిస్తారు.

**అమరవాది సంపత్ కుమార్**

యువజన, క్రీడల అధికారి పరిశీలకుల బాధ్యతలు చూస్తారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ఓట్ల వ్యవహారం పర్యవేక్షిస్తారు. పౌరసంబంధాల అధికారి మీడియా వ్యవహారాలు చూస్తారు. సంక్షేమాధికారి హెల్ప్ లైన్లో వచ్చే ఫిర్యాదులు, ఓటర్ల సమాచారం అందిస్తారు. ఇడిస్ట్రిక్ మేనేజర్, పంచాయతీ కార్యాలయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెబ్ కాస్టింగ్, ఇతర వ్యవహారాల నిర్వహణ చూస్తారు. గవర్నర్




ఆమోదం పొందని 42శాతం బిసి రిజర్వేషన్లుస్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి ప్రభుత్వానికి అనేక సమస్యలు ఎదురువుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో బిసిరిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూఅసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేసి ఇందుకు సంబంధించిన బిల్లును గవర్నర్‌కు కూడా పంపింది. అయితే గవర్నర్ ఆ బిల్లుకు ఇంత వరకు ఆమోదం తెలుపలేదు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు నిర్వహిస్తే అడ్డుకుంటామనే హెచ్చరికలు ఒక వైపు మరో అక్టోబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు మరోవైపు ఉన్న నేపథ్యంలో ఎటూపాలుపోని సందిగ్ధంలో ప్రభుత్వం ఉంది. ఈనేపథ్యంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు మరింత గడువు ఇవ్వాలని హైకోర్టును కోరేయోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ గడువు ఇచ్చినాస్థానిక ఎన్నికలను ఎంత వరకు సజావుగా నిర్వహించగలమే ఆందోళనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. పోతే అడ్డుకుంటామన్న మాజీ సర్పంచ్‌ల హెచ్చరికలు మరో వైపు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం కల్పించాలనే డిమాండ్ వస్తుండగా అక్టోబర్ 30లో స్థానిక ఎన్నికల నిర్వహించాలని వీటికి సంబంధించి ఏర్పాట్లకు నెలరోజులు సమయం ఇస్తున్నామన్న గడువు కూడా తీరడంతో ఏమిచేయాలో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. వీటిని పరిష్కరించపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై ఇప్పటికే అడ్వకేట్ జనరల్‌తోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులతో గవర్నర్ చర్చించినా కూడా ఇందుకు సంబంధించి తన సమ్మతిని తెలియచేయలేదు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30లోగా గ్రామీణ స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొదటి నెలరోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని, ఆ తర్వాతి 2 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. రిజర్వేషన్లు నెల రోజుల్లో ఖరారు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది. అంటే శుక్రవారం(జులై 25)లోగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉన్నది. కానీ ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై స్పష్టత రాలేదు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈనెల 10న జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీనికి చట్టబద్ధత కల్పనకు పంచాయతీరాజ్ చట్టానికి సవరణలతో ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్‌కు పంపించగా, తాజాగా గవర్నర్‌ను ఆర్డినెన్స్ ముసాయిదాపై న్యాయసలహా కోసం కేంద్రానికి పంపించారు. అయితే ఆర్డినెన్స్ ఇప్పటివరకు గవర్నర్ ఆమోదం కానీ, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కానీ లభించలేదు. ఇదిలా ఉండగా ఉన్న తలనొప్పులు చాలవన్నట్లుగా మహారాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్‌లోని 14 కరమెరి మండలంలోని ముకద్దంగూడ, కోట, అంతాపూర్, పరందోలి, గౌరీ, బోలాపటార్, లెండిగూడ, ఏసాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, పాల్సగూడ, నారాయణగూడ, మహారాజ్ గూడ, శంకర్‌లోధి అనే 14గ్రామాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేవి. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్‌కిందకు వచ్చాయి. వాటిని మా రాష్ట్రంలో చేసుకుంటామని ప్రకటిచ దంతో ఆయా గ్రామాల్లో స్థానిక ఎన్నికలు జరుగుతాయా లేదా అనే సందిగ్ధం నెలకొంది. స్థానిక ఎన్నికల నిర్వహణపై హై కోర్టును మరింత గడువు కోరడం తప్ప మరో గత్యంతరం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285 క్లాజ్ ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర కేబినెట్ నిర్ణ యం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే 285 క్లాజ్ ఎ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ చట్టాన్ని సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ముసాయిదాపై న్యాయసలహా కోసం తాజా గవర్నర్ కేంద్రానికి పంపిం చారు. అయితే గతంలో సుప్రీంకోర్టు సైతం 50శాతానికి మించి రిజర్వేషన్లు ఉండ కూడదంటూ ఇచ్చిన తీర్పును ఈ ఆర్డినెన్స్ ఉల్లంఘించినట్లు అవుతుందా? లేదా? అంటూ గవర్నర్ అనుమానం వ్యక్తం చేశారు. అందులో భాగంగా న్యాయ సలహా కోసం కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఈ ఆర్డినెన్స్ పంపగా ఇంతవరకు అటు నుంచి కూడా ఎటు వంటి సమాచారం రాష్ట్రప్రత్వానికి అందలేదు. వాస్తవానికి గ్రామాల అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం వాటా కింద నెలకు రూ.339 కోట్లను, రాష్ట్ర ప్రభుత్వం తనవాటా కింద రూ.270 కోట్లను విడుదల చేయాల్సి ఉంది. అయితే సుమారు రెండుసంత్సరాలుగా రాష్ట్రప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించక పోవడంతో ఈ రెండు సంవత్సరాలకుగాను కేంద్రం నుంచి రావాల్సిన మొత్తం రూ.8136కోట్లు ఆగిపోయాయి. ఒకవేళ ఎన్నికలు నిర్వహించిన ఆ మొత్తాన్ని తిరిగి విడుదల చేసే అవకాశం లేదని అవి మురిగిపోయినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా నెలకు రూ.270 కోట్లు (రూ.6480 కోట్లు)విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడికక్కడే నిలిచిపోయింది. సర్పంచ్ కార్యాలయాల్లో చెత్తను ఎత్తిపోసే ట్రాక్టర్ల డీజిల్‌ఖర్చే కాకుండా ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్‌పౌడర్‌ను కొనుగోలు చేసేందుకు కూడా నిధులులేని పరిస్థితి ఏర్పడింది. ●

# శాంతించినట్లేనా!

మణిపూర్

కొన్ని గాయాలను కాలమే మాన్పుతుందంటారు. ఒక్కొక్కసారి అదే గాయం మరింత పెద్దది కావొచ్చు కూడా. మణిపూర్ గాయం మానినట్లే కనిపిస్తూ అప్పుడప్పుడు మళ్లీనొప్పి పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో ప్రధాని మోడీ గతవారం ( 13, సెప్టెంబరు) జరిపిన పర్యటన నిజంగా కొత్త శాంతి రేఖలు పరిచినట్లుగానే కనిపిస్తోంది. తెగల మధ్య ఘర్షణలతో దాదాపు రెడున్నరేళ్లుగా మణిపూర్ రగులుతోంది. కొండ ప్రాంతాల్లోని కుకీలు, లోయప్రాంతం లోని మెయితీల మధ్య రాజుకొన్న ఘర్షణలు రోజు రోజుకు రాష్ట్రాన్ని తీవ్ర ఉద్రిక్త పరిస్థితిలోకి నెట్టివేయడంతో అక్కడ సాధారణ ప్రజలు నిలువనీడను సైతంకోల్పోయి వలసబాట పట్టవలసి వచ్చింది. ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మిజోరం, మణిపూర్ మూడింటిలోను తరచుగా ఆందోళనకర పరిస్థితులేర్పడుతున్నా, మణిపూర్‌లో అది జాతుల సమస్య కావడంతో రాజకీయ అస్థిరత పెరిగిపోయి చివరికి గవర్నర్ పాలన దాకా వెళ్లింది. హింసాకాండలో మణించినవారు 300 పైనే. దాదాపు 70వేల మంది నిరాశ్రయులైనట్లు సమాచారం. మెయితీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదనలకు, పలు కొండ ప్రాంతాలను రిజర్వుడు ఫారెస్ట్‌లుగా ప్రకటించడానికి వ్యతిరేకంగా 2023మే నెలలో కుకీలు ఆందోళనలు మొదలు పెట్టారు. అది తర్వాత ఉధృతమై హింసాకాండ తీవ్రస్థాయికి చేరింది. కొన్ని వేలమంది పునరావాస శిబిరాల్లో మగ్గవలసి వచ్చింది. గత శనివారం ప్రధాని ఆ శిబిరాల్లో కొన్నిసందర్శించి నిర్వాసితులకు ఏడువేల ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పడంతో పాటు రాష్ట్రానికి రూ.3వేలకోట్ల ప్యాకేజీ ఇస్తున్నట్లు కూడా ప్రకటించారు. అంతేగాక మరో ఏడువేల కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా చేశారు. ఇది కూడా ఆ ప్రాంత వాసులకు పెద్ద ఉపశమనమే. మణిపూర్ సమస్యను కేంద్రం పట్టించుకోవడం లేదని విపక్షాలు తీవ్రవిమర్శలు చేస్తున్న సమయంలో ప్రధాని ఈపర్యటన జరిపి కొన్ని ఉపశమన చర్యలు తీసుకోవడం ఒక శుభ పరిణామమనే చెప్పాలి. ఇంఫాల్, చుర్‌చాంద్ పూర్ తదితర ప్రాంతాల్లో ప్రధాని పర్యటిస్తుండగా కుంభ వృష్టి కురియడంతో చాలా అంతరాయం ఏర్పడి

**ఎ.వి.వి ప్రసాద్**

నా, విశ్రమించకుండా ఆయన పునరావాస శిబిరాలకు వెళ్లడం ప్రజలకు ఎంతో ఊరట కలిగించింది. ప్రధాని రావాలనీ, తమకు దారి చూపాలనీ ఎన్నో నెలలనుంచి అక్కడి ప్రజలు నిరీక్షిస్తున్నారు. మెయితీల ఇంఫాల్‌లోను, కుకీల చుర్ చాంద్‌పూర్ లోను పర్యటించి ఉభయులను శాంతింపచేయడానికి ప్రధాని యధాశక్తి ప్రయత్నించారు. నిరాశ్రయులు, చిన్నారులు, కుటుంబాలను కోల్పోయిన బాధితులందరిని వరుసగా పరామర్శిస్తూ హోరు వానలో ఆయన జరిపిన పర్యటన విమర్శలు చేస్తున్న విపక్షాలకు కూడా ఆశ్చర్యం కలిగించింది. అయితే ప్రధాని పర్యటన తర్వాత అక్కడ పూర్తిగా శాంతియుత పరిస్థితులు ఏర్పడ్డాయా? అనే ప్రశ్నకు భిన్నమైన సమాధానాలే



ప్రధాని మోడీ

వినిపిస్తున్నాయి. కుకీల ఆగ్రహానికి, మెయితీలు జరిపిన దాడులకు అసలు కారణం అభివృద్ధి కార్యక్రమాలు కాదు. ఇంఫాల్ వ్యాలీలోని మెయితీలు, పర్వతప్రాంతాలలోని కుకీ, నాగ జాతీయుల మధ్య వనరులపై ఆధిపత్య పోరాటం గత రెండున్నరేళ్లుగానే కాదు, చాలా సంవత్సరాల నుండే సాగుతోంది. మెయితీలు రాష్ట్రంలో 53 శాతం ఉన్నావారికి ఎస్టీహోదా లేదు. అందువల్ల ఆ హోదా కోసంవారు సుదీర్ఘంగానే పోరాడుతున్నారు. ఇప్పటికే ఆహోదా ఉన్న కుకీలు, నాగాలు దానిని వ్యతిరేకిస్తున్నారు. మెయితీలకు ఎస్టీహోదా కల్పిస్తే భూమి హక్కులు, రిజర్వేషన్లు, ఉపాధి అవకాశాల్లో పోటీ పెరుగుతుందని వారి భయం. 202223 మధ్య మణిపూర్ ప్రభుత్వం' అక్రమ వలసలు, ఓపియం సాగు' అంశంపై కుకీ గ్రామాలను తొలగించే చర్యలు ఆరంభించడంతో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. తర్వాత 2023 మార్చిలో మణిపూర్ హైకోర్టు మెయితీ వర్గానికి ఎస్టీహోదా ఇవ్వాలని సిఫారసుచేయడం నిప్పును మరింత రగిలించింది. దానికి వ్యతిరేకంగా ఆ సంవత్సరం మే 3వ తేదీన 'ట్రైబల్ సాలిడారిటీ మార్చ్' పేరుతో కుకీలుభారీగా చేసిన ఆందోళనలు హింసాత్మకం కావడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇళ్లు, చర్చిలు, ఆలయాలు కూడా ధ్వంసమయ్యాయి. అప్పటి బీరేన్ సింగ్ ప్రభుత్వం ఒకవర్గానికే మద్దతు ఇస్తున్నదనే ఆరోపణలు రావడం కూడా హింసాకాండ పెరగడానికి దారితీసింది. తెగల ఘర్షణలు అదుపు తప్పడం, రాష్ట్రప్రభుత్వంపై పక్షపాతం ఆరోపణలు, పరిపాలనా వ్యవస్థ స్తంభించడం, కేంద్ర భద్రతా బలగాలను ఎక్కడచూసినా మొహరించడం, రాజకీయంగా ప్రభుత్వం ప్రజలవిశ్వాసాన్ని కోల్పోవడంతో 2025ఫిబ్రవరి 13నుంచి రాష్ట్రపతి పాలనకూడా విధించవలసి వచ్చింది. అప్పటినుంచి హింసాకాండ చాలావరకు తగ్గినా ఇంకా అసలు సమస్యలు అలాగే ఉన్నాయి. కుకీలు, మెయితీలు ఆగ్రహంతో ఊగిపోతూనే ఉన్నారు. తమ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించి 'ప్రత్యేక పాలనా యంత్రాంగం' ఏర్పాటు చేయాలని కుకీ జో కౌన్సిల్‌ప్రధానంగా డిమాండ్ చేస్తోంది. మెయితీల ఎస్టీడిమాండ్ ఉండనే ఉంది. కొన్నివనరుల వాటాల డిమాండ్లు కూడా ఆ వర్గాలు చేస్తున్నాయి. తొలుత ఈ అంశాలకు వివాద రహితమైన పరిష్కారాలు లభించవలసి ఉంది. ఒక దశలో కుకీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లడానికి కూడా భయపడ్డారంటే రాష్ట్రంలోఎలాంటి ఆందోళనకర వాతావరణం ఉన్నదో అర్థమవుతుంది. కుకీలు, మెయితీలు మళ్లీ కలిసిమెలిసి జీవించే పరిస్థితులు తొలుత ఏర్పడాలి. గతంలో అలాగే ఉండేవారు. కానీ రాజకీయ జోక్యం పెరిగి వర్గ విభేదాలు అధికమయ్యాయి. ఆ గాయం పూర్తిగా మానాలంటే మళ్లీ రాజకీయంగానే తగిన మందు వేయాలి. ప్రధాని ఈఅంశానికి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం కనుగొంటే మణిపూర్‌లో తిరిగి పూర్తి శాంతి నెలకొని ఆయన అన్నట్లుగా భారత మాత కిరీటంలో నిజంగానే ఒక రత్నమవుతుంది. ●

# ఒంటరి అవుతున్న ఇజ్రాయెల్

ఇజ్రాయెల్

పాలస్తీనాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న యుద్ధకాండ సుమారు రెండేళ్లు కావస్తున్నప్పటికీ ప్రపంచ దేశాల్లో మాత్రం ఒంటరి అవుతున్నట్లు కనిపిస్తోంది. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించేందుకు అగ్రరాజ్యాలు సైతం ముందుకువస్తున్న తరుణంలో అమెరికా మిత్రదేశంగా ఉన్న ఇజ్రాయెల్ ఇప్పుడు ఒంటరి కాబోతోందన్నది స్పష్టంఅవుతోంది. ఎందుకంటే ఐక్యరాజ్యసమితి పరిధిలో ఉన్న195 దేశాల్లో దాదాపు 140కి పైగా దేశాలు పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించేందుకు సిద్ధంగా ఉన్నాయి. దౌత్యపరంగానే ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచాలని, గతంలో దక్షిణాఫ్రికాపై విధించిన ఆంక్షలు, ఒత్తిళ్ల తరహాలోనే ఇజ్రాయెల్‌పై ఒత్తిడిని పెంచాలని ప్రపంచదేశాలు చూస్తున్నాయి. స్వదేశంలోనే రాజకీయ వేత్తలు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వైఖరిని ఎండగడుతున్నారు. అంతర్జాతీయంగా బహిష్కరణకు గురయ్యే విధంగా దేశాన్ని నడిపిస్తున్నారన్న ఆందోళనలు పెరిగాయి. ఇప్పుడు నెతన్యాహుపై అంతర్జాతీయ కోర్టు వారంటు కూడా పెండింగ్‌లో ఉంది. అయితే ఆయన నిర్భయంగా సంచరించే దేశాల సంఖ్య కూడా తగ్గుతూ వస్తోంది. ఇందుకు కారణం పాలస్తీనలో పెరిగిన ఆకలి చావులు, గడచిన రెండేళ్లలో 60వేలమందికిపైగా మరణాలు, లక్షలాది మంది నిరాశ్రయులు, మానవతా శిబిరాలపైనా ఇజ్రాయెల్ వంటి దాడులతో నెతన్యాహు పాలనపై విశ్వవ్యాప్తంగా నిరసన పెరుగుతోంది. ఐక్యరాజ్యసమితిలో బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బెల్జియం, కెనడా, స్పెయిన్ ఇతర యూరోపియన్ దేశాలతోపాటు మరికొన్ని దేశాలు పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా గుర్తించాలని భావిస్తున్నాయి. ప్రత్యేకించి ఖతారన్‌లో హమాస్ నేతలపై ఇజ్రాయెల్ దాడులపట్ల గల్ఫ్‌దేశాలు కూడా ఆగ్రహంతో ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలను పునఃసమీక్షించాలని నిర్ణయించాయి. ఆకలి మంటలతో అల్లాడిపోతున్న గాజాస్ట్రిప్, వెస్ట్‌బ్యాంక్ వంటి ప్రాంతాలపై ఇప్పటికీ ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండటాన్ని ప్రపంచ దేశాలు ససేమిరా అంగీకరించడంలేదు. ఇజ్రాయెల్‌ను దౌత్యపరంగా లొంగదీయాలన్న వ్యూహంతో బెల్జియం, ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలు ఇప్పటికే ఆంక్షలు ప్రకటించాయి. ఆయుధ

**గన్ని మోహన్**

నిషేధాన్ని చట్టంగా మార్చేసాయి. గాజా యుద్ధ నేరాలతో లింకులున్నవారికి తమ దేశంలోప్రవేశం లేదని ప్రకటించాయి. అలాగే ఇజ్రాయెల్‌కు ఆయుధాలు తరలించుకువెళ్లే నౌకలు, విమానాలకు తమ ప్రాదేశిక ప్రాంతంపై నుంచి వెళ్లేందుకు బ్యాన్ విధించాయి. అలాగే నార్వే కూడా రెండు లక్షల కోట్లడాలర్ల సావరిన్ వెల్త్‌ఫండ్‌ను ఉపసంహరిస్తోంది. 23 కంపెనీల నుంచి ఆనిధులు వెనక్కితీసుకుంది. మరో పక్క ఐరోపాయూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయన్‌కూడా గాజాలో జరిగిన సంఘటనలు కలచివేస్తున్నాయని, మనస్సాక్షి ఆమోదయోగ్యం కావని వెల్లడించారు. ఈయూ విదేశీ విధాన కర్త కయాక్లాస్‌కు లేఖలు కూడా రాసారు.



బెంజమిన్ నెతన్యాహు

ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలన్నింటినీ పూర్తిగా నిలిపివేసి కఠినచర్యలకు ఉపక్రమించాలని కోరారు. ఒకప్పుడు దక్షిణాఫ్రికాపై విధించిన ఆంక్షలు తరహాలోనే ఇజ్రాయెల్‌పై అమలుచేస్తే తప్ప దారికి రాదన్న వాదన ఐరోపా కూటమిలో బలంగా వినిపిస్తోంది. వర్ణ వివక్షను రూపుమాపేందుకు ఆనాడు దక్షిణాఫ్రికాలో ఆర్థిక, వాణిజ్య దౌత్యసంబంధాలతోపాటు సాంస్కృతిక క్రీడా పోటీలు కూడా బహిష్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు యూరోవిజన్ పాటలపోటీపై ఈ ఆంక్షలు విధించాలని చూస్తోంది. ఇజ్రాయెల్‌ను అనుమతిస్తే పోటీనుంచి వైదొలుగుతామని ఐర్లాండ్, స్పెయిన్, నెదర్లాండ్స్, స్లోవేనియాలు కూడా సూచించాయి. దీనితో ఇజ్రాయెల్‌కు సాంస్కృతిపరమైన బంధాలు కూడా దూరం కానున్నాయి. మరోవైపు హాలివుడ్‌లో కూడా ఇజ్రాయెల్ పట్ల వ్యతిరేకత పెరుగుతోంది. మారణహోమం, వర్ణవివక్ష దిశగా నడుస్తోందని ఇజ్రాయెల్ చిత్రాలు బహిష్కరించాలన్న ఉద్యమం బయలుదేరింది. క్రీడల్లో కూడా ఇజ్రాయెల్ పాల్గొంటే తాము వెనక్కి తప్పుకుంటామన్న బలమైన డిమాండ్లు వస్తున్నాయి. పుల్టాడి ఎస్పానా సైక్లింగ్ రేసును నిరసనకారులు అడ్డుకున్నారు. దీనితో రద్దు చేసుకుని ఇజ్రాయెల్‌టీమ్ వెనక్కిపోయింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ పరిస్థితిని చూస్తుంటే అమెరికా వత్తాసుతో యుద్ధం కొనసాగిస్తున్నా అస్తిత్వముప్పును ఎదుర్కొంటున్నదనే చెప్పాలి. గతంలో ఇజ్రాయెల్‌కు రాయబారులుగా పనిచేసినవారు కూడా ఇప్పుడు తమదేశం దౌత్యపరంగా బలహీనపడుతోందని అంగీకరించారు. కొందరైతే ఇజ్రాయెల్ ఆక్రమణలను సమర్థించలేమంటూ దౌత్యవిధుల నుంచి కూడా తప్పుకున్నారు. ప్రపంచంలో మెజార్టీ దేశాలు ఇజ్రాయెల్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ అమెరికా మాత్రం పూర్తి అండదండలిస్తోంది. అయితే తమదేశంపై కఠిన చర్యలు అమలుకు సంఖ్యాపరంగా దేశాలు ముందుకుస్తున్నా ఆచరణలో తక్కువేనని శాంతి సంధానకర్త డేనియల్‌లెవీ అన్నారు. అయితే ఇజ్రాయెల్ ఒంటరికానున్నదన్న భావననుమాత్రం మార్చలేమని నెతన్యాహు దారితప్పుతున్నారని లెవీ వంటి శాంతికాముకులు చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేకపోలేదు. అందుకు గాజాలో ఇప్పటికీ కొనసాగిస్తున్న మారణహోమమే. కేవలం 50 లక్షల జనాభాకు మించిలేని చిన్నదేశంపై ఇలాంటి మూకుమ్మడి దాడి చేసి అమాయక పౌరులను బలితీసుకుంటున్నదన్న భావనమెజార్టీ దేశాల్లో పాతుకుపోయింది. ఇప్పుడు ఇజ్రాయెల్ ప్రధాని ఈ భావన నుంచి ఎలా బయటపడగలరన్నదే అంతుబట్టని వ్యూహంగా ఉంది. సమితి భద్రతా మండలిలో అమెరికా వీటోచేయగలిగినా సంఖ్యాపరంగా సర్వప్రతినిధుల సభలో నెతన్యాహుకు నిరసన తప్పదు. ప్రత్యేకించి అమాయక పౌరులు బలవుతుండటాన్నే ఈ దేశాలు జీర్ణించుకోలేకుండా ఉన్నాయి. మెజార్టీ దేశాలు తీసుకున్న పాలస్తీనాకు స్వతంత్ర గుర్తింపును బెంజమిన్ నెతన్యాహు ఎలా అడ్డుకోగరన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ●

# వంటగది నుంచి మూలధన మార్కెట్ల వరకు జిఎస్టీ 2.0



నవనీత్ సెహగల్

మోడీ ప్రభుత్వంలోని విస్తృతమైన పరోక్ష పన్నుల సంస్కరణ ప్రజల పట్ల బాధ్యతతో పాటు సమగ్ర అభివృద్ధిపై ఆదాయపు పన్నులో గణనీయమైన ఉపశమనాన్ని అందించిన తరువాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు జిఎస్టీ 2.0రూపంలో మరో ధైర్యవంతమైన ముందడుగు వేసింది. ఇది పరోక్ష పన్ను వ్యవస్థ ప్రారంభమైన తర్వాత జరిగిన అత్యంత సమగ్రమైన సంస్కరణగా నిలిచింది. ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వంలోనైనా పన్నుల తగ్గింపు ప్రభుత్వ ఆదాయంపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తుంది. కాబట్టి రాజకీయ పరంగా, ఆర్థికపరంగా ప్రమాదంతో కూడుకున్న చర్యే అవుతుంది. అయితే, మొదట ప్రత్యక్ష పన్నుల్లో, తర్వాత పరోక్ష పన్నుల్లో రెండు ప్రధాన సంస్కరణలను స్వల్ప కాలంలో అమలు చేయడం ద్వారా, ప్రజల ప్రయోజనాలే తమ పరిపాలన విధానానికి ప్రధానమని ప్రభుత్వం స్పష్టంగా చాటింది. ఊహించినట్లుగానే, జిఎస్టీ 2.0 అనేది కేవలం రేట్ల మార్పిడి మాత్రమేనని, వినియోగదారుల ఖర్చులపై అసలైన ప్రభావం లేదని ఆరోపించేందుకు ప్రతిపక్ష నాయకులు ఈసంస్కరణను తక్కువచేసి చూపే ప్రయత్నంచేశారు. కానీ, మార్కెట్ ధోరణులు మాత్రంవేరుగా ఉన్నాయి. ఔషధ కంపెనీలు ఇప్పటికే ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. బీమా సంస్థలు ప్రీమియం పాలసీలను తగ్గించి అందిస్తున్నాయి. అలాగే ఎఫ్ఎమ్‌సిజి బ్రాండ్లు కూడా ఎమ్ఆర్‌పిలను తగ్గించడం ప్రారంభించాయి. ప్రతిపక్షాల ఆరోపణలకు విరుద్ధంగా తాజా సంస్కరణ ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేస్తుందనేందుకు రూపొందించిందని స్పష్టంగా వెల్లడవుతోంది. అలాగే, ఆదాయ లోటు ఉంటే, దానిని డిమాండ్ పెంపు, అభివృద్ధి రంగాల విస్తరణ ద్వారా భర్తీచేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంటి బడ్జెట్లపై జిఎస్టీ 2.0 ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు 12-18 శాతం పన్ను విభాగంలో ఉన్న వస్తువులు ఇప్పుడు 5నుంచి0 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయి. వంట గది నుంచి మెడికల్ షాపుల వరకు ఈ ఊరట స్పష్టంగా కనిపిస్తోంది. కేన్సర్, గుండె జబ్బులకు సంబంధించిన ప్రాణ రక్షకమందులు పూర్తిగా పన్ను మినహాయింపులోకి వచ్చాయి. ఆరోగ్య బీమా ప్రీమియంలపై ఇకపై పన్ను విధించడం ఉండదు. టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్లు వంటి గృహోపకరణ వస్తువులు కూడా 28 శాతం పన్ను పరిధి నుంచి 18శాతానికి తగ్గించబడ్డాయి. ఈ చర్యలు ప్రజల జేబులో డబ్బు ఆదాచేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచాలనే విశాల దృష్టిని చూపిస్తున్నాయి. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, పన్నులు తగ్గితే డిమాండ్ తప్పనిసరిగా పెరుగుతుంది. ఈ సంస్కరణ ఇప్పటికే మార్కెట్ వాతావరణాన్నిపునరుద్ధరిస్తోంది. వ్యాపారులు, తయారీదారులు కార్యకలాపాలు పెరుగుతు న్నాయని చెబుతున్నారు. రాబోయే పండుగ సీజన్ ముందు నుంచే వినియోగదారుల నమ్మకం తిరిగి పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అంటే జిఎస్టీ 2.0క్షేత్రస్థాయి నుంచి ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం అనే తన లక్ష్యాన్ని చేరుకుంటుందనే సూచన ఇది. జిఎస్టీ 2.0 కేవలం పన్ను రేట్ల గురించేకాదు, భారత యువతకు శక్తినిచ్చే నిర్మాణా త్మక సంస్కరణ. సులభమైన వర్తింపు, బీమా వంటి కీలక సేవలపై మినహాయింపులు, విద్యా సామగ్రిపై సున్నా పన్ను, యువ విద్యార్థులు, ప్రొఫెషన ల్స్‌కు కొనుగోలు శక్తినిపెంచి, అడ్డంకులను తగ్గిస్తాయి. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌ను నడిపే తరం కోసం, ఈ సంస్కరణ ఆర్థిక ఉపశమనం, అవకాశాలను అందిస్తుంది. స్టార్టప్‌లు, ఎంఎస్ఎమ్ఈ (ఎమ్ఎస్ఎమ్ఇఎస్) జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల గణనీయంగా లాభపడను న్నాయి. తగ్గిన పన్ను భారం, సరళ మైన నిబంధనలు, సులభమైన రుణ ప్రవాహంతో చిన్నసంస్థలు నిబంధనలపై కాకుండా ఆవిష్కరణలపై దృష్టి పెట్టగలవు. ఈసంస్కరణ వ్యాపార అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. యువ ఆవిష్కర్తలు తమ ఆలోచనలను వ్యాపారంగా మలచడాన్ని ప్రోత్సహిస్తుంది. మెరుగైన ఆర్థిక, ఆరోగ్య భద్రతను అందిస్తుంది. తాజా జీఎస్టీ సంస్కరణలు గృహావసరాలు, చిన్న వ్యాపారాలకు మాత్రమే కాదు, పెద్ద పరిశ్రమలు, పెట్టుబడిదారులకూ ఉపయోగపడుతుంది. సంక్లిష్టమైన వర్గీకరణ విధానాలు, ఇన్వాయిస్ మ్యాచింగ్‌ను సరళీకరించడంతో వ్యాపార వాతావరణం మరింత తేలికగా మారింది. దాంతో ప్రపంచ పెట్టుబడిదారులు ఈసంస్కరణ ను భారత ఆర్థిక స్థిరత్వా నికి బలమైన




సంకేతంగా చూస్తు న్నారు. అనుకూలమైన పన్ను విధానంతో, భారత్ ఇప్పుడు కొత్త పెట్టుబడి, ఉద్యోగ సృష్టికి ఒక గ్లోబల్ నమూనాగా మారేందుకు సిద్ధమవుతోంది. ఏ ప్రభుత్వానికి అయినా ద్రవ్యోల్బణం ఒక ప్రధాన సవాలు. అవసరమైన వస్తువుల ను తక్కువ ధరలకు అందించడం ద్వారా జిఎస్టీ 2.0 నేరు గా ఇంటి బడ్జెట్‌పై ఒత్తిడి తగ్గిస్తోంది, పరోక్షంగా ద్రవ్యోల్బణాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ సంస్కరణ ద్రవ్యోల్బణాన్ని 0.5 నుండి 1 శాతం వరకు తగ్గించగలదని అంతర్జాతీయ విశ్లేషకుల అంచనా. దీని ద్వారా స్థిరమైన అభివృద్ధికి బలమై పునాదులు పడతాయి. ఆర్థికనిపుణుల అంచనాప్రకారం జిఎస్టీ 2.0వల్ల రానున్న ఆర్థిక ఏడాదిలో భారత జీడీపీవృద్ధిలో 0.5నుంచి 1.2శాతం పాయింట్లు పెరుగుతుం దని అంచనా వేస్తున్నారు. వినియోగం ఆధారిత ప్రోత్సాహం ముఖ్యంగా ఆటోమొబైల్స్, ఎఫ్ఎంసీజీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు లాభదాయకం అవుతుంది. జీఎస్టీసంస్కరణ ప్రకటన చేసిన వెంటనే సెన్సెక్స్ 300 పాయింట్లు పైకి పెరిగింది, నిఫ్టీ0.5శాతం లాభపడింది. ఆటోమొబైల్, వినియోగ వస్తువుల సంస్థల షేర్లు 4నుంచి 6శాతంవరకు పెరిగాయి. ఇది పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. పన్ను తగ్గింపు కార ణంగా ప్రభుత్వ ఖజానాపై 48,000 కోట్లు భారం పడు తుందని ప్రభుత్వం అంగీకరించింది. అయితే, విధానకర్తలు, నిపుణులు.. ఈ లోటు రెండేళ్లలో పెరిగే వేగవంతమైన వినియోగం, ఆర్థిక కార్యకలాపాల కారణంగా సమం అవుతుందని భావిస్తున్నారు. ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో చెప్పినట్లు ప్రజల ప్రయోజనార్థం తక్షణ నష్టాలను మేము భరించాల్సి న అవసరం ఉంటే, ఈ పెట్టుబడి భవిష్యత్తు ఆర్థికవ్యవస్థను మరింత బలపరుస్తుంది. జీఎస్టీ 2.0నాలుగు పన్నువర్గాలను రెండు ప్రధాన వర్గాలుగా సమీకరిస్తుంది. అవసరమైన వస్తువులకు 5శాతం (లేదా పన్నురహితం), సాధారణ వస్తు వులకు 18శాతం పన్నుఉంటాయి. అయితే విలాసవం తమైనవి, హానికరమైన ఉత్పత్తులకు 40 శాతం డిమెరిట్ పన్ను విధించనున్నారు. ఈ నిర్మాణాత్మక స్పష్టత పారదర్శ కతను బలోపేతం చేస్తుంది. వర్తింపును సులభ తరం చేస్తుంది. ఆత్మనిర్భర్ దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. సాంకేతిక విషయాలకతీతంగా, జిఎస్టీ 2.0 ఒక స్పష్టమైన రాజకీయ సందేశాన్ని ఇస్తోంది. ఈ ప్రభుత్వం ప్రజలకు బాధ్య తాయుతంగా ఉంటుంది. చాలాదేశాలు పన్నులుపెంచుతున్న సమయంలో, భారత్‌మాత్రం వాటిని తగ్గించుకుంటూ ప్రజల సుసంపన్నతే జాతీయ అభివృద్ధిని నిజంగా నడిపేశక్తి అనే సంకేతం పంపుతోంది. జిఎస్టీ 2.0కేవలం పన్నురేట్ల పున ర్వ్యవస్థీకరణ మాత్రమే కాదు ఇది భారత ఆర్థిక చరిత్రలో ఒక మైలురాయి. గృహావసరాల ఖర్చులుతగ్గించడం, వ్యాపార చర్యలను సరళీక రించడం, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచడం ద్వారా దీర్ఘకాలిక, సమగ్ర అభివృద్ధికి పునాది వేసింది. విమర్శకులు దీనిని పైపై మార్పుగా భావించవచ్చు, కానీ, వాస్తవాలు మరింతలోతైన సత్యాన్ని సూచిస్తున్నాయి. ఈ సంస్కరణ రోజువారీ జీవితాన్ని సులభతరంచేసి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అలాగే పన్నువిధానం సామా జిక ప్రగతికి ఒక సాధనమని నిరూపిస్తుంది. జిఎస్టీ 2.0 కేవలం ఆర్థిక సంస్కరణగానే కాదు, పౌరుల పట్ల ప్రభుత్వ బాధ్యత, బలమైన, సమగ్ర భారత నిర్మాణానికి ఇచ్చిన అంకిత భావానికి ప్రతీకగా కూడా గుర్తుండిపోతుంది. ●


**(రచయిత: ప్రసార భారతి చైర్మన్)**

# విజయవాడ వార్త



## అంగీకార్-2025 బ్రోచర్,పోస్టర్లను ఆవిష్కరించిన కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 20,ప్రభాతవార్త: కమీషనర్ ఛాంబర్‌లో పిఎంఎవై అర్బన్ 2.0లో భాగంగా అంగీకార్-2025 బ్రోచర్,పోస్టర్స్‌ను మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0-అంగీకార్2025 ప్రచార అవగాహన కార్యక్రమంలో భాగంగా హౌసింగ్



లబ్ధిదారులకు,ప్రజలకు ఈ పథకానికి సంబంధించిన ప్రయోజనాలు తెలియచేయడం,పిఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజిలి యోజన ప్రయోజనాలను లబ్ధిదారులకు చేరవేయడం,కొత్తగా నిర్మించబడిన ఇళ్ళ గహప్రవేశాలు నిర్వహించడం తదితర విషయాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో అంగీకార్-2025 ప్రచార కార్యక్రమాన్ని రెండు నెలల పాటు చేపట్టే విధంగా (సెప్టెంబరు,అక్టోబరు) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయన్నారు.ఈ కార్యక్రమంలో విఎంసి యూసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.వెంకట నారాయణ,సిఎల్‌టిసి సమత,టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ సుజాత శేఖర్ పాల్గొన్నారు.

## కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలి.. కౌలు రైతుల సంఘ నాయకుల డిమాండ్


ఎ కొండూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు అమలు చేసి ప్రతి కౌలు రైతు కుటుంబానికి రూ.20వేలు పెట్టుబడి సాయం కింద అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగు చేయని



వారికి ముందుగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి వాస్తవంగా పంటలు పండిస్తున్న కౌలు రైతులకు ఆర్థిక సాయం అందించకుండా మొండి చెయ్యి చూపడం దుర్మార్గమని జమలయ్య, డేవిడ్ విమర్శించారు. ఈ సందర్భంగా చీమలపాడు గ్రామంలో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించి వివరాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంటలు సాగు చేయని రైతులకు ఏడాదికి వేల కోట్ల రూపాయలు అందిస్తూ సాగు చేస్తున్న కౌలు రైతులను విస్మరించడం దుర్మార్గమని వీరు ఆక్షేపించారు. ఈ జిల్లాలో అధిక వర్షాల వల్ల పత్తి పంట బాగా దెబ్బతిందని, ఈ నాణ్యత గల పత్తి గుడ్డి పత్తిగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వీరు పేర్కొన్నారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో కౌలు రైతుల కార్డులు జారీ చేసే విషయంలో ప్రభుత్వం తీవ్రంగా జాప్యం చేసిందని వీరు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. యూరియాను అందుబాటులో వుంచి పిఏసిఎస్‌ల ద్వారా పూర్తిస్థాయిలో విక్రయించాలని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని జమలయ్య డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తిరువూరులో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

తిరువూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా గ్రీన్ ఏపి అవగాహన కార్యక్రమం గురించి గౌరవ చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల మరియు కమిషనర్ కె మనోజ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో ప్రజలకు అవగాహన కల్పించుటకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి మానవహారం చేసి మరియు ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటారు.



కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

వత్సవాయి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర" కార్యక్రమం భాగంగా, శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం భీమవరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఆ క్రమంలో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ పాల్గొని మొక్కలు నాటారు.



అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, బాలింతలకు శ్రీమంతం నిర్వహించగా ఆశీంతలకు దీవెనలు అందచేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, ప్రతి పట్టణం స్వచ్ఛంగా, హరితంగా ఉండేలా ప్రజలందరూ చైతన్యవంతులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం ద్వారా శుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ మాట్లాడుతూ.. ప్రజల సహకారం లేకుండా ఏ కార్యక్రమము విజయవంతం కాదని, ప్రతి ఒక్కరు శుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని సమాజానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ లావణ్య కుమారి, ఎన్టీఆర్ బాలకృష్ణ, వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఎంపీడీవో నితిన్, లీనివి నాగరాజు, సర్పంచ్ కారుపాటి మాధవి, ఎంపీపీ కొలుసు రమాదేవి, విజయ డైరీ డైరెక్టర్ ఇంజం రామారావు, సొసైటీ చైర్మన్ ఇడియుతుల్లా, మండల సమైక్య అధ్యక్షురాలు సాగర్ల కృష్ణవేణి, ప్రభుత్వ వైద్యాధికారి ఆకిర, సిడిపిఒ సరళ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోడాడీచే ఎయిరో సైట్ డిజైనర్ విడుదల

విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :"గోడాడీ తన కొత్త ఏఐ ఆధారిత వెబ్‌సైట్ బిల్డర్ గోడాడీ ఎయిరో సైట్ డిజైనర్‌ను విడుదల చేసి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చిన్న వ్యాపారాల కోసం వర్డ్‌ప్రెస్‌తో ఆన్‌లైన్‌లో ఇప్పుడు మరింత సులభం, వేగవంతంగా కేవలం ఒక చిన్న సంభాషణ ఆధారంగా గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సర్వే ప్రకారం, 80 శాతం చిన్న వ్యాపార యజమానులు రాబోయే 12 నెలల్లో తమ చిన్న వ్యాపారాలు పెద్ద వ్యాపారాలతో పోటీపడటానికి ఏఐ సహాయపడుతుందని గోడాడీ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ సెర్గెజ్ గ్రిచెవ్ అన్నారు.

## మహిళల ఆరోగ్యం ద్వారానే కుటుంబాలు సుఖమయం: డాక్టర్లు స్వాతి, దివ్య

ఎ కొండూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : సమాజంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే బలమైన కుటుంబాలు రూపొందుతాయని ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం జరిగిన స్వస్థ్ నారీ శసక్త్ పరివార్ అభియాన్



కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న మండల పిహెచ్‌సి డాక్టర్ వేముల స్వాతి, డాక్టర్ దివ్య తెలిపారు. ఈ శిబిరంలో గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలు పాల్గొనగా బిపి షుగర్ నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ ఇతర పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు అలివేలు స్వరూపారాణి సరస్వతి అంగన్వాడీ టీచర్లు ఎం రాజేశ్వరి, ఎం నాగలక్ష్మి, కె నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ శసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

ఎ కొండూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :స్త్రీలకు ప్రత్యేకంగా క్యాన్సర్‌కు సంబంధించిన వ్యాధులు టెస్టులు మరియు స్త్రీలకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధుల రక్తహీనతకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పద్మావతి సిహెచ్‌ఓ



పీటర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఎఎన్ఎం స్వరూప అలివేలు ఆశ కార్యకర్తలు 104 సిబ్బంది, డిఎడి సందీప్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆంజనేయపురంలో స్వచ్ఛ భారత్ మిషన్



తిరువూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంలో స్వచ్ఛ భారత మిషన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న చెత్తను తొలగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు, పంచాయతీ కార్యదర్శి లావణ్య. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోటేశ్వర, మామిడి నరసింహారావు, షేక్ ఇమామ్, షేక్ మస్తాన్, నీతి రామారావు, ఏనోసు వేమనను, నాగరాజు సచివాలయ సిబ్బంది శ్రీనివాస్, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో విజయవాడను ముందంజలో ఉంచాలి : ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు

### టెర్రస్‌పై కూరగాయలను పండించుకోవడంపై అవగాహన కల్పిస్తున్నాం: కమీషనర్

విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 20,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సర్ సురేక్షన్ 2024లో విజయవాడకు గార్బేజ్ ఫ్రీ సిటీగా విజయవాడకు సెవన్‌స్టార్ రేటింగ్ వచ్చినందుకు మనం దానిని జాగ్రత్తగా నిలబెట్టుకోవాలని,విజయవాడను ఎల్లప్పుడూ స్వచ్ఛ విజయవాడగా స్వచ్ఛ సర్వేక్షన్‌లో ముందంజలో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ఇంఛార్జి స్పెషల్ ఆఫీసర్,చీఫ్ సెక్రటరీ,సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైందనంది వారి సహకారం ఎల్లపు ్పుడూ ఉంటే




విజయవాడ ఖచ్చితంగా అత్యుత్తమ పురస్కారాలను సాధిస్తుందన్నారు. మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ సిఎం ఆదేశాల మేరకు జనవరి నుండి ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్విరామంగా ఘనంగా నిర్వహిస్తున్నామని గత నెల వర్షాకాలం అయినందున మాన్సూన్ హైజిన్ అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారని, ఈ నెల హరితాంధ్రప్రదేశ్ అయినందున ఇంటిపై కూరగాయలను పండించుకోవడం,ఇంటి వద్దనే వ్యర్థాలతో ఎరువును తయారుచేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా కార్పొరేషన్ ప్రధాన,జోనల్ కార్యాలయాల్లో కూడ టెర్రస్ గార్డెన్‌ను మొదలుపెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. 52వ డివిజన్ కార్పొరేటర్ షాహినా సుల్తానా మాట్లాడుతూ ఆడవాళ్ళు తలచుకుంటే ఏదైనా చేయగలరని టెర్రస్ గార్డెనింగ్ చేయడం వల్ల సేంద్రీయ కూరగాయలని తింటూ ఆరోగ్యంగా ఉంటూ అందరినీ ఆరోగ్యంగా ఉంచొచ్చని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని విజయవాడ కార్పొరేషన్ చేస్తూ ప్రజలను ప్రోత్సహించాలన్నారు.వన్ ఎర్త్ వన్ లైఫ్ ఎన్జీవో ఫౌండర్ ఏలూరి లీలాకుమారి మాట్లాడుతూ రకరకాల కూరగాయలను,ఆకుకూరలను,పళ్ళను పూల మొక్కలను టెర్రస్ గార్డెన్ ద్వారా పండించడమే కాకుండా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని,ప్రతి ఒక్కరికి ఉచితంగా కూరగాయ గింజలు పంపిణీ చేసి వారిని టెర్రస్ గార్డెన్ కోసం ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా హరితాంధ్రప్రదేశ్‌ను నిర్మించేందుకు ఎంకె అజిత్‌సింగ్‌నగర్ ఎంకె బేగ్ స్కూలు,మాకినేని బసవపున్నయ్య ఇండోర్ స్టేడియం ప్రాంతాల్లో విద్యార్థులతో 300 మొక్కలను నాటారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి.చంద్రశేఖర్,జోనల్ కమీషనర్ కె.ప్రభుదాస్,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస్,ఎంకె బేగ్ స్కూలు హెడ్‌మాస్టర్ ఎం.హుస్సేన్,సిటీ టెర్రస్ గార్డెన్ సభ్యులు సురేష్,ఎంకె బేగ్ విద్యార్థినీ విద్యార్థులు విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## నవరాత్రి వేడుకల ఏర్పాట్లలో లోపాలు ఉండకూడదు : కమీషనర్

విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 20,ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రి వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆయన తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్,భవానీ ఘాట్,పున్నమి ఘాట్,కెనాల్ రోడ్,వినాయకుని గుడి, ఒన్ టౌన్ ప్రాంతాలను పర్యటించి దసరా శరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం



ఉండరాదని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన వసతులను కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం ఏ పాయింట్ల వద్ద కల్పిస్తున్నారు,క్యూలైన్ల వద్ద సౌకర్యాలు,పారిశుధ్య నిర్వహణ,ఉచిత చెప్పుల స్టాండ్,మరుగుదొడ్ల పాయింట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కన్వేయర్ బెల్ట్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ,డాక్టర్ గోపాలకృష్ణ నాయక్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూమెంట్ 2025

విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : భారతదేశపు వేగవంతమైన సేల్, ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూమెంట్ 2025 ఇప్పుడు స్విగ్గీ, ఇన్‌స్టామార్ట్ యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతోంది. ఈ నెల 19 నుంచి 28 వరకు, వినియోగదారులకు 10 రోజుల పాటు 50 నుండి 90 శాతం వరకు అద్భుతమైన ఆదాలను, మెరుపు వేగంతో డెలివరీతో వివిధ కేటగిరీల్లో భారీ డిస్కౌంట్లు, హాటెస్ట్ లాంచ్‌లు, అగ్రశ్రేణి బ్రాండ్‌ల నుండి పండుగ డీల్స్‌ను వినయోగదారులకు అందిస్తుంది.

## శాంసంగ్ నుంచి గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ

విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ వ్యక్తిగతీకరించిన ఏఐ అనుభవాలు, ఏఐ ఆధారిత ఫోటోగ్రఫీ, ఎడిటింగ్ సాధనాలతో గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, గెలాక్సీ బడ్స్3 ఎఫ్ఈలను ప్రారంభించినట్లు ప్రకటించింది. శక్తివంతమైన పనితీరు, దీర్ఘకాలం ఉండే 4900 ఎంఏహెచ్ బ్యాటరీ, సున్నితమైన గేమింగ్‌కు పెద్ద వేపర్ ఛాంబర్, 120 హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2 ఎక్స్ డిస్‌ప్లే, అధునాతన యాక్టివ్ నాయిస్ క్యాన్సిలింగ్‌తో మెరుగైన కాల్ క్వాలిటీ, బ్యాటరీ లైఫ్ సౌకర్యాన్ని అందిస్తుంది.

## 400 మిలియన్ల పరికరాలకు శాంసంగ్ గెలాక్సీ ఏఐ

విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : 2025 చివరికి ప్రపంచవ్యాప్తంగా 400 మిలియన్ల పరికరాలకు గెలాక్సీ ఏఐ తీసుకురానున్నట్టు శాంసంగ్ ప్రకటించింది. 2024లో ప్రపంచంలోనే మొట్టమొదటి ఏఐ ఫోన్, గెలాక్సీ ఎస్24 సిరీస్‌ను సామ్‌సంగ్ విడుదల చేసింది. శాంసంగ్ మొబైల్ ఏఐ పర్యావరణ వ్యవస్థను విస్తరిస్తూ సుగమ మార్గంలో వేరబుల్స్, టాబ్లెట్‌లు, పిసిలు, అంతకు మించిన ఉత్పత్తులతో ఏఐని మిళితం చేసింది. ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ సిరీస్, వన్ యుఐ 8 ద్వారా శాంసంగ్ అత్యంత మెరుగైన ఫీచర్లను చేర్చడంతో గెలాక్సీ ఏఐని మరింత మంది వినియోగదారుల చెంతకు తీసుకువచ్చింది.

## శ్రవణపేయం వేణుగాన గాత్ర కచేరీలు

విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమంలో భాగంగా వేదికపై వేణు గాన, గాత్ర సంగీత కచేరీలు శ్రవణపేయంగా జరిగాయి. శాస్త్రీయ సంగీత పరిరక్షణకు ఆవిర్భావమయిన సమితి ఆధ్వర్యంలో చారుగుండ్ల శ్రావణి వేణుగాన




కచేరి, జొన్నలగడ్డ సాయి శ్రావణి ల గాత్ర సంగీత కచేరి వారి కృషికి దర్పణంగా నిలుస్తూ శ్రవణానందకరంగా అభినందనలందుకుంటూ జరిగాయి. ఈ రెండు కార్యక్రమాలకి వయోలిన్‌తో కనేపల్లి సాయి శ్రీకర్, మృదంగంతో కె కె ఆదినారాయణశర్మ లు అనుకూల సహకారమందించి వారి కృషిని చాటుకున్నారు. సమితి కార్యదర్శి సివిరావు పర్యవేక్షణ, నిర్వహణ ఉపాధ్యక్షురాలు చిట్టా రామలక్షి ్మ లు చేశారు. ప్రముఖ గాత్ర సంగీత విద్వాంసుడు మోదుమూడి సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాకారులను అభినందిస్తూ కళలు జాతి సంపదని వాటిని కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, కళలతోనే జాతి వైభవం వెలుగొందుతుందన్నారు.

## ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహణపై సమావేశమైన సిఆర్డీడిఏ అధికారులు

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 20: ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సిఆర్డిఏ..ఎస్ఆర్ఎం యూనివర్సిటీతో కలసి ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహణకు సిద్ధమైంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని రాజధాని ప్రాంతవాసుల భాగస్వామ్యంతో కలసి విజయవంతం చేసేందుకు సెప్టెంబర్ 19న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రాంగణంలో రాజధాని ప్రాంత రైతులు, గ్రామపెద్దలతో సన్నాహక సమావేశం నిర్వహించింది. రానున్న రోజులలో రాజధాని అమరావతి ప్రాంతం బహుముఖంగా అభివృద్ధి





చెందనున్న నేపథ్యంలో స్థానిక రైతులను ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా తీర్చి దిద్దేందుకు వర్శిటీ, సిఆర్డిఏ ఆధ్వర్యంలో నిదిశిలో భాగంగా పలు శిక్షణ కార్యక్రమాలు, వర్క్ షాపులు నిర్వహిస్తామని సిఆర్డిఏ అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేసి రాజధాని అమరావతి అభివృద్ధికి సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నిదిశి నిర్వహణలో హాజరైన రైతుల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను అధికారులు, వర్శిటీ ప్రతినిధులు స్వీకరించారు. రైతుల సహకారంతో అమరావతిలో నిదిశి కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. సమావేశంలో ఎస్ఆర్ఎం వర్శిటీ వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్, సిఆర్డిఏ, ఎస్ఆర్ఎం వర్శిటీ సామాజిక సంక్షేమ విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైస్కూల్‌కు ఆట వస్తువులు బహుకరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

వత్సవాయి, సెపె ్టంబరు 20, ప్రభాతవార్త : జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వత్సవాయి మండలం భీమవరం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో ఆట పరికరాలను అందజేశారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



(తాతయ్య) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధి కోసం క్రీడలు, జ్ఞానానికి చదువు ఎంత ముఖ్యమో, శారీరక బలానికి క్రీడలు కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్కరు మీ జీవితంలో ఒక ఆదర్శాన్ని ఎంచుకోవాలి. ఎవరికైనా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, మరొకరికి క్రీడలలో పి.వి. సింధు లేదా సచిన్ టెండూల్కర్ ప్రేరణ, ఆదర్శం కావచ్చు, ఇంకొందరికి మీ గురువులు ఆదర్శం కావచ్చు. ఎవరినైనా ఆదర్శంగా తీసుకొని, వారి మార్గంలో కృషి చేస్తే తప్పకుండా మీరు మీ లక్ష్యాలను సాధిస్తారు. ప్రభుత్వం మీ కోసం అమలు చేస్తున్న అనేక పథకాలని సద్వినియోగం చేసుకొని మీ తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం తెచ్చి, మన సమాజాన్ని, మన రాష్ట్రాన్ని గర్వపడేలా చేయండి. మీలో ప్రతిభ కనబరిస్తే రాబోయే రోజుల్లో ఈ స్కూల్ నుండి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, నాయకులు పుట్టుకొస్తారని నేను విశ్వసిస్తున్నాను" ఇవన్నీ మీ భవిష్యత్తుకు, విజయానికి పునాది అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఎంఈవో నాగరాజు, మండల సమైక్య అధ్యక్షురాలు సాగర్ల కృష్ణవేణి, షేక్ ఇదయతుల్లా, షేక్ జానీ, స్కూల్ అధ్యాపకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గల రూపాలతో అలరించిన జెడ్‌పి బాలికల హైస్కూలు విద్యార్థినులు

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలికల హైస్కూలు విద్యార్థినులు దసరా శరన్నవరాత్రుల వేడుకల సందర్భంగా శక్తిమాత



అమ్మవారి నవదుర్గల రూపాల ఆహార్యంతో అలరించారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె హేమ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులు నవ దుర్గాల రూపాల అలంకరణలను ప్రదర్శించి అబ్బురపర్చారు. పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయల సహకారంతో విద్యార్థినులు దుర్గామాతలుగా అవతరించి ఆకట్టుకున్నారు. హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయినులు దసరా పండువ విశిష్టత, విశేషాల గురించి బాలికలకు అవగాహన కలిగించారు.

## ఇన్‌ఫ్లూయన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన శిశువు తీక్షణ్‌సాయిని అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : ఇన్‌ఫ్లూయన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ్స సాధించిన శిశువు తీక్షణ్‌సాయిని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శనివారం అభినందించారు. అతి పిన్నవయసులోనే తీక్షణ్‌సాయి అసాధారణ ప్రతిభతో ఈ అవార్డుతోపాటు



ఇటీవల తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్ ్స అవార్డు కూడా సాధించాడు. మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ కుంచపర్తి నాగేశ్వరరావు మనుమడు, సాయిరామ్-లక్ష్మీ ్మభవానీల కుమారుడు తీక్షణ్‌సాయి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేశాడని ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రశంసించారు. కాగా ఈ కార్యక్రమంలో వాసవీ సేవా సమితి ఎన్‌టిఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరి నరసింహారావు, జిల్లా అధ్యక్షులు యన్నాకుల రాంబాబు, జిల్లా యూత్ అధ్యక్షులు చౌట రమేష్, శ్రీరాం బోసు, వెంపటి నవనీత్, చౌట కళ్యాణ్, చౌట సూర్య పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పెండింగ్‌లోవున్న నాలుగు డిఏలను ప్రభుత్వం తక్షణమే మంజూరు చెయ్యాలి

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : రాష్ట్ర ఉద్యోగులకు పెండింగ్‌లోవున్న నాలుగు డిఏలను ప్రభుత్వం తక్షణమే మంజూరు చెయ్యాలని ఏపి ఎన్‌జిఓల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె సత్యనారాయణరెడ్డి డిమాండ్‌చేశారు. స్థానిక ఎన్జీఓస్ హోమ్‌లో శనివారం జరిగిన తాలూకా యూనిట్ అధ్యక్షులు కె వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధులుగా అసోసియేషన్ పశ్చిమకృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి పి రమేష్ విచ్చేసి సభలో ప్రసంగించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంక్షేమమే లక్ష ్యంగా తమ అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణలపై ఉద్యోగులకు ఎంతో నమ్మకం ఉన్నదని, పెండింగ్‌లోవున్న డిఏలను కూడా పండుగకు ముందే ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తారనే ఆశాభావంతో




ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. కాగా కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, ఎం రాజుబాబు, జి రామకృష్ణ, నేతలు టి బాబూరావు, ఏ అలీ, ఎం కోటేశ్వరరావు, పుల్లారావు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త ::భారతదేశ వ్యాప్తంగా ఉన్న షాపర్లు కుటుంబంలో అందరూ ఆనందంగా పండుగ వేడుకలు జరుపుకునేందుకు అమెజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ, ఈ సీజన్లో గ్లామర్ పెంచుకునేందుకు వారికి అవసరమయ్యే అన్ని వస్తువులను అసమాన అంతర్జాతీయ మరియు స్వదేశీ బ్రాండ్లతో కూడిన సెలక్షన్తో, ఫాస్ట్ డెలివరీతో, నమ్మకమైన సౌలభ్యంతో అమెజాన్ ఫ్యాషన్ అండ్ బ్యూటీ తమ చూపులను మరింతగా ఇనుమడింప జేసుకునేందుకు, తద్వారా ప్రతి పండుగ మధురక్షణాలను తమ స్వంతం చేసుకునేందుకు సహకరిస్తోంది.

## 22న ప్రైమ్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : తక్కువ ధరలలో ప్రైమ్ సభ్యత్వం పొందడానికి మరియు శాంసంగ్, ఆపిల్, ఇంటెల్, హెచ్‌పి, అసూస్, టైటాన్, లిబాస్, లోరియల్ ఇంకా ఎన్నో పెద్ద బ్రాండ్స్‌పై 1 లక్షకు పైగా ఉత్పత్తుల ఇంకా ఎన్నో వాటితో సహా అతి పెద్ద బ్రాండ్స్ నుండి 30వేల ప్లస్ కొత్త విడుదలపై "అమెజాన్.ఇన్"లో స్మార్ట్ ఫోన్లపై 40 శాతం, ఎలక్ట్రానిక్స్, హోమ్ కిచెన్ అండ్ అవుట్ డోర్స్ లో 80 శాతం, అమేజాన్ ఫ్రెష్, ఫైర్ టివి ఇంకా ఎన్నో వాటిపై 50 శాతం వరకు మరియు అగ్ర పండగ డీల్స్ పై 10 శాతంవరకు తగ్గింపు.

## ఒప్పో వినియోగదారులకు అతిపెద్ద పండుగ

విజయవాడ, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : పండుగ సంబరాలను స్వాగతిస్తూ ఒప్పో ఇండియా భారతదేశంలోని వినియోగదారుల కోసం తన అతిపెద్ద పండుగ అమ్మకాన్ని తిరిగి ప్రకటించింది. చెల్లించు 0, చింతించు 0, 19 సెప్టెంబర్ నుండి 31 అక్టోబర్ వరకు, వినియోగదారులకు ఒప్పో పరికరాలపై ఆకర్షణీయమైన పది లక్షల మెగా బహుమతులను పొందవచ్చు,

21- 9pg 9 6 vja_21- 9pg 9.qxd 9/21/2025 12:15 AM Page 1



# మళ్లీ వచ్చిన పూల పండుగ



పిల్లలు, పెద్దలు, వయస్సుతో సంబంధం లేకుండా ఆత్మీయానుబంధాలతో కలిసిమెలిసి, ఆడిపాడుకునే పండుగ బతుకమ్మ. మహాలయ అమావాస్య మొదలు తొమ్మిది రోజులు భక్తితో గౌరమ్మకు మహిళలు పూజలు చేసుకునే పండుగ. అశ్వయుజమాసంలో ప్రకృతంతా పచ్చదనంతో పుడమిపై నిండుముత్తైదువులా కొలువై ఉంటుంది. రంగురంగుల పువ్వులతో భూమి ఇంద్రధనస్సు చీరను చుట్టుకొన్నట్లు ఉంటుంది. తెలంగాణ ప్రాంతంలో చెప్పుకోదగ్గ ఆటపాటల పండుగే బతుకమ్మ ప్రపంచంలోనే ఎక్కడాలేని కనీవినీ ఎరుగని విధంగా ప్రకృతిపూల బతుకమ్మ పండుగను తెలంగాణలోనే జరుపుకోవడం విశేషం. ఈ పండుగ అశ్వజ మహాలయ అమావాస్యతో 'ఎంగిలిపూలు'పేరుతో మొదలై 'దుర్గాష్టమి'సద్దులబతుకమ్మతో ముగుస్తుంది. ప్రకృతితో మమేకమై జరుపుకునే ఈ తొమ్మిదిరోజుల పండుగ ఎంతో ప్రాచుర్యం ఉంది. తొమ్మిది రోజులపాటు బతుకమ్మను ఒక్కొక్కరోజు ఒకే పేరుతో పూజిస్తారు. ఈ తొమ్మిదిరోజులలో ఒక్కోరోజు ఒక్కో ప్రసాదం కూడా విశేషమే. ఎందుకంటే ఆరోగ్య ప్రదాయినిలా ఈ ప్రసాదాలు విశిష్టతను సంతరించుకునేలా ఉండడం ఈ పండుగలోని ప్రత్యేకత.

మొదటిరోజు జరుపుకునే పండుగ ఎంగిలిపూల బతుకమ్మలో నువ్వులు, బియ్యం, పిండి నూకలతో చేసి ప్రసాదం పెడతారు. రెండువరోజు అడుకుల బతుకమ్మ కోసం బెల్లం అటుకులతో ప్రసాదం చేస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మకు ముద్ద పప్పు, పాలు బెల్లంతో ప్రసాదం చేస్తారు.

నాలుగవరోజు నానుబియ్యం బతుకమ్మకు నానుబియ్యం, పాలు బెల్లం పెడతారు. అయిదవరోజు అట్ల బతుకమ్మ రోజున అట్లుపోసి నైవేద్యంగా చేస్తారు. ఆరవరోజు అలిగిన బతుకమ్మ రోజున బతుకమ్మ ఆడరు. ఏడవరోజు వేపకాయల బతుకమ్మ రోజు బియ్యం పిండి వేయించి చిన్న ఉండలుగా చేసి ప్రసాదంగా పెడతారు. ఎనిమిదవరోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ రోజున మలీదముద్దలు ప్రత్యేక ప్రసాదంగా పెడ్తారు. ఈ పండుగ కేవలం ఆడవారి పండుగ మాత్రమే కాదు. కుటుంబ సభ్యులందరి పండుగ. గుమ్మడి, తంగేడు, టేకు, కలువ, గునుగు, అల్లిపూలు, కట్లపూలను ఉపయోగించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చుతారు. మొక్కజొన్న, జొన్న సజ్జలు మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, బెల్లం పాలతో నైవేధ్యాలను ప్రతిదినం ప్రసాదాలుగా సమర్పించే విశిష్టత కలిగిన పండుగ బతుకమ్మ. తొమ్మిదిరోజులు (నవరాత్రులుగా) జరుపుకునే పండుగలో ప్రకృతిలో మమేకం కావడం, పోషక విలువలున్న ప్రసాదాలను నైవేద్యంగా చేసుకోవడం ఇవన్నీకూడా ఆరోగ్యాన్ని ఆనందాన్ని రెట్టింపు చేసేవి కావడం ఈ పండుగలోని రహస్యం.

డా.ఓరుగంటి సరస్వతి

# ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ

తెలంగాణ అంటే పల్లెల గుండెలో పూసిన పూల సుగంధం, తల్లి చెంత జలజలలాడే జలపాతం, ఆడపడుచుల గుండెల్లో గౌరవం కలగలిపిన గంగాజలమనే చెప్పాలి. ఈ నేలలో పుట్టిన ప్రతి పండుగకీ ఒక ప్రత్యేకత ఉంటుంది. కానీ అందులో బతుకమ్మ పండుగకు ఉన్న ఆధ్యాత్మికత, సామాజికత, సాంస్కృతికత మిగతా ఏ పండుగలోనూ కనిపించని విశిష్టత. పూలతోనే పూజలు జరపడం, ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పుకోవడం, స్త్రీలకు ఒక ఉత్సాహం కలగజేయడం - ఇవన్నీ కలిపిన పండుగే బతుకమ్మ. ప్రతి ఇంటి అంచు మీద ఆడపడుచులు పూలను ఏరి కూర్చడం ఒకవైపు దైవభక్తి కాగా, మరోవైపు పల్లెల్లో సహజ వనరులను సంరక్షించే భావన.

**తొమ్మిది రోజుల పూలపండుగ ...** బతుకమ్మ తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై చివరగా సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ తొమ్మిది రోజుల్లో పల్లెల్లో కొత్త ఉత్సాహం పుడుతుంది. పువ్వులు మాత్రమే కాదు, ఆ పూల వెనుక ఉన్న ఔషధ గుణాలు మన ఆరోగ్యాన్ని కాపాడతాయి. రోజుకో రోజు అమ్మవారికి వేరు వేరు నైవేద్యాలు సమర్పించడం వెనుక శాస్త్రీయత దాగి ఉంటుంది. నువ్వులు, పల్లీలు, పెసర, బెల్లం, బియ్యం వంటి పదార్థాలతో చేసిన నైవేద్యాలు శరీరానికి శక్తినిస్తాయి. అందుకే ఈ పండుగను "ఆరోగ్య పండుగ" అని కూడా చెప్పుకోవచ్చు.

**మహిళల ఏకత్వానికి ప్రతీక..** బతుకమ్మ పండుగలో ధనికపేద అనే తేడా ఉండదు. ఎవరి స్తోమత ఉన్నా, ఒకే వలయంలో కలిసి కూర్చొని "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ ఆడపడుచులు చేతులు కలపడం సమానత్వానికి గొప్ప ఉదాహరణ. స్త్రీలే ప్రధానంగా ఈ పండుగను నిర్వహిస్తారు. ఒకవైపు గౌరీదేవికి పూజలు జరిపి దైవాన్ని స్మరించుకుంటే, మరోవైపు వాయినాల ద్వారా బంధాలను బలపరుస్తారు. ఇది కేవలం ఉత్సవం మాత్రమే కాదు, స్త్రీల సామాజిక ఐక్యతకు చిహ్నం.

**ప్రపంచవ్యాప్త బతుకమ్మ..** ఇక నేటి రోజుల్లో బతుకమ్మ తెలంగాణకే పరిమితం కాదు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లోనూ తెలంగాణ వాసులు బతుకమ్మను ఘనంగా జరుపుతున్నారు. విదేశాల్లో నివసించే ఆడపడుచులు తమ జాతి సంస్కృతిని అక్కడి మైదానాల్లో నిలబెట్టడం ఒక గర్వకారణం. ఇది తెలంగాణ సంస్కృతి ఎంత బలంగా వేరులు వేసుకుందో చెప్పే సాక్ష్యం.

**బతుకమ్మలోని సామాజిక సందేశం..** బతుకమ్మ పూలతో పూసిన ఒక పండుగ మాత్రమే కాదు. జీవన విలువల పాఠం కూడా ప్రతి పువ్వులోనూ ప్రకృతిని ఆరాధించడం, ప్రతి నైవేద్యంలోనూ ఆరోగ్యాన్ని పరిరక్షించడం, ప్రతి ఆటలోనూ ఐక్యతను నాటడం ఇవన్నీ మన సమాజాన్ని నిలబెట్టే బలమైన శక్తులు అందుకే బతుకమ్మను తెలంగాణ ఆత్మగా, ఆడపడుచుల గౌరవ సమాజ ఐక్యతకు చిహ్నంగా పరిగణిస్తారు.

**బతుకమ్మ - ప్రకృతితో మన సంబంధం..** తెలంగాణ నేలలో పుట్టిన పండుగల్లో బతుకమ్మ ఒక పూలతోరణం. ఈ పండుగలో ప్రధానంగా పూలకే ప్రాధాన్యం ఉంటుంది. కానీ ఆ పూల వెనక దాగి ఉన్న గాథలు మన సమాజానికి చాలా లోతైన అర్థాలను తెలియజేస్తాయి. పువ్వు అనేది ఒక అందం మాత్రమే కాదు, ప్రకృతి మనకు ఇచ్చిన ఆరోగ్య మూలం. బతుకమ్మ పేర్చే ప్రతి పువ్వులోనూ ఒక ప్రత్యేకత ఉంటుంది. తంగేడు ఆకులు జ్వరానికి మందు, గునుగు పువ్వులు చర్మరోగాలకు ఉపశమనం, చామంతి పూలు కంటి దృష్టి కోసం మేలు చేస్తాయి. ఇంత అందాన్ని, ఇంత ఔషధాన్ని ఒకే చోట కలపడం అనేది మన పూర్వీకుల బుద్ధి, జ్ఞానం.

**పల్లెల్లో పండుగ వైభవం:** బతుకమ్మ పండుగ అంటే పల్లెల్లో ఒక కొత్త ఊపిరి పుడుతుంది. పగటి పూట పొలాల్లో పని చేసిన ఆడపడుచులు సాయంత్రం ఇంటి ముందు కూర్చొని పూలను ఏరిసి బతుకమ్మ పేర్చుతారు. చిన్నపిల్లలు, పెద్దలు, వృద్ధులు - అందరూ చేరి వలయం వేసి ఆడుకునే దృశ్యం ఒక కళల వేదికలా ఉంటుంది. ప్రతి ఇంటి ముందు వెలిగే దీపాలతో, పూల పరిమళాలతో పల్లె మొత్తం



ఒక రంగుల కాంతుల వేడుకగా మారిపోతుంది.

**పాటలలో సమాజం ప్రతిబింబం:** బతుకమ్మ పాటలు కేవలం వినోదం కాదు. అవి ఒక సమాజపు చరిత్ర. పల్లెల్లో జరిగిన సంఘటనలు, అనుభవాలు, ఆనందాలు, దుఃఖాలు - అన్నీ పాటల్లో వినిపిస్తాయి. ఒక వైపు భక్తి గీతాల్లా ఉంటే, మరోవైపు సామాజిక చరిత్రను చెబుతాయి. ఎవరో ఒకరి కష్టసుఖాల్ని పంచుకోవడమే కాకుండా, భవిష్యత్తుకు దారి చూపే పాఠాలను కూడా నేర్పుతాయి.

**ఆడపడుచుల గౌరవం:** బతుకమ్మ పండుగలో ఆడపడుచులే ప్రధాన పాత్రధారులు. ఇది మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక పునాది. వారు బతుకమ్మ చుట్టూ వలయాకారంలో ఆడుకోవడం కేవలం ఆట కాదు, సమానత్వానికి చిహ్నం. కులం, ధనం, వర్గం అనే తేడా లేకుండా అందరూ ఒకే స్థాయిలో కూర్చోవడం సమాజానికి ఇచ్చే బలమైన సందేశం.



**వలసలోనూ బతుకమ్మ వెలుగు..**
నేడు విదేశాల్లో నివసించే తెలంగాణ వాసులు బతుకమ్మ పండుగను మరింత ఉత్సాహంగా జరుపుతున్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్యం, యూరప్ దేశాల్లో బతుకమ్మ జాతరలతో తెలంగాణ జ్ఞాపకాలు సజీవంగా మారుతున్నాయి. కొత్త తరం పిల్లలకు తమ సంస్కృతిని పరిచయం చేయడంలో ఈ పండుగ ఒక సేతువుగా నిలుస్తోంది. పూలతో చేసిన వలయం ఒక చిహ్నం మాత్రమే కాదు, ప్రపంచాన్ని ఒక తాడుతో కట్టినట్లుగా మన సంస్కృతిని గట్టిగా పట్టిపడేస్తుంది.

**బతుకమ్మలో సమానత్వం సందేశం**బతుకమ్మ పండుగలో ఎవరు ధనవంతులు, ఎవరు బీదవారు అన్న తేడా ఉండదు. ఒకే వలయంలో కూర్చుని పాటలు పాడుకోవడం, నైవేద్యాలను ఇచ్చిపుచ్చుకోవడం సమానత్వానికి గొప్ప ఉదాహరణ. ఈ పండుగ ఒక సామాజిక సమైక్యతా పాఠం.

**తెలంగాణ గర్వచిహ్నం..**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత బతుకమ్మ పండుగ ఒక సాంస్కృతిక చిహ్నంగా నిలిచింది. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక బతుకమ్మ ఉత్సవాలు ప్రపంచానికి తెలంగాణ ఆత్మను చూపిస్తున్నాయి. ఇది కేవలం పండుగ కాదు, ఇది మన భాష, మన సంస్కృతి, మన గర్వానికి ప్రతీక.

**బతుకమ్మ - భవిష్యత్తు పాఠం ..** నేటి వేళల్లో ప్రకృతి విలువలు మరచిపోతున్న తరుణంలో బతుకమ్మ మనకు ఒక పాఠం చెబుతుంది "ప్రకృతిని కాపాడండి, పువ్వులను పరిరక్షించండి, నీరు మట్టి విలువ తెలుసుకోండి." బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు, జీవన పండుగ.

డా. చిటికెన కిరణ్ కుమార్

# నూనె చిట్లి మీద పడకుండా..



**వంట చేసే క్రమంలో చేతులు కాలడం చాలామంది మహిళలకు అనుభవమే! ముఖ్యంగా పోపు వేసేటప్పుడు నూనె చిట్టి చేతులు, ఒంటిపై పడుతుంటుంది. దీనివల్ల కూడా ఆయా భాగాల్లో బొబ్బలెక్కడం, కాలిన మరకలు ఏర్పడడం.. వంటివి జరుగుతుంటాయి. మరోవైపు కిచెన్ టైల్స్ పైనా ఈ నూనె మరకలు పడి జిడ్డుగా మారుతుంటుంది. మరి, ఇలా జరగకుండా ఉండాలంటే ఈ చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుందంటున్నారు. నిపుణులు...**

◆ నూనెకు, నీటికి పడదు. ఈ క్రమంలో ఆకుకూరలు, కూరగాయలు మొదలైనవి ముందుగానే కడిగి, కట్ చేసి గిన్నెలో లేదా జాలీ లాంటి పాత్రల్లో వేసుకుంటే సులభంగా ఆరిపోతాయి...

◆ నూనె బాగా వేడెక్కినా.. అందులో పోపు దినుసులు, ఇతర పదార్థాలు వేశాక చిట్టుతుంటుం అలాగే అవి త్వరగా మాడిపోతాయి కూడా! కాబట్టి మరీ ఎక్కువగా వేడెక్కకుండా చూసుకోవాలి.

◆. ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన కాయగూరల ముక్కలు, ఇతర పదార్థాల్లో తేమ నిలిచి ఉంటుంది. కాబట్టి వాటిని వెనువెంటనే నూనెలో వేసినా చిట్లే ప్రమాదం ఎక్కువ. కాబట్టి ముందుగానే వాటిని ఫ్రిజ్‌లో నుంచి తీసి గది ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి. వాటిలోని చల్లదనం తగ్గాక.. వాడితే సమస్య ఉండదు.

◆ ఒక్కోసారి తొందరలో తడిగా ఉన్న పాత్రలోనే నూనె పోస్తుంటాం. దీనివల్ల కూడా నూనె చిట్లుతుంటుంది. కాబట్టి పాత్ర కాస్త వేడెక్కాక నూనె పోయడం మంచిది.

◆. చాలామంది వంట త్వరగా పూర్తి కావాలన్న ఉద్దేశంతో మంట పెంచేస్తుంటారు. దీనివల్ల నూనె బాగా వేడెక్కి చిట్లడంతో పాటు కూర కూడా మాడిపోతుంది. అందుకే తక్కువ మంటపై వండితేనే అటు రుచి, ఇటు సురక్షితం.

◆ అలాగే కిచెన్ ప్లాట్‌పామ్, స్టౌ బర్నర్స్, స్టౌ వెనుక వైపున్న టైల్స్, ర్యాక్స్‌పై నూనె మరకలు పడకుండా ఉండేందుకు బేకింగ్ షీట్స్ అతికించవచ్చు.

◆ నూనె చిట్లి మీద పడకుండా, కిచెన్ ప్లాట్‌ఫామ్ జిడ్డుగా మారకుండా.. ఇప్పుడు వివిధ రకాల గ్యాడ్జెట్స్ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి వాటిని కూడా వినియోగించ్చు.

# షాంపూలో ఇవీ కలపొచ్చట !

షాంపూను నేరుగా కాకుండా కొన్ని నీళ్లలో కలుపుకొని తలస్నానం చేయడం మనకు తెలిసిందే. అయితే కేవలం నీటిలోనే కాకుండా కొన్ని పదార్థాలనూ షాంపూలో కలుపుకొని తలస్నానం చేయచ్చంటున్నారు నిపుణులు. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగుపడు తుందంటున్నారు.



◆.రోజ్‌వాటర్‌లో షాంపూను కలిపి తలస్నానం చేస్తే కుదుళ్లలో దురద, అలర్జీ, ఇన్ఫెక్షన్.. వంటివి దూరమవుతాయి. అంతేకాదు.. జుట్టు మెత్తగా, పట్టుకుచ్చులా మెరుస్తుంది.

◆ షాంపూలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కలిపి చూడండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి మరింత ఒత్తుగా పెరుగుతుంది.



◆ జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంటే.. షాంపూలో నిమ్మరసం కలిపి చూడండి. వెంట్రుకలు నిగనిగలాడుతూ పట్టుకుచ్చులా మెరుస్తాయి.

◆. షాంపూలో కాస్త

# ఆమెకు 'యంగ్ నేచురలిస్ట్' పురస్కారం

తండ్రి రాజు. ఆయనకు వారసురాలిగా రాణి అయ్యిందామె. రోజూ ఉదయాన్నే తన సైన్యాన్ని వెంటబెట్టుకుని బయల్దేరుతుందామె. ఇంతకీ ఇది ఏ రాజ్యం సంగతో కాదు. అడవిని కాపాడు తున్న మున్‌మునీ పాయెంగ్ కథ!

గడ్డిలో పరిగెడుతూ తూనీగలతో ఆడటం... వరదల దాటికి చెట్లన్నీ కొట్టుకుపోతే అడవి జంతువులొస్తాయని ప్రాణభయంతో బతకడం... రెండూ మున్‌మునీకి పరిచయమే. అప్పుడు నాన్న చెప్పిన ప్రతి చెట్టూ ఓ రక్షణ కవచమే, మనకు బంధువే అన్నమాట ఆమె మనసులో నాటుకుపోయింది. అందుకే పడవలో బయల్దేరుతుంది మున మునీ. కారణంగా కొట్టుకుపోయిన మొక్కల స్థానంలో వాటిని నాటుతుంది, నాటిస్తోంది. ఆమె లక్ష్య రోజుకు మూడు వేల మొక్కలు. 2022లో ప్రారంభమైన ఈ ప్రయాణం నిర్విఘ్నంగా కొనసాగిస్తోంది. 25ఏళ్ల మున్‌మునీ. అలాగని ఏవి పడితే అవి నాటదు. స్థానిక రకాలనే ఎంచుకుంటుంది. నర్సరీల్లోవాటిని పెంచి, ఆపై నాటడానికి తీసుకెళ్తుంది. రెండేళ్లలోనే పది లక్షలకు పైగా మొక్కలు నాటించింది. స్థానికులు ఆమెను ప్రేమగా 'ఫారెస్ట్ క్వీన్' అని పిలుచుకుంటారు.

'ఈ భూమిని పచ్చదనంతో నింపాలి. అందరికీ ప్రాణవాయువు అందించాలననది నాన్న కోరిక. ఆయన వారసురాలిగా దాన్ని కొనసాగిస్తున్నా. వరదలొచ్చి భూమి కొట్టుకుపోవడం, దాంతో ఏనుగులు ఊళ్లల్లోకి రావడం, జనాలపై దాడి చేయడం వంటివి ఎన్నోసార్లు చూశా. ఎవరో వచ్చి పరిస్థితిని బాగుచేస్తారని కూర్చుంటే ఎలా? అందుకే మొక్కలు పెంచే బాధ్యత తీసుకన్నా. చిన్నపిల్లల్నీ భాగస్వాములను చేస్తున్నా. దీంతో తరవాతి తరాలకు విత్తనాలు సేకరించడం, మొక్కలు నాటడం వంటివి తెలుస్తాయి. వాళ్లూ అడవులను సృష్టించాలని కాదు, కనీసం చుట్టుపక్కల ప్రాంతాన్నైనా పచ్చదనంతో నింపుతారనే ఆశ అంటోన్న మున్‌మునీ 'యంగ్ నేచురలిస్ట్' పురస్కారాన్నీ అందుకుంది.




వాటిని బంధువుల్లా భావిస్తుంది. వాటిని రక్షించాలని కంకణం కట్టుకుంది మున్‌మునీ పాయెంగ్. ఈమెది అసోంలోని మజులీ. తండ్రి జాదవ్ పాయెంగ్‌కి 'ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పేరు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కూడా. 1300 ఎకరాల బీడుభూమిని అడవిగా మార్చిన ఘనత ఆయనది. ఆయన్ని చూస్తూ పెరిగిన మునమునీ తండ్రి బాటలోనే నడుస్తోంది.'సెయుజ్ డోరోనీ' (పచ్చని భూమి అనర్థం) పేరుతో ఓ సంస్థని స్థాపించి ఓ బృందాన్ని నడిపిస్తోంది. మహిళలు, పిల్లలు, యువత అందరూ దీనిలో భాగమే. రోజూ ఉదయాన్నే మొక్కలు, భోజనం సంచుల్లో సర్దుకుని ఓ చిన్ని

**చెలి చిట్కా**

ఓ రాత్రంతా కమలా, బత్తాయి పళ్ళతొక్కలు నీటిలో నాన వేసి ఆ నీటితో స్నానం చేస్తే ఘుమఘుమ లాడుతూ ఒళ్ళు మిల మిలా మెరుస్తుంది.

# గ్యాప్ వచ్చిందా !

ఎంత చదువుకున్నా... ఏ స్థాయి ఉద్యోగం చేస్తున్నా... పిల్లలు, కుటుంబ బాధ్యతల కోసం ఉద్యోగానికి విరామం ఇవ్వాలనుకునే మహిళలు చాలామందే. కొన్నాళ్లయ్యాక తిరిగి కెరియర్ నిలబెట్టుకోవాలన్న ఆలోచనలు వస్తున్నా... కొత్త కొలువుని తిరిగి సంపాదించుకోగలమా అన్న భయం... మారిన పరిస్థితుల్లో నెట్టుకురాగలమా అన్న అపోహ మనసుని తొలిచేస్తుంటాయి. ఇలాంటప్పుడు ఈ సూత్రాల్ని పాటిస్తే వీటన్నింటినీ అధిగమించేయొచ్చు.



తిరిగి ఉద్యోగ ప్రయత్నాలు చేసేటప్పుడు తప్పకుండా మీరు విరామం తీసుకున్న కాలంలో వచ్చిన మార్పుల్ని అర్థం చేసుకోవాలి. సాంకేతికత, కొత్త మార్కెట్... వంటివాటిపై అవగాహన తెచ్చుకోవాలి. అవసరమైతే వాటిల్లో తగిన నైపుణ్యం కోసం శిక్షణ తీసుకోవాలి. గతంలో చాలా ఇంటర్వ్యూలకు హాజరైనా... విరామం తర్వాత ముఖాముఖికి హాజరవ్వాలంటే కొంత జంకు ఉంటుంది. అదనపు అర్హతల పై దృష్టిపెట్టండి. అప్డేట్గా ఉండండి. గతం గురించి ఆలోచించొద్దు. ఇదే మీ మొదటి ఇంటర్వ్యూ అనుకోండి. ఇందుకోసం మిమ్మల్ని మీరు కొత్తగా మార్చుకోండి. అద్దం ముందు నిలబడి సాధన చేయండి. అవసరమైతే నిపుణుల సాయంతో కొంత శిక్షణ తీసుకోండి. సీనియర్ల సలహాలూ స్వీకరించండి..

ఉద్యోగ సభతాలలో పోటీ సహజం మరి అందరిలోనూ మీరు మేటిగా నిలబడాలంటే మీ ప్రత్యేకతలు ఇంటర్వ్యూ చేసేవారికి తెలియాలిగా. అందుకోసమే కొత్తగా రెజ్యూమెను తయారుచేయండి. అది ఎవరినో కాపీ కొట్టినట్లుగా కాకుండా నిజాయితీగా, క్లుప్తంగా, క్రియేటివ్‌గా ఉండాలి. అప్పుడు ఏ జంకూ లేకుండా కొత్త ఉద్యోగానికి ప్రయత్నించొచ్చు.

కొంత విరామం తర్వాత ఉద్యోగం కోసం ప్రయత్నించేటప్పుడు ఆందోళన ఉండటం సహజమే. అలాగని ప్రయత్నించకుండా భయపడటం అనవసరం. మీరు గతంలో సాధించిన విజయాలను గుర్తు పెట్టుకోండి. భవిష్యత్తులో బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూనే ఉద్యోగం చేయాల్సి రావొచ్చు. అందుకు మీరేవిధంగా సన్నద్ధమయ్యారో, సమన్వయం చేసుకోగలరో కూడా చెప్పాల్సి రావొచ్చు. కాబట్టి వాటన్నింటికీ సూటిగా, స్పష్టంగా సమాధానాలు చెప్పగలిగితే మీరనుకున్నది సాధించొచ్చు.

# చినుకుల్లో రసం రుచిగా..

**వర్షాలు పడుతూ కాస్త చల్లగా ఉన్నప్పుడు నోటికి ఘాటుగా వేడి వేడి అన్నంలో కమ్మగా కలిసిపోయే రసం ఎంత బాగుంటుందో! మరి సింపుల్‌గా ఇలాంటి పాత, కొత్త రసాలను చేసేయండి.**

## మిరియాలు - వాము

గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు వేసి చింతపండు నానబెట్టాలి. కడాయి వేడయ్యాక చెంచా ధనియాలు, రెండు చెంచాల మిరియాలు, రెండు ఎండుమిర్చి, చిటికెడు జీలకర్ర, రెండు వెల్లుల్లిరెబ్బలు, కాసింత కరివేపాకు వేసి సన్నని మంటపై కొద్దిసేపు వేయించాలి. చల్లారాక ఆ చంచుకుని పక్కన పెట్టాలి.



తర్వాత అదే కడాయిలో రెండు స్పూన్ల నూనె పోసి, జీలకర్ర, శనగపప్పు, మినపప్పు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి చిటపటలాడనివ్వాలి. టమాట ముక్కలు చేసి వేసుకుని మగ్గనిచ్చి.. దంచిన మిశ్రమం, కొద్దిగా అల్లం తరుగు, పసుపు, వేసి సన్నని మంటపై మరగనిచ్చి దించేసుకోవాలి. ఇదే పద్ధతిలో మిరియాల బదుల వాము వేస్తే వామురసం సిద్ధమైపోతుంది. వామాకులతోనూ ఈ రసాన్ని కాచుకోవచ్చు.

## క్యారెట్ - బీట్‌రూట్‌తో...

మూడు క్యారెట్లను తురిమి పక్కకు పెట్టుకోవాలి. రెండు ఉల్లిపాయలు, మూడు పచ్చిమిర్చి, రెండు ఎండుమిర్చి, ఐదు వెల్లుల్లి రెబ్బలు, కొద్దిగా జీలకర్ర, రెండు రెబ్బలు కరివేపాకు, కొద్దిగా పుదీనా, ఉప్పు కారం కచ్చాపచ్చాగా దంచుకోవాలి. తర్వాత కడాయిలో రెండు స్పూన్ల నూనె పోసి వేడయ్యాక చిటికెడు జీలకర్ర, చెంచా మినపప్పు, ఒక రెబ్బ కరివేపాకు, తురిమిపెట్టుకున్న క్యారెట్ వేసి సన్నని మంటపై ఉడకనివ్వాలి. ఆపైన దంచుకున్న మిశ్రమాన్ని వేసి మొత్తం కలిసేలా కలిపి చిటికెడు పసుపు వేసి కాసేపయ్యాక చింతపండు రసం పోసి, రుచికి సరిపడా ఉప్పుకారం వేసి మరగనివ్వాలి. కాసేపు మరిగాక కొత్తిమీర వేసి దించేసుకోవాలి. ఇదే పద్ధతిలో బీట్‌రూట్ తురుముతోనూ చేయవచ్చు.



## టొమాటోల రసం

4 పండిన నాటు టొమాటోలు, చిన్న కట్ట కొత్తిమీరకాడలు, నల్లమిరియాలు, వెల్లులి, కరివేపాకు, చింతపండు, పచ్చిమర్చి చీలికలు, పసుపు, రాళ్ళరావు. టొమాటో ముక్కల్లో కొత్తిమీర కాడలు వేసి గట్టిగా పిండుతూ రసాన్ని తీయండి. తరువాత మిగిలిన పిప్పి తీసేసి రసంలో నీళ్ళుపోసి ఉంచుకోండి. జీలకర్ర, మిరియాలు, వెల్లులి, కరివేపాకు వేసి కచ్చపచ్చగా దంచుకోండి. గిన్నెలో టొమాటో రసం పోసి ఇందులో పచ్చిమిర్చి చీలికలు వేసి మూతపెట్టి పచ్చిమిర్చి మెత్తబడే దాకా మరిగించాలి. పచ్చిమిర్చి మగ్గగానే జీలకర్ర మిరియాలు ముద్దా, పసుపు, ఉప్పు వేసి మీడియం ఫ్లేమ్ మీద ఒక పొంగు ఒక పొంగు రానిచ్చి స్టవ్ ఆపేయాలి.



## స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల

తెనాలి టౌన్ సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త): రాష్ట్రప్రభుత్వ ఆదేశానుసారం, పురపాలక సంఘ ఆధ్వర్యంలో శనివారం ఖిస్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రఖి కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా,స్థానిక శాసనసభ్యులు,ఆహారపౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్,పట్టణంలోని




చినరావూరులో పర్యటించారు.మున్సిపల్ ఛైర్పర్సన్,కౌన్సిలర్లతో కలిసి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్యంపై అసంతృప్తి వ్యక్తం చేసి,అధికారులకు తగిన సూచనలు చేశారు. అలాగే,స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం చినరావూరు 13వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి చిన్నారులతో ముచ్చటించి, సమయానికి భోజనం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే, అంగన్వాడీ టీచర్లతో మాట్లాడి కేంద్రంలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ తాడిబోయిన రాధిక,కౌన్సిలర్ మానస రెడ్డి,పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు,వీరమహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటండి: డా.సౌభాగ్యవాణి

తెనాలి టౌన్ సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త): పర్యావరణ పరిరక్షణ కాపాడాలంటే,ప్రతి ఒకరు మొక్కలు నాటాలని,జిల్లా ప్రభుత్వవైద్యశాల సూపరెండెంట్ డాక్టర్ టి. సౌభాగ్యవాణి పేర్కొన్నారు.ప్రతినెల



మూడవ శనివారం చేపట్టే స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. సౌభాగ్యవాణి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కల నాటడం ముఖ్యమన్నారు. ప్రాణవాయువు,జలవనరులు సమృద్ధిగా లభించాలంటే ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చేతులను ఎలా శుభ్రపరుచుకోవాలో, ప్రదర్శన ద్వారా వైద్యశాల సిబ్బందికి, రోగులకు అవగాహన కల్పించారు.అనంతరం వైద్యశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు.చెట్లు నాటడం వల్ల కలిగే ఉపయోగాలను, స్లొగన్స్ రూపంలో తెలియజేశారు.తదుపరి వైద్యశాల ఆవరణలో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ కే.రాజేశ్వరి, గైనకాలజిస్ట్ డాక్టర్ నరేంద్ర సింగ్,పీడియాట్రీషియన్ డాక్టర్ రామాంజనేయులు,హెడ్ నర్సులు,స్టాఫ్ నర్సు్లు, శానిటరీ సిబ్బంది,సెక్యూరిటీ, రోగులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "మాండూక్యోపనిషత్" పట్టాభిషేక మహోత్సవం:

తెనాలి రూరల్ సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త): మానవుడికి తన పుట్టినింటి చిరునామా తెలియజేసే మహత్తర గ్రంథరాజం"మాండు క్యో పనిషత్" కి సనాతన సాంప్రదాయకంగా నిర్వహించే పట్టాభిషేక మహోత్సవం, రూరల్ గ్రామమైన బుర్రిపాలెం లో శనివారం



ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన శాఖమూరి గోపికృష్ణ, సాగరిక దంపతుల సౌజన్యంతో ఈ మహోత్సవం జరగగా,వారి స్వగృహం నుండి మంగళవాయిద్యాల నడుమ సుమలతో అలంకరించిన పల్లకిపై ..గ్రంథరాజం మాండూక్యోపనిషత్..ను సనాతన సాంప్రదాయ వారసులు అదిష్టింపజేశారు.అనంతరం గ్రామంలోని ప్రతి దేవాలయాన్ని సందర్శించి, గ్రంథరాజానికి పట్టాభిషేకం చేసి,పట్టు వస్త్రాలు సమర్పించారు.తదుపరి గ్రామస్తులు వెంటరాగ ఊరేగింపుగా ప్రతి ఇంటికి వెళ్లి గ్రంథ వితరణ చేపట్టారు.ఈకార్యక్రమానికి వివేకామృత సాధకురాలు మొవ్వ నాగనీలిమ ఆధ్వర్యం వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాజకుమారి, హేమలతాదేవి,శ్యామలాదేవి, మురళీకృష్ణ,మాధవి,సంధ్య, గాయత్రి,నిర్మల,రేష్మ,బేబీ పాల్గొన్నారు.గ్రామంలో మొట్టమొదటిసారి కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన ఈ పట్టాభిషేక మహోత్సవం, గ్రామస్తులను విశేషంగా ఆకర్షించింది.

## పౌష్టికాహారంతోనే పిల్లల్లో ఎదుగుదల: సీడిపిఓ

తెనాలి టౌన్ సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త): చిన్నపిల్లలకు బాల్యం నుండే పౌష్టికాహారం అందించాలని అప్పుడే వారు ఆరోగ్యంగా ఎదుగుతారని,మాతా శిశు సంరక్షణ ప్రాజెక్ట్ అధికారి( సీడిపిఓ)పి. విజయగౌరి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 23వ వార్డు,చంద్రబాబు నాయుడు కాలనీలో



నిర్వహించిన పోషన్ మహా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈసందర్భంగా సీడిపిఓ,విజయగౌరి మాట్లాడుతూ, బాల్యంలో సరైన పౌష్టికాహారం అందకపోతే,భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు వస్తాయని,కావున మంచి పౌష్టికాహారం అందితేనే పిల్లల్లో ఎదుగుదల బాగుంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత అని ఆమె అన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి లక్ష్మణ్ మాట్లాడుతూ,హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి వివరిస్తూ, ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. అలాగే గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఏఎన్ఎం వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శిరీష, సూపర్వైజర్ వై.నాగమణి, మహిళా కార్యదర్శులు ప్రశాంతి,రత్నకుమారి, అంగన్వాడి కార్యకర్తలు సరోజిని,పుష్పవతి,రమణ కనకదుర్గ,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసీ డిపోలో స్వచ్ఛతా కార్యక్రమం

తెనాలి టౌన్ సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త): ఆర్టిసి డిపో ప్రాంగణంలో శనివారం స్వచ్ఛత సేవ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా, ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే "స్వచ్ఛతా సేవ" కార్యక్రమాన్ని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో డిపో మేనేజర్ బి. రాజశేఖర్ ఆధ్వర్యంలో,సంస్థ అధికారులు సిబ్బంది డిపో ప్రాంగణం,గ్యారేజీ పరిసరాలను శుభ్రం చేశారు. ప్రాంగణం లోని పిచ్చి



మొక్కలను చెత్తగుట్టలను వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ,ఆర్టీసీ డిపో ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందుకు సిబ్బంది, ప్రయాణికులు సహకరించాలని కోరారు.


## కొల్లూరులో రేపల్లె సబ్ డివిజన్ శక్తి యాప్ బృందం పర్యటన



కొల్లూరు, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) : రేపల్లె సబ్ డివిజన్ శక్తి యాప్ సంబంధించిన బృందం శనివారం బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లూరు జివిఎస్ఆర్ అండ్ ఎస్ఏఆర్ జూనియర్ కాలేజీ, దోనేపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో శక్తియాప్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారికి శక్తి యాప్ ఏ విధముగా వినియోగించుకోవాలో గుడ్టచ్ తెలియజేయడం జరిగిందని, మరియు డ్రగ్స్ వల్ల జరిగే దుష్పరిణామాలు వివరించారు.

## కుటుంబ పోషణలో పురుషులు సహకరించాలి

కొల్లూరు, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) : కుటుంబ పోషణలో మహిళలకు పురుషులు పూర్తిగా సహకరించాలని కొల్లూరు సెక్టారు ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని అన్నారు. శనివారం కొల్లూరు గౌడపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ వేడుకలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ రజని మాట్లాడుతూ గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవని అయితే నేడు ఉద్యోగ రీత్యా



కుటుంబాలు విడివిడిగా ఉంటున్నాయని దీనితో మహిళలకు పురుషుల సహకారం అవసరమన్నారు. భార్య గర్భవతిగా ఉన్నప్పటి నుంచి పిల్లలు పుట్టి వారిని ప్రయోజకులను చేసేంత వరకు కుటుంబంలో పురుషుని భాగస్వామ్యం ముఖ్యమన్నారు. పలు అంశాలపై కుటుంబ పెద్దలకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు, సరైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా పలు రుగ్మతల భారీ నుంచి రక్షణ పొందుతారన్నారు. తల్లులు, బాలింతలు, గర్భిణీలకు పోషకాహార ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ముందుగా పోషక విలువలను తెలియజేస్తూ అంగన్వాడీ, గర్భిణీలు, పురుషులు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమం పోషకాహార విలువలపై సూపర్వైజర్ రజనీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మీ, నగరాజకుమారి, రాజ్యలక్ష్మీ, అపర్ణ, అరుణ, నీరజ, వనజ, కాశీ విశాలాక్షి, ప్రమీలారాణి, తిరుపతమ్మ, శారద, గర్భవతులు, పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ



బాపట్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమామహేశ్వర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం, ఇరువురు జిల్లాలోని పరిస్థితుల గురించి చర్చించుకున్నారు.

## పొగాకు రైతులంతా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

బాపట్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త: పొగాకు రైతులంతా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. పర్చూరు మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని గోదామును జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. నిల్వ చేసిన పొగాకు బేళ్లను ఆయన పరిశీలించారు. పొగాకు సాగుపై రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ బర్లీ పొగాకును రానున్న సంవత్సరంలో సాగు చేయవద్దని సూచించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయరాదని నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో రైతులంతా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. ఇప్పటివరకు రూ.92 కోట్లు విలువ చేసే 12,500 టన్నులు బ్లాక్ బర్లీ పొగాకును



కొనుగోలు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన పొగాకును 53 గోదాములలో నిల్వ చేశామన్నారు. ప్రస్తుతం నాలుగు గోదాముల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఆన్ లైన్ లో నిక్షిప్తం చేసిన వివరాల మేరకు 900 టన్నుల పొగాకును కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. అనధికారికంగా సుమారు 30 వేల టన్నులు పొగాకు రైతులు వద్దనే ఉంటుందని ప్రాథమిక అంచనాలు వేశామన్నారు. రైతులను సంక్షోభం నుంచి బయటకు తీసుకురావాలంటే ప్రభుత్వ ప్రణాళిక మేరకు పంటల సాగు ప్రక్రియ చేపట్టాలన్నారు. బ్లాక్ బర్లీ తో ఎదురైనా సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇదే రకం పొగాకును సాగు చేయాలని, ఏవైనా కంపెనీలు రైతులను ఒత్తిడి చేస్తున్నాయా అంటూ ఆరా తీశారు. కంపెనీల మాటలు విని రైతులు మోసపోవద్దన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన పొగాకు బేళ్ల నిల్వలపై ఆరా తీశారు. జిల్లాలో గోదాములు చాలక పోతే ఇతర ప్రాంతాలకు వాటిని తరలించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. సి ఆర్ పి సాకుగా చూపి పొగాకుబేళ్లను వెనక్కి పంపుతున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, జిల్లా మార్క్ ఫెడ్ జీఎం కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి రమేష్ బాబు, ఆర్డీవో పి.గ్లోరియా, ఉప కలెక్టర్ ఎస్ లవన్న, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యం



బాపట్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త: పారిశుద్ధ కార్మికుల సేవలు అమూల్యమని పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు అన్నారు. పర్చూరు మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాల నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నిర్వహించి స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల కు సన్మానించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా విలువైనవని ప్రజలు వారికి సహకరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికుల ను సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.కార్మికులు పని చేసే సమయం లో ప్రభుత్వ ము అందజేసిన షర్ట్,హెల్మెట్ తప్పని సరిగా వినియోగించుకోవాలన్నారు..రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశల మేరకు పారిశుద్ధ్య కార్మికుల ను ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద పెద్ద స్టార్లు సినిమా నటులు, క్రికెట్ స్టార్స్ వాళ్ళతో జరిగే ఒక సరదాగా మాట్లాడే దాని కార్యక్రమం కాఫీ విత్ కారణమని హిందీలో బాంబేలో ఢిల్లీలో చేస్తారని,అలాంటిది మన ఊర్లో చేసుకోవడం ఫస్ట్ అఫ్ అల్ వినూతన ఆలోచన ఎమ్మెల్యే మరియు మన పంచాయతీ అధికారులదని, చాలా సంతోషంగా ఉందని, మీకు తోడుగా మేము ఉన్నామని తెలియజేసేదే ఈ సన్మాన కార్యక్రమన్నారు. మీరు చేస్తున్న వృత్తి చాలా పవిత్రమైనవి అందరూ సమాజంలో అందరు కూడా ఒక్కొక్క భాగస్వామ్యంలో పనిలో ఉన్నారు. డాక్టర్ గా పనిచేస్తాడు, ఇంజనీర్ ఒక పని చేస్తాడు, మీరు కూడా పని చేస్తున్నారు. పరిశుభ్రత ఒకటి బాగుంటే ఎలాంటి ఇబ్బందులు కూడా రావన్నారు. ఆరోగ్యపరమైనది ఎన్నో రకాల జబ్బులు అసలు రాకుండా మనం చూడవచ్చు దాంతో పాటు మీ ఆరోగ్యం కూడా మాకు చాలా ముఖ్యమన్నారు. కార్మికులకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తాం రాబోయే రెండు వారంలో ఏర్పాటు చేయాలని పంచాయతీ మరియు మున్సిపాలిటీలో ఉన్న అన్ని సఫాయికర్మచారిలోని వాళ్లకే ఆరోగ్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా శాలువలతో సన్మానించారు. కార్మికులకు వివిధ పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు,ఆర్డీఓ పి.గ్లోరియా,వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి

బాపట్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త: జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పర్చూరు నియోజకవర్గాని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే సాంబశివరావు అన్నారు. పర్చూరు మండల కేంద్రం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వము ప్రతి నెల 3 వ శనివారం స్వచ్ఛంద్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు సమన్వయంతో





పనిచేసి పర్చూరు నియోజకవర్గాని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గంలో స్వచ్ఛంద్ర,స్వర్ణంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమం స్ఫూర్తి తో అధికారులు ప్రజా ప్రతినిధులు పనిచేయాలన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి పర్యటన మన పర్చూరు నియోజకవర్గానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ రావడం శుభపరిణామ మరియు సంతోషకరం గా ఉందన్నారు.కలెక్టర్ కు నియోజవర్గానికి సంబంధించి ఇక్కడ ఉన్న పరిస్థితులు ఇవన్నీ కూడా వారికి వివరించే అవకాశం మనకు దొరికిందన్నారు. 2014 19 మధ్య మనము చాలా అద్భుతంగా అభివృద్ధి చేసులోవడంతో కొన్ని పంచాయితీలు అయితే రాష్ట్ర స్థాయి,దేశ స్థాయిలో కూడా అవార్డులు పొందే స్థాయికి మన పంచాయతీలు ఎదిగాయన్నారు. పభుత్వ భూమి లేక పోతే అప్పుడు ల్యాండ్ పూలింగ్ చేయాల్సిన అవసరం వచ్చిందో ఆ ప్రతిపాధనలు పంపించాలని ఆర్డీఓను ఆదేశించారు. అలాగే ఎక్కడైనా పిల్లలకి మెరుగైన వైద్య సేవలు అవసరం ఉన్నా సరే కలెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎవ్వరైనా అదనంగా డబ్బు అడుగుతా ఉంటే లేదా మనకి ఇంకా ఇక్కడ సరిపోవడం లేదు అంటే ఈ నెంబర్ కి కాల్ చేయండి మీకు మన వైద్యులు మిమ్మల్ని సంప్రదించి మీకు సరైన మార్గదర్శన చేసి మంచి ఆరోగ్యం సేవలు వచ్చేటట్టు చూస్తారని తెలియజేస్తున్నాను. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే తో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కళాశాల నుండి జడ్పీ హైస్కూల్ వరకు పాఠశాల కళాశాల విద్యార్థులు, జిల్లా అధికారులు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే కలెక్టర్ ఇద్దరూ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు,ఈ ర్యాలీ రాజీవ్ సర్కిల్ చేరుకున్న అనంతరం మానవహారం నిర్వహించి అందరి చేత పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించారు. డిపిఓ ప్రభాకర్ రావు,ఆర్డీఓ గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారిని అన్నపూర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాఠశాలల కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత'

బాపట్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త: పరిశరాల పరిశుభ్రత అందిరి బాధ్యత అని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల పట్టణం 3వ వార్డులో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని




శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅ తిధిగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశరాల పరిశుభ్రతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లక్ష్యమన్నారు. అనంతరం స్వచ్ఛా అంధ్ర,స్వర్ణాంధ్ర ర్యాలీని నిర్వహించి, మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి , కలిసి మొక్కలు నాటి , చెత్తను స్వయంగా తొలగించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బిజెపి నాయకులు వెంకట రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కర్లపాలెం,సెప్టెంబర్20,ప్రభాతవార్త: జ్వరం,జలుబు,దగ్గు తీవ్రత ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని డి ఎమ్ అండ్ ఎచ్ ఓ విజయమ్మ అన్నారు.కర్లపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి ఫీవర్ సర్వే ను విజయమ్మ,డాక్టర్ ఎం.గోపినాథ్,జిల్లా పోగ్రామ్ అధికార్లు , పి ఎచ్ సి స్టాఫ్ లు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా



విజయమ్మ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.వానా కాలం లో ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల అనేక రోగాలు వస్తాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నాలుగు టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి వెళ్ళి వివరాలు నమోదు చేసి వైద్య సలహాలు వివరిస్తున్నట్లు డాక్టర్ గోపి నాథ్ తెలిపారు

## ప్రభుత్వ గురుకుల పాఠశాలను పరిశీలించిన ఎంపి

బాపట్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త: బాపట్ల మండలం స్టూవర్టుపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ గురుకుల పాఠశాల వసతి గృహాన్ని ఎంపి కృష్ణప్రసాద్ శుక్రవారం సాయింత్రం పరిశీలించారు.



లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ విద్యార్థులతో మాట్లాడి అక్కడ వసతి , భోజనం సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు దుప్పట్లు, బుక్స్ పంపిణీ చేశారు. భోగిరి పృథ్వీ రాజ్ గ్రామంలో భోగిరి శ్రీహరి మరియు భోగిరి శ్రీకాంత్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని ఎంపీ గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పటాన్ రాజేష్, భోగిరి రామారావు, నర్రా ఏడుకొండలు, నక్క ప్రకాష్, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## సొంత ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కొల్లిపర,సెప్టెంబరు 20 ప్రభాతవార్త: సొంత ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు. .పంచాయతీ కార్యదర్శులకు సొంత ఆదాయ వనరులు అనే అంశంపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్ అద్యక్షతన




జరిగిన కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ సొంత ఆదాయ వనరులతో ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఎంపీపీ భీమవరపు పద్మావతి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు..అధికారులు కలసికట్టుగా పనిచేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి: డీఎల్‌పీఓ స్వరూపరాణి



కొల్లిపర,సెప్టెంబరు 20 ప్రభాతవార్త: పారిశుద్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎల్పీఓ స్వరూపరాణి అధికారులకు తెలియజేసారు.శనివారం మండల పరిధిలోని అత్తోటలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు.. విద్యార్థులు..గ్రామస్తులు ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ రోడ్ల ప్రక్కన చెత్తా చెదారం లేకుండా చూచుకోవాలన్నారు.గ్రామాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూచుకోవాలన్నారు.బహిరంగ మలవిసర్జన చేయటం వలన అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి,డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్,కార్యదర్శి కేతావత్ లక్ష్మీ,ఉపాధ్యాయులు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

నిజాంపట్నం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త : మనం చేసే రక్తదానం ఇంకొకరికి ప్రాణదానం చేసినట్లేనని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నంలోని కమ్యూనిటీ వైద్యశాలలో స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదాతలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని




ఆయన సూచిం చారు. నిజాంపట్నంలోని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలోని వైద్యుల సేవలను ఆయన కొనియాడారు. వైద్యుల సేవల వల్ల అనేక మంది వైద్యశాలకు వచ్చి చికిత్స చేయించు కుంటున్నారని తెలిపారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వైద్యులు ఎంతో గొప్పవారని ఆయన కొనియాడారు. ఎక్స్ రే విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు మైలా నరేష్, వైద్యశాల మెడికల్ ఆఫీసర్ స్వప్న, డాక్టర్ అనూష, టిడిపి నాయకులు ఖాదర్‌బాబు, వెంకటబొట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కలిగిన విద్యార్థినికి ఫీజు అందజేత

సత్తెనపల్లి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : ప్రతిభ కలిగిన స్కూల్ విద్యార్థినికి శనివారం స్థానిక శిశుమందిర్ నందు ఏడాది పాటు ఫీజును అందజేశారు. పాఠశాలకు చెందిన మహేశ్వరి అనే విద్యార్థినికి ఏడాదికి అవసరమైన రూ.10 వేలు అందించామని దాత రామకృష్ణ తెలియజేశారు. శిశుమందిర్ కమిటీ సభ్యులు సంపత్, నూరుల్లా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం కమిటీ సమావేశం

సత్తెనపల్లి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : పిఎం కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం పాఠశాల నిర్వహణ సంఘం సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ జగదీష్‌కుమార్ అధ్యక్షత వహించారు. మండల రెవిన్యూ ఆఫీసర్, హాస్పటల్ సూపరింటెండెంట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులలో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం ఈ కార్యక్రమం ద్వారా పెరుగుతుందన్నారు. స్మార్ట్ క్లాస్‌రూమ్ నిర్మాణం, చిల్డ్రన్ పార్కు అభివృద్ధి, డిజిటల్ లైబ్రరీ ఆరంభం, గ్రీన్ స్కూల్ ఇనిషియేటివ్, పర్యావరణ వంటి ఆవిష్కరణలు జరిగాయన్నారు. అంకితభావం, దూరదృష్టితో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ జగదీష్‌కుమార్ తెలిపారు.

## రెండు రోజుల శిక్షణా కార్యక్రమం

సత్తెనపల్లి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త : సత్తెనపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్ర, శనివారాలు శిక్షణా కార్యక్రమాలను చిన్నారులకు నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సొంత ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించే వనరులపై దృష్టి సారించాలని సూచించారు. పన్నుల వసూళ్ళపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమలో శ్యామ్‌చైతన్య, ఖాదర్‌బాషా, ఉమాశంకర్, ఎంపిడివో శ్రీనివాసరావు, రెహమాన్, విజయసుందర్ పాల్గొన్నారు.

# '600 మంది డాన్సర్లతో అదిరిపోయే మాస్ సాంగ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, రామ్ ఆచంట, గోపీ ఆచంట,14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని ప్రజెంట్స్ 'అఖండ 2: తాండవం' భాను మాస్టర్



కొరియోగ్రఫీలో 600 మంది డాన్సర్లతో అదిరిపోయే మాస్ సాంగ్ షూటింగ్

'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హైఆక్టేన్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం'తో రాబోతున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో అదిరిపోయే మాస్ డాన్స్ నంబర్‌ను షూట్ చేస్తున్నారు. 600 మంది డాన్సర్లతో ఈ పాటను చాలా గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు.అఖండలో జై బాలయ్య సాంగ్‌కు కొరియోగ్రఫీ చేసిన భాను మాస్టర్, ఇప్పుడు ఈ పాటకు కూడా కొరియోగ్రఫీ చేస్తున్నారు. తమన్ అద్భుతమైన మాస్ నెంబర్ కంపోజ్ చేశారు. బాలయ్య మాస్ డ్యాన్స్ మూమెంట్స్ తో అదరగొడుతున్నారు. ఈ పాట థియేటర్లలో అభిమానులు, ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉండబోతోంది. ఈ సినిమా టీజర్ ఇప్పటికే ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించింది. నందమూరి బాలకృష్ణను మునుపెన్నడూ లేని విధంగా ఫెరోషియస్ అవతారంలో కనిపిస్తూ అభిమానులని ప్రేక్షకులని కట్టిపడేశారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఆమె కూడా స్టోరీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.ఈ సినిమా కోసం అద్భుతమైన టెక్నికల్ టీం పని చేస్తోంది. ఎస్. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించగా, సి. రాంప్రసాద్ డీవోపీగా వర్క్ చేస్తున్నారు. ఎడిటింగ్‌ను తమ్మిరాజు నిర్వహిస్తుండగా, ఏఎస్. ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రాసాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను,నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట బ్యానర్: 14 రీల్స్ ప్లస్ సమర్పణ: ఎం తేజస్విని నందమూరి,సంగీతం: థమన్ ఎస్‌ది రాంప్రసాద్.

## 'ఓజీ' నుండి ఉహించని సర్ప్రైజ్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులందరికీ ఒక పెద్ద సర్ప్రైజ్ వచ్చేసింది. 'ఓజీ' సినిమాలో పవన్ కళ్యాణ్ స్వయంగా పాడిన 'వాషి యో వాషి' అనే ప్రత్యేక గీతాన్ని తాజాగా చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ సర్ప్రైజ్ తో పవన్ కళ్యాణ్ అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. ఇప్పటికే 'వాషి యో వాషి' అంటూ సామజిక మాధ్యమాలు మారుమోగి పోతున్నాయి. విడుదలైన క్షణాల్లోనే శ్రోతల మన్ననలు పొందుతూ ఈ గీతం సంచలనాలు సృష్టిస్తోంది. అభిమానులు దీనిని 'మెగా విందు' అని అభివర్ణిస్తున్నారు. అలాగే, ఈ మరపురాని సర్ప్రైజ్ అందించిన 'ఓజీ' చిత్ర బృందాన్ని అభినందిస్తున్నారు సంగీత మాంత్రికుడు తమన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న 'ఓజీ' చిత్రం నుండి ఇప్పటివరకు విడుదలైన గీతాలన్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదలైన 'వాషి యో వాషి' గీతం వాటిని మించేలా, మరింత శక్తివంతంగా ఉంది. 'ఓజీ' లో పవన్ కళ్యాణ్ వింటేజ్ స్టైలిష్ ఆరాకు సరిగ్గా సరిపోయేలా ఈ గీతముంది. థమన్ అద్భుతమైన స్వరకల్పన, పవన్ కళ్యాణ్ అద్భుతమైన గాత్రం కలిసి 'వాషి యో వాషి'ని మరుపురాని గీతంగా మలిచాయి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ అభిమానులను ఇది విందు భోజనంలా ఉంది.ఈ పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రతి బీట్



అభిమానుల హార్ట్ బీట్ ని పెంచేలా ఉంది. సాహిత్యం కూడా ఆకట్టుకుంటోంది. నిజమైన బాక్సాఫీస్ 'ఓజీ' పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ను వెండితెరపై చూసేందుకు అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉంది. ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.తనని 'ఓజీ' అని ఎందుకు పిలుస్తారో 'వాషి యో వాషి' గీతంతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించారు. మరి కొద్ది రోజుల్లో బాక్సాఫీస్ దగ్గర. 'ఓజీ'. రూపంలో పవర్ స్టార్ తుఫాను చూడబోతున్నాం.




## 'ఇట్లు మీ ఎదవ ' టైటిల్ గ్లింప్స్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా లాంచ్ చేసిన సంజీవని ప్రొడక్షన్స్ 'ఇట్లు మీ ఎదవ' యూత్‌ఫుల్ టైటిల్ గ్లింప్స్ త్రినాధ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ని నిర్మిస్తున్నారు. మన తెలుగు అమ్మాయి సాహితీ అవాంచ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి 'ఇట్లు మీ ఎదవ' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్.బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ని లాంచ్ చేసి యూనిట్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు సానా మాట్లాడుతూ,ఇట్లు మీ ఎదవ గ్లింప్స్ చూశాను, చాలా బావుంది. చాలా ఫన్నీగా వుంది. ప్రతి అబ్బాయికి ఈ టైటిల్ చిన్నప్పటి నుంచి కెరీర్ లో సెటిల్ అయిన తర్వాత కూడా అలాగే వుంటుంది, అలాంటి టైటిల్ పెట్టారు అంటూ నవ్వుకున్నారు. ఇది మంచి యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్, చూడటానికి చాలా బావుంది. 'ఇట్లు మీ ఎదవ ' టీం అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకురావలని కోరుకుంటున్నాను అంటూ ఆల్ ది వెరీ బెస్ట్ చెప్పారు.ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, మధుమణి, సురభి ప్రభావతి, తాగుబోతు రమేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు పట్నాయక్ మ్యూజిక్ అందించడం విశేషం. ఇటీవల నాలుగు ఇంటర్నేషనల్ అవార్డ్స్ సాధించిన జగదీష్ చీకటి డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి ఉద్ధవ్, ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.తారాగణం: త్రినాధ్ కఠారి, సాహితీ అవాంచ, తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, నవీన్ నేని, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్, చలాకీ చంటి, జబర్దస్త్ నూకరాజు, జెమినీ సురేష్, డీడీ శ్రీనివాస్,రామజగన్,టెక్నికల్ టీం, రచన, దర్శకత్వం: త్రినాధ్ కఠారి,నిర్మాత: బళ్లారి శంకర్, బ్యానర్: సంజీవని ప్రొడక్షన్స్,డీవోపీ:త జగదీష్ చీకటి.సంగీతం: ఆర్‌పి పట్నాయక్: ఎడిటర్: ఉద్ధవ్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మల్లికార్జున్ లైన్ ప్రొడ్యూసర్: బృంధావన్ కేతిరెడ్డి, కాస్ట్యూమ్ డిజైనర్: బృందావర్ధని అవ్వారు,పీఆర్వో: తేజస్వి సజ్జా .



## 'డ్యూడ్' నుంచి సాంగ్ రిలీజ్



ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు, సాయి అభ్యాంకర్, కీర్తిశ్వరన్, మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'డ్యూడ్' నుంచి సెకండ్ గేర్ బాగుండు పో రిలీజ్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. రీసెంట్‌గా రిలీజైన ఫస్ట్ సింగిల్ బూమ్ బూమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది.ఇప్పుడు మేకర్స్ సెకండ్ గేర్ బాగుండు పో సాంగ్ ని రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథన్ తను ప్రేమించిన అమ్మాయి ఛాయిస్ ని రెస్పెక్ట్ చేస్తూ తన లవ్ ఫీలింగ్స్ ని ప్రజెంట్ చేసే ఈ సాంగ్ ని సాయి అభ్యాంకర్ హార్ట్ టచ్చింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సంజిత్, సాయి అభ్యాంకర్ వోకల్స్ అద్భుతంగా వున్నాయి. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం మనసుని హత్తుకునేలా వుంది. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్, లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్. భరత్ విక్రమన్ ఎడిటర్.ఈ దీపావళికి డ్యూడ్ కలర్‌ఫుల్, మ్యూజిక్‌తో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది. తారాగణం: ప్రదీప్ రంగనాథన్, శరత్ కుమార్, మమిత బైజు, రోహిణి మొల్లేటి, హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం.సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: కీర్తిశ్వరన్నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్సిఇఓ: చెర్రీ,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనిల్ యెర్నేనిసంగీతం: సాయి అభ్యంకర్, సినిమాటోగ్రాఫర్: నికేత్ బొమ్మి,ప్రొడక్షన్ డిజైనర్: లతా నాయుడు,కాస్ట్యూమ్ డిజైనర్: పూర్ణిమా రామస్వామి,ఎడిటర్: భరత్ విక్రమన్,తమిళ పిఆర్ఓ: సురేష్ చంద్ర, సతీష్ తెలుగు పిఆర్ఓ: వంశీశేఖర్ ,మార్కెటింగ్: ఫస్ట్ షో.

## క్రేజీ.. 'కాంతార 1' కోసం దేవా.. వరదరాజ మన్నార్

కన్నడ సినిమా నుంచి ఈ ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకంగా వస్తున్న అవైటెడ్ చిత్రమే 'కాంతార 1'. దర్శకుడు, హీరో రిషబ్ శెట్టి హీరోగా తెరకెక్కించిన ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ పాన్ ఇండియా లెవెల్లో గట్టి ఇంపాక్ట్ చూపిస్తుంది అని చాలా మంది నమ్ముతున్నారు. ఇలా ఇటీవల అనౌన్స్ చేసిన ట్రైలర్ కోసం అంతా ఓ రేంజ్ లో ఎదురు చూస్తుండగా మేకర్స్ కాంతార 1 ట్రైలర్ కోసం పాన్ ఇండియా బిగ్ స్టార్స్ ని తీసుకున్నారు. ఇలా హిందీ కోసం హృతిక్ రోషన్ తమిళ్ కోసం శివ కార్తికేయన్ లని తీసుకోగా ఇక మలయాళం, తెలుగు వెర్షన్స్ రిలీజ్ కోసం సలార్ నటులు దేవా ప్రభాస్‌ని వరదరాజ మన్నార్ పృథ్వీ రాజ్ సుకుమారన్ లు విడుదల చేస్తున్నట్టుగా క్రేజీ అనౌన్సమెంట్ చేశారు. దీనితో ఈ రెండు భాషలు ట్రైలర్స్ ని ఈ ఇద్దరు ప్రాణ స్నేహితులు విడుదల చేయనున్నారని చెప్పవచ్చు. ఇక ఈ అవైటెడ్ ప్రీక్వెల్ ఈ అక్టోబర్ 1న రిలీజ్ కాబోతుంది.




## 'సంగీత్' చిత్రం నుండి గ్లింప్స్ విడుదల

ప్రముఖ యూట్యూబర్ నిఖిల్ విజయేంద్ర సింహా పుట్టినరోజు సందర్భంగా 'సంగీత్' చిత్రం నుండి నేడు నిర్మాతలు ఓ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. 45 సెకన్ల నిడివి ఉన్న ఈ గ్లింప్స్, ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంది. 'సంగీత్' అనేది తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమా. ఈ చిత్రానికి సాద్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో ఆయన 'హంబుల్ పొలిటీషియన్ నోగ్రాజ్' అనే కల్ట్ పొలిటికల్ సెటైర్‌ను రూపొందించారు. లహరి ఫిల్మ్స్, ఆర్.బి. స్టూడియోస్ పతకాలపై నవీన్ మనోహరన్, చంద్రు మనోహరన్, స్రవంతి నవీన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సాద్‌ఖాన్ తో పాటు సిద్ధాంత్ సుందర్ రచయితగా వ్యవహరిస్తుండగా, కళ్యాణ్ నాయక్ సంగీతం సమకూరుస్తున్నారు.'సంగీత్' చిత్రం నుండి విడుదలైన పుట్టిన రోజు గ్లింప్స్, నటుడిగా నిఖిల్ విజయేంద్ర



సింహా యొక్క అనేక కోణాలను హైలైట్ చేస్తుంది. అలాగే, ప్రేక్షకులను'సంగీత్' ప్రపంచంలోకి తీసుకొని వెళ్తుంది. వైవిధ్యమైన కథాంశం, అద్భుతమైన విజువల్స్‌తో సినీ అభిమానులకు విశేషంగా ఆకట్టుకుంటున్న ఈ గ్లింప్స్ సామాజిక మాధ్యమాల్లోనూ సంచలనం సృష్టిస్తోంది. ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉంది. త్వరలో నిర్మాతలు విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 'సంగీత్' చిత్రం యువతతో పాటు, కుటుంబ ప్రేక్షకులను కూడా మెప్పించేలా ఉంటుందని నిర్మాతలు తెలిపారు. చిత్రం: సంగీత్ కథా నాయకుడు: నిఖిల్ విజయేంద్ర సింహా రచన: సాద్ ఖాన్, సిద్ధాంత్ సుందర్ దర్శకత్వం: సాద్ ఖాన్.

## బ్రాండ్ అంబాసిడర్‌గా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్



భారత్‌లో తొలిసారి జరుగబోతున్న ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్)కు గ్లోబ్ ఐకాన్ రామ్‌చరణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు జాతీయ ఆర్చరీ అసోసియేషన్(ఏఏఐ) అధికారిక ప్రకటనలో పేర్కొంది. న్యూఢిల్లీలోని యుమున స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా అక్టోబర్ 2నుంచి 12వ తేదీ వరకు అరంగేట్రం ఏపీఎల్ జరుగనుంది.ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌గా జరుగబోతున్న టోర్నీలో ఆతిథ్య భారత్‌లోని పురుష, మహిళా కాంపౌండ్, రికర్వ్ ఆర్చర్లతో పాటు వివిధ దేశాల ఆర్చర్లను ఒక చోటుకు చేర్చనుంది. దేశీయ ఆర్చరీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంతో పాటు భారత ఒలింపిక్ మూమెంట్‌ను మరింత ముందుకు తీసుకుపోయే ఉద్దేశంతో లీగ్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్నొన్నారు. లీగ్‌లో మొత్తం ఆరు ఫ్రాంచైజీల్లో 36 మంది భారత టాప్ ఆర్చర్లతో సహా 12 మంది అంతర్జాతీయ ఆర్చర్లు పోటీపడనున్నారు. లైట్ల వెలుతురులో గతంలో ఎన్నడూ లేని విధంగా డైనమిక్ ఫార్మాట్ ద్వారా ఆర్చర్లు రికర్వ్, కాంపౌండ్ విభాగాల్లో పోటీపడనున్నారు.ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ, ఆర్చరీ అనే క్రీడ. క్రమశిక్షణ, ఫోకస్, స్థితిస్థాపకతను కల్గి ఉంటుందన్న కారణంతో బంధం ఏర్పరుచుకోవడం జరిగింది. ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌లో కలిసి కొనసాగడం గర్వంగా ఉంది. భారత ఆర్చర్లకు అంతర్జాతీయ వేదిక కావడమే కాదు గ్లోబల్ స్పాట్‌లైట్‌లో మెరిసే అవకాశం కల్పిస్తుంది. భవిష్యత్ అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నాడు.జాతీయ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్ ముండా స్పందిస్తూ, దేశంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆర్చర్లకు ప్రతిభ నిరూపించుకునేందుకు ఏపీఎల్ వేదికగా ఉపయోగపడనుంది. దీనికి తోడు ఆర్చరీని మరో స్థాయిని తీసుకెళ్లేందుకు ఈ లీగ్ దోహదం చేస్తుంది. రామ్‌చరణ్ బ్రాండ్ అంబాసీడర్‌గా దేశంలోని మరింత మంది యువత ఆర్చరీ పట్ల ఆకర్షితమయ్యేందుకు ఆస్కారం ఉంటుంది అని అన్నారు.ఏఏఐ ప్రధాన కార్యదర్శి వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ,దేశంలోని మిగతా లీగ్‌ల నుంచి స్ఫూర్తి పొందుతూ ఆర్చరీ లీగ్‌ను ఏర్పాటు చేశాం. ఇందులో ప్రొఫెషనల్ స్థాయికి తగ్గట్లు లీగ్ నిర్వహిస్తాం. ఇది కేవలం లీగ్ కాదు, భారత ఒలింపిక్ స్వప్నాన్ని చేరుకునేందుకు ఒక మెట్టుగా మారనుంది. రామ్‌చరణ్ ఎంపిక ద్వారా లీగ్‌కు ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన ఆదరణ లభిస్తుందన్న నమ్మకం ఉంది అని అన్నారు.

## 'శివ' రీరిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసిన కింగ్ నాగార్జున

1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ' 'ఆఫ్టర్ శివ' గా రీడిఫైన్ చేసిన శివ గ్రేటెస్ట్ ఇండియన్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది. నాగార్జున మాట్లాడుతూ, నాన్న ఎప్పుడూ సినిమాకి తరాలకు మించి జీవించే శక్తి ఉందని నమ్మారు. శివ అలాంటి ఒక చిత్రం. నవంబర్ 14న 'శివ' పూర్తిగా కొత్త అవాతర్‌లో 4కే డాల్బీ అట్మాస్‌తో మళ్ళీ బిగ్ స్క్రీన్ పైకి తీసుకురావడం కథలను ఎప్పటికీ సజీవంగా ఉంచాలనే నాన్న కలకు నివాళి. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన కల్ట్ క్లాసిక్ 'శివ' మళ్లీ బిగ్ స్క్రీన్ అదరగొట్టడానికి సిద్ధమైంది. ఈసారి అద్భుతమైన 4కే విజువల్స్ తో పాటు, ఇప్పటి వరకు ఏ రీ రిలీజ్ సినిమాకు లేని విధంగా, డాల్బీ ఆట్మాస్ సౌండ్‌తో ప్రేక్షకులను అలరించబోతోంది. మోనో మిక్స్‌లో ఉన్న శివ సౌండ్‌ను అత్యాధునిక .. టెక్నాలజీతో రీమాస్టర్ చేసి, అడ్వాన్స్ డాల్బీ ఆట్మాస్‌లోకి మార్చారు. శివ ప్రత్యేకత అప్పుడు తన టైమ్స్ లోని సాంప్రదాయాలను ధైర్యంగా చెరిపేసిన విధానం మాత్రమే కాదు, అప్పట్లోనే చేసిన అత్యాధునిక సౌండ్ డిజైన్ లోనూ ఉంది. ఇప్పుడు రీరిలీజ్‌లో తీసుకొచ్చిన టెక్నాలజీ అప్‌గ్రేడ్స్‌తో ఈ సినిమా మరో కొత్త అనుభవాన్ని అందించబోతోంది.దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ,ఈ సారి ప్రేక్షకులు ఇంతకుముందు ఎప్పుడూ వినని విధంగా, పూర్తిగా కొత్త అనుభూతిని పొందుతారు. ఆ అనుభవాన్ని చూడటానికి ఎదురుచూస్తున్నాను.

శివ 4కే డాల్బీ ఆట్మాస్ నవంబర్ 14 నుండి థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.



21-9Pg9_21-9Pg5.qxd 9/21/2025 12:29 AM Page 1



# అమెరికా ఒత్తిడికి తలొగ్గిన ఐరోపా కూటమి

## రష్యాపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమే

### యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాండర్‌లేయన్



**బ్రస్సెల్స్, సెప్టెంబరు 20:** అమెరికా నుంచి వచ్చిన తీవ్ర ఒత్తిడి నేపథ్యంలో రష్యాపై యూరోపియన్ యూనియన్ మరోసారి కఠిన చర్యలకు సిద్ధమైంది. రష్యా ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని 19వ ఆంక్షల ప్యాకేజీని యూరోపియన్ కమిషన్ ప్రతిపాదించింది. వారం రోజుల ఆలస్యం తర్వాత ఈ ప్రతిపాదనలను సభ్య దేశాల ఆమోదం కోసం పంపినట్లు కమిషన్ ప్రధాన ప్రతినిధి పౌలా పిన్హో శుక్రవారం బ్రస్సెల్స్‌లో ధ్రువీకరించారు. ఈ కొత్త ఆంక్షలు ప్రధానంగా రష్యా బ్యాంకులు, క్రిప్టో ఆస్తులు, ఇంధన దిగుమతులను లక్ష్యంగా చేసుకున్నట్లు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం ఆమె సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. వాస్తవానికి గత శుక్రవారమే ఈ ప్యాకేజీని ప్రవేశపెట్టాల్సి ఉన్నప్పటికీ, అమెరికాతో సంప్రదింపుల కారణంగా వారం పాటు వాయిదా పడింది. రష్యా నుంచి ఇంధన దిగుమతులను పూర్తిగా నిలిపివేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా ఈయూ భావిస్తోంది. ప్రస్తుతం 2028 జనవరి 1 నాటికి రష్యా శిలాజ ఇంధనాల దిగుమతులను పూర్తిగా ఆపేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, దీన్ని మరింత ముందుకు జరపాలని యోచిస్తున్నారు. రష్యా ఆర్థిక మూలాలను దెబ్బతీయాలంటే యూరప్ దేశాలు రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తక్షణమే నిలిపివేయాలని ట్రంప్ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం యూరప్ గ్యాస్ అవసరాల్లో దాదాపు 19 శాతం టర్క్‌స్ట్రీమ్ పైప్‌లైన్, ఎల్ఎన్‌జీ దిగుమతుల ద్వారా రష్యా నుంచే వస్తోంది. కొత్త ఆంక్షలను దశలవారీగా అమలు చేసి, తమ దేశాల్లో ఇంధన ధరలు పెరగకుండా, కొరత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఈయూ అధికారులు చెబుతున్నారు. హంగేరి, స్లోవేకియా వంటి దేశాలు ఇప్పటికీ రష్యా ఇంధనంపై అధికంగా ఆధారపడి ఉండటం ఈయూకి సవాలుగా మారింది. మరోవైపు, ఈయూ ప్రతిపాదించిన ఆంక్షలపై రష్యా తీవ్రంగా స్పందించింది. బ్రస్సెల్స్, వాషింగ్టన్ నుంచి వచ్చే బెదిరింపులు తమపై ఎలాంటి ప్రభావం చూపవని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా అన్నారు. రష్యా ఇంధనాన్ని వదులుకోవాలన్న ఈయూ నిర్ణయాన్ని ఆత్మహత్యాసదృశ్యమైన విధ్వంసంగా ఆమె అభివర్ణించారు. కాగా, ఈ 19వ ప్యాకేజీని త్వరగా ఆమోదించి, మరింత కఠినతరం చేయాలని ఉక్రెయిన్ విదేశాంగ తమంత్రి ఆండ్రీ సిబిహా కోరారు.

# హెచ్‌వన్ బి వీసాల్లో అమెజాన్‌కే అధికం




**వాషింగ్టన్, సెప్టెంబరు 20:** అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న భారత ఐటీ నిపుణులకు, కంపెనీలకు ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. హెచ్1బీ వీసాలపై ఏకంగా లక్ష డాలర్ల (సుమారు రూ. 83 లక్షలు) వార్షిక ఫీజు విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం ఈఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ కొత్త నిబంధన ఆదివారంనుంచే అమల్లోకి రానుందని, ఏడాది పాటు కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌ను కొన్ని కంపెనీలు వ్యవస్థాగతంగా దుర్వినియోగం చేస్తున్నాయని, దీనివల్ల అమెరికన్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపో తున్నారని ట్రంప్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు 'రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సెర్టెన్ నాన్‌ఇమిగ్రెంట్ వర్కర్స్' పేరిట జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఐటీ కంపెనీలు వేల సంఖ్యలో విదేశీ ఉద్యోగులను నియమించుకుంటూ, అదే సమయంలో అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయని ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ నిర్ణయం వెలువడిన కొద్ది రోజుల ముందే, 2025 సంవత్సరానికి గాను హెచ్1బీ వీసాలు పొందిన కంపెనీల జాబితాను యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం, అమెజాన్ 10,044 వీసాలతో అగ్రస్థానంలో నిలవగా, భారత ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 5,505 వీసాలతో రెండో అతిపెద్ద లబ్ధిదారుగా నిలిచింది. హెచ్1బీ ఉద్యోగుల వల్ల కంపెనీలకు 36 శాతం వరకు ఖర్చు ఆదా అవుతుందని ఒక అధ్యయనాన్ని ఉటంకిస్తూ ప్రభుత్వం తెలిపింది. కొన్ని కంపెనీలు వేలల్లో వీసాలు పొందుతూ, అదే సమయంలో పదివేల మందికి పైగా స్థానిక ఉద్యోగులను తొలగించాయని తన ఉత్తర్వుల్లో తీవ్రంగా విమర్శించింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ (స్టెమ్) రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకోవడానికి అమెరికన్ కంపెనీలకు హెచ్1బీ వీసా వీలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. తాజా నిర్ణయంతో ఈ ప్రక్రియ అత్యంత ఖరీదైనదిగా మారనుంది.

# రోడ్‌షోలో బాలుడికి ప్రధాని మోడీ ప్రతినమస్కారం


## ఉత్సాహంగా కేరింతలు కొట్టిన బాలుడు



**భావ్‌నగర్, సెప్టెంబరు 20:** ప్రధాని నరేంద్ర మోడీ తనకు నమస్కారం చేసిన ఒక చిన్నారికి ప్రతినమస్కారం చేసి తన సంస్కారాన్ని చాటుకున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని భావ్‌నగర్‌లో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్రమోదీ శనివారం గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు జనం భారీ సంఖ్యలో హాజరయ్యారు. రోడ్డు పొడవునా జనం చేతులు ఊపుతూ ప్రధానికి స్వాగతం పలికారు. ప్రధాని వారికి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. ప్రధాని వాహనం తనను సమీపించగానే రోడ్డుపక్కన జనాల్లో ఉన్న ఓ బాలుడు ఆయనకు హుషారుగా నవ్వుతూ నమస్కారం చేశాడు. అది గమనించిన ప్రధాని మోదీ నవ్వుతూ ఆ బుడ్డోడికి తిరిగి నమస్కారం చేశారు. ప్రధాని వాహనం ముందుకు కదులుతుంటే ప్రధాని తలవెనుకకు తిప్పి మరీ ఆ చిన్నోడికి నమస్కరించడం కనిపించింది. ప్రధాని తిరిగి నమస్కరించడంతో ఆ బాలుడుకూడా ఉబ్బితబ్బిబ్బయ్యాడు. తనకు ప్రధాని మోదీ ప్రతినమస్కారం చేసిన విషయాన్ని ఆ బుడ్డోడు పట్టరాని సంతోషంతో తన తల్లికి చెప్పే ప్రయత్నం చేయడం వీడియోలో కనిపిస్తోంది. కానీ అతడి తల్లి మాత్రం అతడి సంతోషాన్ని గమనించలేక పోయింది. ఎందుకంటే ఆమె కూడా అప్పటికే సంతోషంగా ఎడమచేయి ఊపుతూ ప్రధానికి స్వాగతం పలుకుతోంది. కుడిచేత్తో మొబైల్ పట్టుకుని పట్టుకుని ప్రధానిని వీడియో తీస్తోంది. కింది వీడియోలో ఆ దృశ్యాలను మీరు కూడా చూడవచ్చు.

# మనకు ఒక బలహీనమైన ప్రధాని ఉన్నారు..

## హెచ్‌వన్‌బి వీసా ఫీజుల పెంపుపై రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ పై మరోసారి విమర్శలు గుప్పించారు. దేశం ఒక బలహీనమైన ప్రధానిని కలిగి ఉన్నదని విమర్శించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ లో ఒక పోస్టు పెట్టారు.'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. 2017లో కూడా హెచ్1బీ వీసా అంశాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ప్రధాని ప్రస్తావించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు. 'ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని అప్పట్లో పోస్టు పెట్టారు. తాజాగా హెచ్1బీ వీసాలకు ఒక లక్ష డాలర్‌ల (సుమారుగా రూ.88.80 లక్షలు) ఫీజు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనిపై కూడా ప్రధాని మోదీ మోనంగా ఉంటున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు. అంతేగాక 'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని పోస్టు పెట్టి, 2017లో 'ఇండియా హాజ్ ఎ వీక పీఎం' అని తాను పెట్టిన పోస్టును గుర్తుచేశారు. రాహుల్‌గాంధీతోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు మనీశ్ తివారీ, పవన్ ఖేరా తదితరులు కూడా ట్రంప్ హెచ్1బీ వీసాల జారీకి లక్ష అమెరికన్ డాలర్ల ఫీజు విధించడంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ట్రంప్ నిర్ణయంతో కోట్ల మంది భారత యువతకు నష్టం వాటిల్లనుందని చెప్పారు. అమెరికా ఒక క్రమపద్ధతిలో ఇండియాకు ఉచ్చు బిగిస్తోందని విమర్శించారు. పాకిస్థాన్‌తో కాల్పుల విమరణకు ఒప్పించామని చెప్పడం, భారత ఎగుమతులపై సుంకాలను 50 శాతానికి పెంచడం, ఇప్పుడు వీసాలపై రుసుములు విధించడం లాంటివన్నీ అమెరికా ప్లాన్డ్‌గా చేస్తోందని, దీనిపై భారత్ చడీచప్పుడు లేకుండా ఉంటోందని మండిపడ్డారు.

# 2027లో బుల్లెట్ రైలు పరుగులు


## సూరత్-బిలిమొర సెక్షన్‌లో ప్రారంభం

### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

**తముంబై, సెప్టెంబరు 20:** రైల్వే ప్రయాణికులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుభవార్త చెప్పారు. భారత్‌లో బుల్లెట్ రైలు 2027లో పరుగులు పెడుతుందని, తొలి దశలో సూరత్ -బిలిమొర సెక్షన్‌లో నడుపుతామని రైల్వే మంత్రి వెల్లడించారు. 2028నాటికి థాణె, 2029కి బాంద్రా కుర్లా సెక్షన్‌కు విస్తరిస్తామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ముంబై -అహ్మదాబాద్ బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు పనులను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం పరిశీలించారు. ఇందులో భాగంగా షిల్‌పట- ఘన్‌సోలి మధ్య 4.8 కి.మీ టన్నెల్ పనులను రైల్వే ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పరిశీలించారు. ముంబై సమీపంలోని ఘన్‌సోలి వద్ద మంత్రి మీడియాతో మాట్లాడుతూ భారతీయుల బుల్లెట్ రైలు కల త్వరలో తీరబోతున్నదన్నారు. మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని బుల్లెట్ రైళ్ల ప్రవేశపెడుతున్నట్లు అశ్వినీ వైష్ణవ్ వివరించారు. చార్జీలు సాధారణంగానే ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ముంబై- అహ్మదాబాద్ మధ్య రైలు ప్రయాణం 9 గంటలు పడుతుండగా, బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే 2.07 గం.లలో గమ్యస్థానం చేరుకోవచ్చుని రైల్వే మంత్రి తెలిపారు.ముంబై- అహ్మదాబాద్ బుల్లెట్ ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, 2027నాటికి సూరత్- బిలిమొర సెక్షన్ల మధ్య తొలివిడతలో బుల్లెట్ రైలు నడుపుతామన్నారు. ఆ తర్వాత దశల వారీగా బుల్లెట్ రైలు ప్రాజెక్టును విస్తరిస్తామని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. ఈ రైలుకు సంబంధించిన ప్రయాణికులకు రైలులోనే టికెట్ తీసుకునే సదుపాయం కల్పిస్తున్నామని రైల్వే మంత్రి చెప్పారు.

## రెండోప్రపంచ యుద్ధం కాలంనాటి బాంబు..

# రెండురోజుల కృషితో నిర్వీర్యం



**హాంగ్‌కాంగ్ సిటీ, సెప్టెంబరు 20:** హాంగ్‌కాంగ్‌లో రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబును గుర్తించారు. ఆ బాంబు సుమారు 450 కేజీల బరువు ఉన్నది. క్వారీ బేలో నిర్మాణ కార్మికులకు ఆ బాంబు దొరికింది. అయితే దాన్ని నిర్వీర్యం చేసేందుకు వేల మందిని అక్కడి నుంచి తరలించారు. రెండో ప్రపంచ యుద్ధానికి చెందిన ఆ బాంబును అమెరికా తయారు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ బాంబు సుమారు 1.5 మీటర్ల ఎత్తు ఉంటుంది. దాదాపు వెయ్యి పౌండ్ల బరువు అంటే సుమారు 450 కేజీల బరువు ఉందన్నమాట. అది రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటి బాంబు అని నిర్ధారణ జరిగినట్లు పోలీసు ఆఫీసర్ ఆండీ చాన్ టిన్ చూ తెలిపారు. బాంబును నిర్వీర్యం చేయడంలో హై రిస్క్ ఉన్నందున వేల మందిని మరో ప్రాంతానికి తరలించినట్లు ఆయన చెప్పారు. సుమారు 1900 ఇండ్ల నుంచి ఆరు వేల మందిని తరలించారు. శుక్రవారం రాత్రి బాంబు డియాక్టివేషన్ మొదలైంది. శనివారం ఉదయం 11.30 నిమిషాలవరకు కొనసాగింది. ఈ ఆపరేషన్‌లో ఎవరూ గాయపడలేదు. హాంగ్‌కాంగ్‌లో రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటి బాంబులు తరుచూ బయటపడుతూనే ఉన్నాయి. సెకండ్ వరల్డ్ వార్ సమయంలో హాంగ్ కాంగ్ సిటీని జపనీస్ దళాలు ఆక్రమించాయి. జపనీస్ మిలిటరీ, షిప్పింగ్ కోసం బేస్‌గా వాడుకున్నారు. జపనీస్ సైన్యాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశంతో అమెరికా, వాటి మిత్రదేశాలు హాంగ్‌కాంగ్‌పై బాంబులు జార విడిచాయి.

# ఢిల్లీ రోహిణిలో ఎన్‌కౌంటర్: ఇద్దరు హతం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** ఢిల్లీ పోలీసులకు, నోటోరియస్ గోగి గ్యాంగ్‌సభ్యులకు మధ్య శనివారంనాడు రోహిణిలోని బుద్ధ విహార్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ముగ్గురు ముఠా సభ్యులను పోలీసులను అదుపులోకి తీసుకున్నారు. ముఠా సభ్యులు కారులో ఆయుధాలతో వెళ్తుండగా వారిని అడ్డుకోవడంతో పోలీసు వాహనాన్ని ఢీకొట్టి పారిపోయేందుకు ప్రయత్నించారు. కారును అక్కడే వదిలేసి పోలీసులపై కాల్పులు జరపడంతో పోలీస్ టీమ్ ఎదురుకాల్పులకు దిగింది. ఈ కాల్పుల్లో ఇద్దరు ముఠా సభ్యులు గాయపడ్డారు. పట్టుబడిన గోగి గ్యాంగ్ సభ్యులను లల్లూ, ఇర్ఫాన్‌గా గుర్తించారు. ప్రస్తుతం వీరిద్దరూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, నితీష్ అనే మరో సభ్యుడు కూడా పట్టుబడ్డాడు. ఇద్దరు ముఠా సభ్యులు సమీప ప్రాంతంలోకి పారిపోగా ప్రస్తుతం వారి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వారి నుంచి అధునాతన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# యూరప్ దేశాల విమానాశ్రయాలపై సైబర్ దాడులు

## విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం



**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** యూరోపియన్ యూనియన్‌లోని పలు దేశాలలో విమానాశ్రయాలపై సైబర్ నేరగాళ్లు విమానయాన సేవ లపై దాడులు చేయడంతో ఆయా దేశాల్లో విమానాల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇదే సమయంలో అనేక దేశాల్లో విమానాల రాక పోకలను రద్దు చేశారు. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం) ఈ దాడులు జరిగినట్లు యూరోపి యన్ యూనియన్ దేశాల విమానయాన సంస్థలు చెబుతున్నాయి. ఈ దాడుల కారణంగా విమానాశ్రయాలలో చెక్ ఇన్, బోర్డింగ్ పాస్ సర్వీస్ ప్రొవైడర్లకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో విమానాశ్రయాలలో కీలక విభాగాల్లో కీలక కంప్యూటర్లు మొరాయించాయి. విమానాశ్రయాలకు వచ్చిన ప్రయాణీకులు చెక్ ఇన్ ప్రాంతంలో గంటల తరబడి వేచి వుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సైబర్ దాడుల కారణంగా లండన్‌లోని హీత్రో విమానాశ్రయంతో పాటు బ్రస్సెల్స్ విమానాశ్రయం, బెర్లిన్‌లోని బ్రాండెన్‌బర్గ్ విమానాశ్రయం సహా పలు అంతర్జాతీయ విమానాశ్రయాలలో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సైబర్ దాడుల కారణంగా విమానాశ్రయాలలో మాన్యువల్ పద్దతిలో చెక్ ఇన్ చేయాల్సిన పరిస్థి తులు ఏర్పడ్డాయి. ఈ కారణంగా ప్రయాణీకులు గంటల తరబడి విమానాశ్రయాలలో వేచి వుండాల్సి వచ్చింది. దీంతో పాటు విమానాల రాకపోకల వివరాలను విమానాశ్రయంలోనే అడిగి తెలుసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రయాణీకులను రెండు నుంచి నాలుగు గంటల ముందుగానే వి మానాశ్రయాలకు రావాలని అధికారులు ఆదేశించారు. దీంతో పాటు లండన్, బెర్లిన్ సహా పలు నగరాలలోని విమానాశ్రయాలలో అనేక విమానాల ను రద్దు చేశారు. కాగా ప్రపంచ వ్యాప్తంగా అనేక అనేక విమానయాన సంస్థలకు చెక్ ఇన్, బోర్డింగ్ పాస్ సర్వీస్ సేవలను అందించే కాలిన్స్ ఏరో స్పేస్ సంస్థ సైబర్ దాడుల విషయాన్ని ధృవీకరించింది. దీనివల్ల తమ సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపింది. సైబర్ దాడుల వల్ల ఆగిపోయిన సేవలను కొంతమేర పునరుద్దరించినా చాలా సేవలను పూర్తిస్థాయిలో తిరిగి అందించేందుకు ఒక రోజు సమయం పడుతుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## సంక్షిప్తంగా..

# 60 రోజుల్లోగా సిరియన్లు వెళ్లాలి:అమెరికా



**వాషింగ్టన్, సెప్టెంబరు 20:**అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా సిరియన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులుకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దీనికింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. తాత్కాలిక రక్షణ హోదా (టిపిఎస్) కింద వేలాది సిరియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6 వేలకుపైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ స్పష్టం చేశారు.

# జెకె ఎన్‌కౌంటర్..నలుగురిని గుర్తించిన బిఎస్ఎఫ్



**శ్రీనగర్, సెప్టెంబరు 20:** జమ్ముకశ్మీర్‌లో ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. ఉధంపూర్‌లో జరుగుతోన్న ఎన్‌కౌంటర్‌లో నలుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికలు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో ఆర్మీ, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఉదంపూర్‌లోని దుదు బసంత్‌గఢ్ పర్వత ప్రాంతాల్లో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టగా అక్కడ ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించారు. వారిని చుట్టుముట్టి ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. భద్రతా బలగాలను చూసిన ఉగ్రవాదులు కాల్పులు జరపగా ఓ ఆర్మీ జవాన్ గాయపడ్డారు. ఆయనను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఉదంపూర్‌లో చిక్కిన ఉగ్రవాదులను జైషే మహ్మద్ ముఠాకు చెందినవారిగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది.

# ఉద్యోగుల పిఎఫ్ బదలీ మరింత సులువు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** ఎంప్లాయీ ప్రావిడెంట్‌ఫండ్‌కు సంబంధించి ఇపిఎఫ్ఒ నిబంధనల్ని సులభతరం చేస్తోంది. తాజాగా పీఎఫ్ బదిలీ ప్రక్రియను కూడా సులభతరంచేసింది. కొత్త మార్పులతో ఇప్పుడు పీఎఫ్ బదిలీపై ఉద్యోగులకు మరింత నియంత్రణ, పూర్తి పారదర్శకత లభిస్తుందని చెప్పొచ్చు. పీఎఫ్ ట్రాన్స్‌ఫర్‌కు అనెక్చర్ కె అత్యంత ముఖ్యమైన డాక్యుమెంట్. ఇప్పటి వరకు ఈ డాక్యుమెంట్ కోసం పీఎఫ్ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చేది. అదే కొత్త ఆఫీసుకు పంపించాల్సి వచ్చేది. ఉద్యోగులకు పెద్దగా దీని గురించి సమాచారం కూడా ఉండేది కాదు. అప్పుడు పీఎఫ్ బదిలీ ప్రక్రియలో ఆలస్యమైనా ఏమైనా సమస్యలు వచ్చినా తెలుసుకోవడం కూడా కష్టంగా మారేది. ఇప్పుడు ఇక్కడ భారీ ఊరట లభించింది. ఈ అనెక్జర్ అనే డాక్యుమెంట్ డిజిటల్ కాపీని ఉద్యోగుల పీఎఫ్ పోర్టల్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. దీంతో ఉద్యోగులు తమ పీఎఫ్ ట్రాన్స్‌ఫర్ స్టేటస్‌ను కూడా ఎప్పుడైనా ఎక్కడినుంచైనా ట్రాక్ చేసుకోవచ్చు. ఇక్కడ పూర్తి పారదర్శకత ఉంటుందని తెలుసుకోవచ్చు. అప్పుడు ప్రాసెస్‌లో ఎక్కడ ఆలస్యం అవుతుందో తెలుసుకోవచ్చు. మీరు డౌన్‌లోడ్ చేసుకున్న డాక్యుమెంట్‌లో పీఎఫ్ బ్యాలెన్స్, ఉద్యోగ కాలం, ఇతర ఉద్యోగ వివరాలు అన్నీ సరిగ్గా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవచ్చు. ఈ పత్రాన్ని డిజిటల్ రూపంలో శాశ్వతంగా భద్రపర్చుకోవచ్చు. భవిష్యత్తులో మీకు ఈపీఎస్ బెనిఫిట్స్ లెక్కించేందుకు కూడా ఉపయోగపడుతుంది. తరచుగా ఉద్యోగాలు మారేవారికి ఈ మార్పు మేలు చేస్తుంది. పీఎఫ్ ట్రాన్స్‌ఫర్‌లో ఆలస్యం నేపథ్యంలో చాలా అకౌంట్లు ఇనాక్టివ్‌గా మారేవి. అప్పుడు డబ్బులు విత్‌డ్రా చేసుకోవడం కూడా కష్టంగా ఉండేది. ఇప్పుడు ఈ సమస్యలు అన్నింటికీ పరిష్కారం లభించిందని చెప్పొచ్చు.

# సిఎం అభ్యర్థిని ప్రకటించచకుంటే ఎన్నికల బరిలోకి రాలేం

## ఆర్జేడి చీఫ్ తేజస్వి యాదవ్

**పాట్నా, సెప్టెంబరు 20:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ఇండియా కూటమిలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చ మొదలైంది. సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా ఎన్నికల బరిలోకి దిగే ప్రసక్తే లేదని ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ముఖం లేకుండా కూటమి ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తుంది మేమేమైనా ముఖాలు లేని బీజేపీ వాళ్లమా అని తేజస్వి ప్రశ్నించారు. ఒక స్పష్టమైన నాయకత్వం లేకుండా ప్రజల ముందుకు వెళ్లలేమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రను రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొనసాగిస్తున్నారు.

# లాటరీ సొమ్ము రూ.కోటి వేదికపైనే విరాళం ఇచ్చిన మహిళ

**వర్జీనియా, సెప్టెంబరు 20:** అమెరికాలోని వర్జీనియాకు చెందిన ఓ మహిళను అదృష్టం వరించింది. లాటరీలో 1.5లక్షల డాలర్లు (రూ.1.3 కోట్లకు పైనే) గెలుచుకుంది. ఆ సొమ్ము అందుకున్న తర్వాత అదే వేదికపై ఆ మహిళ చేసిన పనికి అక్కడ ఉన్నవారంతా జేజేలు కొట్టారు. ఆమె దాతృత్వాన్ని మెచ్చుకున్నారు. లాటరీలో గెలుచుకున్న మొత్తాన్ని అక్కడికక్కడే విరాళంగా ఇచ్చేసింది. వివరాల్లోకి వెళితే వర్జీనియాకు చెందిన క్యారీ ఎడ్వర్డ్స్ కు ఇటీవల పవర్ బాల్ ప్రైజ్ తగిలింది. లక్షన్నర డాలర్లు గెలుచుకున్న ఎడ్వర్డ్స్ ఎంతో సంతోషించింది. అయితే, కేవలం అదృష్టం కలిసి వచ్చి చేతికందిన సొమ్మును తన స్వార్థం కోసం ఉపయోగించుకోవడం సబబు కాదని భావించింది. తను గెలుచుకున్న డబ్బు నలుగురికీ ఉపయోగపడాలని భావించినట్లు క్యారీ ఎడ్వర్డ్స్ తెలిపింది. దీంతో లాటరీ సొమ్ము మొత్తాన్ని మూడు ఎన్జీవోలకు సమానంగా పంచేసింది.

# గల్ఫ్‌నాటోలో ఇతర అరబ్‌దేశాలు కూడా వస్తాయ్..

## పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 :**పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య కుదిరిన పరస్పర రక్షణ ఒప్పందంలో ఇతర అరబ్ దేశాలు కూడా చేరే అవకాశం లేకపోలేదని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తెలిపారు. ఒక దేశంపై దాడి జరిగితే రెండు దేశాల మధ్య జరిగిన దాడిగా పరిగణించే పరస్పర రక్షణ ఒప్పందాన్ని పాకిస్థాన్, సౌదీ అరేబియాల మధ్య జరిగింది. ఒకరోజు పర్యటన నిమిత్తం బుధవారం సౌదీ అరేబియాను సందర్శించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఖతార్‌లో హమాస్ నాయకులపై ఇజ్రాయెల్ సైనిక దాడులు జరిపిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పరస్పర రక్షణ ఒప్పందంలో మరిన్ని అరబ్ దేశాలు భాగస్వాములయ్యే అవకాశం ఉందని కచ్చితంగా చెప్పగలనని ఆసిఫ్ చెప్పారు. పాకిస్థాన్‌కు ముప్పు ఎక్కువగా ఉన్న కారణంగా ఇస్లామిక్ దేశాల మధ్య నాటో తరహా ఏర్పాటు ఉండాలని తాను మొదటినుంచి వాదిస్తున్నట్లు ఆసిఫ్ చెప్పారు. తమ ప్రాంతాన్ని, దేశాలను సమైక్యంగా పరిరక్షించుకోవలసిన ప్రాథమిక హక్కు ముస్లిం దేశాలకు, ముఖ్యంగా ముస్లిం ప్రజలకు ఉందని ఆయన తెలిపారు. ఇతర దేశాల ప్రవేశాన్ని అడ్డుకోవడం లేక మరే ఇతర దేశంతో పాకిస్థాన్ ఈ తరహా ఒప్పందం కుదుర్చుకోరాదన్న నిబంధన ఏదీ రెండు దేశాలు చేసుకున్న ఒప్పందంలో లేదని ఆయన స్పష్టం చేశారు. ఒప్పందం కింద పాకిస్థాన్ అణ్వాస్త్రాలు కూడా సౌదీకి ఉపయోగపడతాయా అన్న ప్రశ్నకు తమకు ఉన్న సమస్త ఆయుధ సంపత్తి ఒప్పందం కింద సౌదీకి కూడా కచ్చితంగా అందుబాటులో ఉంటుందని ఆసిఫ్ వెల్లడించారు. తమ అణు స్థావరాలను తనిఖీ చేసుకోవచ్చని పాక్ మొదటి నుంచి ఆహ్వానిస్తోందని, తమ దేశం ఎన్నడూ ఏ తప్పు చేయలేదని ఆయన చెప్పారు. మీ రెండు దేశాలలో ఒక దేశంపై దాడి జరిగితే మరో దేశం స్పందిస్తుందా అన్న ప్రశ్నకు అందులో ఎటువంటి అనుమానం ఉండదని, తమలో ఎవరిపైన దాడి జరిగినా మరో దేశం స్పందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# దసరా సందర్భంగా మధ్యప్రదేశ్‌లో శూర్పణఖ దహనం




**ఇండోర్, సెప్టెంబరు 20:** దసరా పండుగను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా రావణ దహనాలు నిర్వహించే సాంప్రదాయం అనుసరిస్తుంటే మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన ఓ పురుష హక్కుల సంస్థ ఈసారి శూర్పణ దహన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించింది. భర్తలను పొట్టనపెట్టుకున్న భార్యల తీరుకు నిరసనగా ఈ కార్యక్రమం ఏర్పాటుకు నిశ్చయించినట్టు పౌరుష్ అనే సంస్థ ప్రకటించింది. ఇటీవల హనీమూన్‌లో భర్తను హత్య చేసిన యువతి సోనమ్ రఘువంశీ, భర్తను చంపి డ్రమ్ములో పాతిపెట్టిన మీరట్ యువతి ముస్కాన్‌తో పాటు పలు మహిళా నిందితుల ఫొటోలను దిష్టిబొమ్మపై పెట్టి దహనం చేస్తామని సంస్థ అధ్యక్షుడు అశోక్ దశోరా పేర్కొన్నారు. దిష్టిబొమ్మ మధ్యలో సోనమ్ సూర్యవంశీ ఫొటో పెడతాం. ఆమె ఇండోర్‌కు చెడ్డ పేరు తెచ్చింది. ఆమెతోపాటు భర్తను పొట్టన పెట్టుకున్న ముస్కాన్, నికితా సింఘానియా వంటి మొత్తం 10 మంది మహిళల ఫొటోలు బొమ్మపై ఏర్పాటు చేస్తాం. ఈ సిగ్గుమాలిన చర్యలకు సంకేతాత్మక నిరసనగా దిష్టి బొమ్మ దహానానికి ప్లాన్ చేశామని ఆయన తెలిపారు.

# బేస్‌క్యాంప్‌లు మార్చివేస్తున్న పాక్ ఉగ్రసంస్థలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** పాకిస్థాన్ ప్రేరేపిత జేషై మహమ్మద్, హిజ్‌బుల్ ముజాహిద్దిన్ ఉగ్రసంస్థలు తమ స్థావరాలను మార్చుకుంటున్నాయి. ఇన్నాళ్లూ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఆ సంస్థలు ఇప్పుడు తమ పర్మనెంట్ అడ్డాను ఖైబర్ ఫక్తున్‌క్వాకు మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సింధూర్ అనంతరం ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని భారతీయ రక్షణశాఖ వర్గాలు అనుమానిస్తున్నాయి. చాలా వ్యూహాత్మక రీతిలో ఈ ఉగ్రసంస్థలు తమ స్థావరాలను మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. భారతీయ దాడులకు పీవోకే అనువుగా ఉండడంతో ఆ సంస్థలు తమ స్థావరాలను మరో చోటుకు మారుస్తున్నాయి. ఖైబర్ ఫక్తునక్వా ప్రాంతం ఆఫ్ఘన్ బోర్డర్ సమీపంలో ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని సురక్షితంగా భావిస్తున్నాయి.

21-09pg6exHMNWJQE 10_21-09pg6exHMNWJQE.qxd 9/20/2025 11:06 PM Page 1



# దేవాదాయ శాఖ రాంబాబుకు షోకాజ్ నోటీసులు

**- విధి నిర్వహణలో అలసత్వంపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం**

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత ప్రతిష్టాత్మక విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరిగే దసరా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణలో విఫలమైనందుకు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుపై జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ వారి కార్యాలయం ద్వారా షోకాజ్ నోటీసులు జారీచేశారు. వీఎంసీకి సమీపంలోని కేశఖండన ప్రాంతంలో తెల్లని వస్త్రంతో సీలింగ్ వేయాలని.. అదేవిధంగా హోల్డింగ్ ఏరియా కంపార్ట్‌మెంట్ ఎత్తును ఆరు అడుగుల వరకు పెంచాలని గతంలో కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు ఆదేశాలిచ్చారు. అయితే మహోత్సవాలకు సంబంధించి నిరంతర పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించిన సమయంలో గతంలో ఇచ్చిన స్పష్టమైన సూచనలు పాటించడంలో ఎండోమెంట్ విభాగం డౌన్ హిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు విఫలమైనట్లు గుర్తించారు. ఇది జిల్లా పరిపాలనకు విఘాతం కలిగిస్తోందంటూ షోకాజ్‌నోటీసు జారీచేశారు. రెండు రోజుల్లోపు లిఖిత పూర్వక వివరణ సమర్పించాలని, విధి నిర్వహణలో అల సత్వానికి చర్యలు ఎందుకు తీసుకోకూడదో తెలియజేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలోపు వివరణ అందకపోతే, అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.

# త్వరలోనే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ప్రణాళిక

**- మంత్రి అచ్చెన్నాయుడు**



**విజయవాడ సెప్టెంబర్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశుసంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు బర్తీ చేశామని తెలిపారు. 2024 ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి, ఎలా రిక్రూట్ చేయాలనేది ఆర్థిక శాఖకు నివేదిక అందచేశామని, ఆదేశాలు రాగానే ఖాళీగా ఉన్నటువంటి పశువైద్య డాక్టర్ల పోస్టులకు నోటీఫేకషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు. అప్పటివరకు రాష్ట్రంలో పశువైద్యానికి ఇబ్బందులు ఎదుర్కొకూడదని ప్రత్యాహ్నాయంగా గ్రామస్థాయిలో దాదాపుగా 6137 మంది వెటర్నరీ అసిస్టెంట్స్ చే వైద్యసేవలు అందచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పశువైద్యుడు లేడనే మాట రాకుండా, పశు వైద్యానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేశామని, ప్రస్తుతానికైతే ఏ సమస్య లేకుండా చర్యలు చేపట్టామని తెలియజేశారు. పశు సంవర్ధక సహా యకులు గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో చురుగ్గా పనిచేస్తున్నారని, అందుబాటులో ఉన్న పశువైద్యుల సాంకేతిక మద్దతుతో సేవలు అందిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల 293 ఖాళీలు భర్తీ చేసేందుకు 258 పోస్టులను నిర్ధారించి ఆర్థిక శాఖకు ప్రతిపాదించడం జరిగిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 24.84 కోట్లతో ప్రతిపాదనలు సత్వరమే చేపట్టాలని ఆర్థిక శాఖకు తెలియజేశామని, ఆదేశాలు రాగానే రిక్రూట్మెంట్ చేస్తామని అన్నారు. అదేవిధంగా తిరుపతిలోని వెంకటేశ్వర పశువైద్యశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ , పీజీ, పిహెచ్డి విద్యార్థులకు అందచేసే స్టైఫండ్ చివరిసారిగా 2013 వ సంవత్సరంలో పెంచడం జరిగిందని, పది సంవత్సరాల తర్వాత కూటమి ప్రభుత్వంలోనే ఇటీవలే ఈ మూడు విద్యా ర్థులకు స్టైఫండ్ కూడా పెంచడం జరిగిం దన్నారు. ప్రస్తుతం యూజీ విద్యార్థులకు 7000 నుంచి 10,500 ,పీజీ వాళ్లకు 90 00 నుండి 13, 500, పీ హెచ్డీ వాళ్లకి 10, 000 నుండి 15,000 రూపాయలకు పెంచి వారి చదువుకి ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు.రాష్ట్రంలో కొన్ని పశువైద్యశాలలు మరమ్మత్తులకు గురయ్యాయని, కొన్ని చోట్ల ప్రైవేట్ బిల్డిం గులలో హాస్పిటల్స్ నిర్వహిస్తున్నా రన్న విషయం తన దృష్టికి వచ్చిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. ఆధునీకరణ చేయాల్సిన పశు హాస్పిటల్స్ ఎన్నో గుర్తించి, 434 పశు హాస్పిటల్స్‌కి భవనాలు అవసరమని ఇందుకు ఆర్ ఐ డీఎఫ్ కింద, నాబార్డ్ కి ప్రతిపాదనలు పంపించామని, త్వరితగతిన అనుమతులు పొంది పనులు పూర్తిచేస్తామని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండ లంలో పశువులు వింత వ్యాధితో చనిపోతు న్నాయన్న సమాచారం తెలిసిన వెంటనే అప్ర మత్తమై అధికార యంత్రాంగంతో మాట్లాడామని, 7 పశువులు చనిపోయాయన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తుల మధ్య భగవంతుని బ్రహ్మోత్సవాలు!

**- 23న అంకురార్పణ - 24నుండి అక్టోబర్ 2వరకు మాడవీధుల్లో వాహనసేవలు - తొలిరోజునే ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు**



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో నిర్వహించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో మూడురోజుల్లో సాలకట్ల ఉత్సవాల వాహనసేవలకు 23వతేదీ మంగళవారం సాయంత్రం అంకురార్పణతో శ్రీకారంపడనుంది. 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు మలయప్పస్వామి వాహనసేవలు రోజుకు రెండు వాహనాలు ఊరేగనున్నాయి.శనివారం కూడా తిరుమలలో అనేకచోట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అలంకరణలు, భక్తులకు సకల సౌకర్యాల కల్పన పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ తొమ్మిదిరోజులు అశేషసంఖ్యలో భక్తులు కూడా తిరుమలలోనే వుండి వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు.తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కావడం, దసరా సెలవులు కలసి రావడంతో పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలు ఆరంభమయ్యే తొలిరోజు 24వతేదీ బుధవారం సాయంత్రం ధ్వజారోహణంరోజునే ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు తిరుమలకు చేరుకుంటారు. ఆరోజు సాయంత్రం రాష్ట్రప్రభుత్వం తరపున వెంకన్నకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. రాత్రి పెద్దశేషవాహన సేవలో పాల్గొంటారు. బ్రహ్మోత్సవాల్లో పూర్తిగా రోజుకు 25వేల టైమ్‌స్లాట్ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా చూడటంతోబాటు సర్వదర్శనం మాత్రమే ఉంటుంది.

## వెంకన్నసేవలో విద్యాధీశతీర్థస్వామి



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** ఉడిపి పాలిమర్‌మఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి శనివారం ఉదయం తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి శిష్యులకు ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటుపేష్కార్ శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన విద్యాదీశతీర్థస్వామి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. ఆలయ డిప్యూటీ ఇఒ తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడికి విద్యుత్ ద్విచక్రవాహనం విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** దేవునిపై భక్తివిశ్వాసాలుతో ఓ దాత 1.10లక్షలు రూపాయలు విలువైన విద్యుత్ ద్విచక్రవాహనాన్ని విరాళంగా అందిఒచారు. హైదరాబాద్ బిగాస్ ఆటోప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శనివారం ఉదయం ఈ విద్యుత్ ద్విచక్రవాహనాన్ని తిరుమలకు తీసుకువచ్చి ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఏఈఓ మోహన్‌రాజుకు సంస్థ ఆర్ఎం కె.రామారావు ద్విచక్రవాహనం తాళాలను, రికార్డులను అందజేశారు.

## తిరుమల పవిత్రతకు అందరం కలసి పనిచేద్దాం

**- దేవుని సేవలు, కైంకర్యాలు, ప్రత్యేక కార్యక్రమాలు ప్రపంచానికి తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర :టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** హిందూ పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడటంలో,ప్రశాంతతను పరిరక్షించడంలో అందరూ కలసి పనిచేద్దామని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. దేవుని సేవలు,కైంకర్యాలు, ప్రత్యేకకార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేసే బాధ్యత మీడియాపై ఉందని, భక్తులకు సరైన సమాచారం అందించడంలో మీడియాపాత్ర మరింత కీలకమని ఆయన తెలిపారు. శ్రీవారి సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల ముందు శనివారం ఉదయం అన్నమయ్యభవనంలో టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, ఐటి జిఎం,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి మీడియా ప్రతినిధులతో ప్రస్తుత తరుణంలో మీడియాప్రతినిధుల పాత్ర,సహకారంపై ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. తిరుమల ఆలయం విషయాలు, భక్తులకు కల్పించే సౌకర్యాలు వంటి అంశాలపై మీడియాప్రతినిధుల నుండి ప్రయోజనరమైన సూచనలను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడటం, టిటిడి కార్యక్రమాలను ప్రోత్సహించే విషయంలో మీడియాపై ఎంతో బాధ్యత ఉందని అభిప్రాయం వెలిబుచ్చారు. తిరుమలలో ఎన్నో ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్న మీడియా ప్రతినిధులకు తిరుమలలో జరుగుతున్న అభివృద్ధిపై, భక్తులకు అందిస్తున్న విశేషసేవలపై అవగాహన ఉంటుందన్నారు.

# జిఎస్టీ తగ్గింపుపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,సెప్టెంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి:** జీఎస్టీ తగ్గింపు ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇదే రకంగా అన్ని నిత్యావసర సరుకులు ధరలు, మందుల ధరలు, విద్యా సంబంధమైన వస్తువుల ధరలు ప్రస్తుతం మార్కెట్లో ఎంత రేటు ఉన్నది తర్వాత ఎంత తగ్గనున్నది నిర్దిష్టంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం కోరింది.ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేసారు. సంగం, విజయ డెయిరీ టెట్రా ప్యాక్ పాలు లీటరుకు ఐదు రూపాయలు తగ్గించగా, హెరిటేజ్ పాలు మూడు రూపాయలు మాత్రమే తగ్గించటం హేతుబద్ధంగా కనిపించడం లేదన్నారు. రిలయన్స్ సహా కొన్ని కంపెనీలు ధరల తగ్గింపును ప్రకటించాయి. కానీ తగ్గింపును ఎంఆర్‌పిపై చూపించాయి. పండుగ సందర్భంగా ఇచ్చే డిస్కౌంట్లను పన్ను తగ్గింపుగా ప్రచారం చేసి లాభాలు పొందాలని కార్పొరేట్ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ మోసాన్ని అరికట్టాలి. కాబట్టి అన్ని కంపెనీలు తగ్గిన జీఎస్టీని పూర్తిగా ప్రజలకు చేరవేయాలని, రేట్లు తగ్గించని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ఏ వస్తువుపై ఎంత శాతం జీఎస్టీ తగ్గుతుందో చెప్పారే.. తప్ప ఏ సరుకు ధర ఎంత తగ్గుతుందో, ప్రస్తుతం మార్కెట్లో అమ్ముతున్న ధర ఈ నెల 22 తర్వాత తగ్గే ధర చెప్పలేదు. అలా చెప్పకపోతే పెద్దగా ఉపయోగం ఉండదు. ఎమ్మార్పీ రేట్ల పై తగ్గించినందువల్ల ప్రజలకు ఉపయోగం జరగదు. ఉదా: ఒక మెడిసిన్ ధర ఎంఆర్పి 100 రూపాయలు ఉంటే దానిపై 20 శాతం డిస్కౌంట్తో 80 రూపాయలకు అమ్ముతారు. జీఎస్టీ గతంలో 12 రూపాయలు ఉంటే ఇప్పుడు ఏడు రూపాయలు తగ్గుతుంది. ఆ ప్రకారం ప్రస్తుతం అదే మందు ధర 73 రూపాయిలు ఉండాలి. కానీ 100 మీద రూ.7 తగ్గిస్తే 93 రూపాయలకు అమ్మితే ధరలు పెరుగుతాయి. ప్రతి సరుకుపై ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగానే జిఎస్టి రేటు ఎంత తగ్గేది ప్రకటించాలనీ సిపిఎం డిమాండ్ చేస్తుంది.భూములు పొంది పరిశ్రమలు స్థాపించకుండా ఉన్న కంపెనీల పేర్లు ప్రకటించాలి.రాష్ట్ర ప్రభుత్వం నుండి భూములు పొంది పరిశ్రమలు పెట్టని యజమానులకు నోటీసులు ఇస్తామని నిన్న శాసనసభలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ప్రకటించడం హర్షణీయం. అయితే ఏ కంపెనీలకు నోటీసులు ఇస్తుందో నిర్దిష్టంగా పేర్లు చెప్పలేదు. రాష్ట్రంలో అతి తక్కువ ప్రాంతాలలోనే గత పది సంవత్సరాలలో భూములు తీసుకున్న వారు పరిశ్రమలు పెట్టారు. అత్యధిక చోట్ల ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.




## హింసారహిత సమాజం - పర్యావరణ పరిరక్షణ కీలకంగా విజయవాడలో దసరా సాంస్కృతిక మహోత్సవాలు

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ అభ్యుదయ సంఘాలు, సంస్థల ఆధ్వర్యాన విజయవాడలో నిర్వహిస్తున్న దసరా సాంస్కృతిక ఉత్సవాలు నూతన ఆలోచనా విధానాలకు అంకురంగా నిలిచాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రదర్శించిన కళారూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. హింసారహిత సమాజం – పర్యావరణ పరిరక్షణ అనే ఉద్దేశంతో విభిన్న అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు, యువతీయువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్దేశిత ఉద్దేశ అంశానికి అనుగుణంగా మహిళా సమస్యలు, వివక్ష, సమానత్వం, హింస, అక్రమ రవాణా, ఫోర్నోగ్రఫి, సామాజిక సమస్యలు, మాదక ద్రవ్యాలు, పర్యావరణం, మత సామరస్యం తదితర అంశాలపై కళారూపాలు ప్రదర్శితమయ్యాయి. సంప్రదాయక నృత్యరీతుల్లో నవీన ఆలోచనా దృక్పథంతో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన రూపకాలు ఆకట్టుకున్నాయి. భవిష్యత్తు సమాజం కోసంలో వర్తమానంలో యువత అనుసరించాల్సిన విధానాలను దాదాపు ప్రతి నృత్యరూపకంలోను,లఘు నాటికల్లోను కీలకంగా ప్రదర్శించారు.

# మాజీ మంత్రి పేర్ని నానితో పాటు 400 మందిపై కేసు నమోదు

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నం పట్టణంలో వైసీపీ అధ్వర్యంలో నిర్వహించిన 'ఛలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ర్యాలీకి అనుమతి నిరాకరించినప్పటికీ, ఆ పార్టీకి చెందిన నేతలు,కార్యకర్తలు ర్యాలీ చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మెడికల్ కాలేజీలో పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు,సామాన్య ప్రజలు పనులకు ఆటంకం కల్గుతుందని,శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే పోలీసులు ర్యాలీకి అనుమతి నిరాకరించారు.

కానీ,వైసిపి మాజీ మంత్రి పేర్ని నాని అధ్వర్యంలో భారీ ర్యాలీ తీయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక,వైసీపీ నేతలు పేర్ని నాని,పేర్ని కిట్టు,సింహాద్రి రమేష్‌బాబు,కైలే అనిల్‌కుమార్, ఉప్పాల రాము,దేవాబత్తుల చక్రవర్తి,దేవినేని అవినాష్‌తో పాటు సుమారు 400 మంది కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే,విధుల్లో ఉన్న పోలీసుల పనికి ఆటంకం కల్గించడంతో పాటు పోలీస్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించి, బెదిరింపులకు పాల్పడినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# 'భక్తుల ఇతోధిక సేవలకు శ్రీవారిసేవ మరింత విస్తరణ'



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల నుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసే అశేషమైన భక్తులకు విశేషమైన సేవలందించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం "శ్రీవారిసేవ"బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కంచి కామకోటిపీఠాధిపతి జయేంద్రసరస్వతిస్వామి చేతులమీదుగా ప్రారంభించారు. 25ఏళ్ల ప్రస్థానంలో తొలిసారిగా 200మందితో మొదలైన ఈ సేవ నేడు 17లక్షలమంది వరకు గత 25సంవత్సరాలలో శ్రీవారిసేవకులు తిరుమలలో అన్ని విభాగాల్లో స్వచ్ఛందంగా శ్రీవారిసేవలో పాల్గొన్నారు. ఇంతింతై వటుడింతై అనే చందంగా ఇప్పుడు స్వచ్ఛందసేవకులను మరింత సుశిక్షితుల్ని చేయాలనే తలంపుతో టిటిడి వినూత్నంగా నూతన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. దీనికోసం నిష్ణాతులు కూడా రంగంలోకి దిగుతున్నారు. తిరుమలలో శ్రీవారిసేవను మరింత విస్తృతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఐటి రంగంతో బాటు విద్య వైద్యం రంగాల్లో కూడా స్వచ్ఛంద సేవలందించడానికి శ్రీవారిసేవా పోర్టల్‌లో మార్పులు చేస్తున్నారు. శ్రీవారిసేవకులను గ్రూప్ లీడర్లుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. శ్రీవారిసేవకులకు శిక్షణనిచ్చి అత్యుత్తమ సేవ కులుగా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆదేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల ఆలోచన. మారుతున్న పరిస్థితులు, అవసరాలకు తగ్గట్లు శ్రీవారిసేవకుల నుండి సేవలందుకునేందుకు సిద్ధమవుతున్నారు. పుట్టపర్తి ప్రశాంతినిలయం ప్రేరణతో 2000 నవంబర్‌లో 200మందితో శ్రీవారిసేవ స్వచ్ఛంద కార్యక్రమం మొదలుపెట్టారు.

తొలుత 3,7,10రోజులపాటు పదిమంది, 15మంది గ్రూప్‌గా వచ్చేవారికి క్యూలైన్లు క్రమబద్ధీకరించడం,కంపార్ట్మెంట్లలో యాత్రికులకు అన్నప్రసాదాలు, మంచినీరు.

# బందరు పోర్టుకు అనుసంధానంగా రోడ్లు నిర్మాణం 127 ఎకరాలు భూసేకరణ!

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాత వార్తప్రతినిధి:** మచిలీపట్నం- విజయవాడ (ఎన్‌హెచ్65), కత్తిపూడి ఒంగోలు (ఎన్‌హెచ్216) మచిలీ పట్నంలో కలిసే ప్రాంతాన్ని పోర్టు రోడ్డుకు అనుసంధానిస్తూ కూడలి (క్రాస్ క్లోవర్ లీఫ్) నిర్మించనున్నారు. మచిలీపట్నం బైపాస్ వంతెన దగ్గర నాలుగు రింగులతో ఈ కూడలిని నిర్మిస్తారు. దీంతో పోర్టుకు వచ్చే వాహనాలు రెండు రహదారుల్లో వాహనాలతో కలిగే రద్దీ ఊసే ఉండదు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం వచ్చే ఏడాది అక్టోబరులో పూర్తయి ఓడల రాకపోకలు సైతం ఊపందుకోనున్నాయి. ఈ కూడలి త్వరగా అందుబాటులోకి వస్తే పోర్టు అభివృద్ధికి కీలక అడుగుపడినట్లవుతుంది. ఎన్‌హెచ్65, 216లను బందరు పోర్టు మార్గానికి అనుసంధానించే ప్రక్రియకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇందుకు 127 ఎకరాలు సేకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. నోటిఫికేషన్ విడుదల, భూసేకరణ ప్రక్రియ మొదలు పెట్టే అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించేందుకు జిల్లా మోర్త్ అధికారులు ఇటీవల దిల్లీ వెళ్లారు. కూడలి నిర్మాణానికి గాను మూడు గ్రామాల పరిధిలో గల దాదాపు 127 ఎకరాలను సేకరించనున్నారు. ఎస్ఎన్ గొల్లపాలెంలో అత్యధికంగా 94 ఎకరాలను, అరిసేపల్లిలో 27 ఎకరాలను, మాచవరం పరిధిలో 5 ఎకరాల భూసేకరణ జరగనుంది. అందుకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వే నంబర్లను పరిశీలించి మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ (మోర్త్)కు నివేదించారు. దీనిపై మరో 15 రోజుల్లో భూసేకరణకు 3ఏ నోటిఫికేషన్ ఇచ్చే వీలుంది. ఈ ప్రక్రియకు గాను మొత్తం రూ.600 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు ఇప్పటికే అంచనా వేశారు. 216 జాతీయ రహదారి విస్తరణ, కూడలిని నిర్మించినట్లయితే ప్రధానంగా తెలంగాణకు బందరు పోర్టు అనుసంధానం అవుతుంది. ఫలితంగా భద్రాచలం, ఖమ్మం, ఇతర ప్రాంతాల నుంచి గ్రానైట్ సులభంగా బందరు పోర్టుకు చేరుకుంటుంది. వీటితో పాటు అమరావతి ఓఆర్ఆర్‌కు సమీపం నుంచే వెళుతుండడంతో రాజధాని రాకపోకలకు సైతం అసౌకర్యం లేకుండా వీలుంటుంది.

# కెఆర్ఎంబి ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి మార్చాలి

**సంస్థ చైర్మన్ బి.పి.పాండేకు ఎపి సాగునీటి వినియోగదారుల ప్రతినిధుల వినతి**

**హైదరాబాద్,సెప్టెంబరు20,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నది జలాలు 904 టి.ఎం.సి.లు కేటాయించాలని కోరటం చాలా దారుణమని నీటి కేటాయింపుల్లో ఎలాంటి మార్పులు చేపట్టకుండా యథాతదంగా అమలు చేయాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు చైర్మన్ బి.పి. పాండేను ఆంధ్రప్రదేశ్ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని పులిచింతల ప్రాజెక్టును శనివారం ఉదయం కృష్ణానదీ యాజమాన్య బోర్డు చైర్మన్ బి.పి. పాండే సందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు చిట్టూరి సుభాష్, దేవినేని సత్యనారాయణ తదితరులు బి.పి.పాండే ను కలిసి ఆంధ్రప్రదేశ్ రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పూర్తి వివరాలతో వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని రకాల అనుమతులు ఉన్న శ్రీశైలం దిగువన ఎస్.ఆర్.బి.సి. 2 లక్షల ఎకరాలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద 15 లక్షల ఎకరాలు, ప్రకాశం బ్యారేజ్ కింద 13 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 30 లక్షల ఎకరాలకు సాగునీరు రాక బీడుబారి పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాజలాల్లో ఆంధ్రప్రదేశ్ కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం వాటా యదాతథంగా కొనసాగించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల ఉమ్మడి నిర్ణయం మేరకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లోని అమరావతిలో ఏర్పాటు చేయటానికి త్వరగా చర్యలు తీసుకోవాలని కోరారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు సాగర్ డ్యామ్ వరద జలాలను త్రాగునీటి చెరువులు నింపుకోవటానికి ప్రస్తుతం నీటి సరఫరా సంతృప్తికరంగా జరుగుతోందని, ఈ నీటి విడుదల గడువును వచ్చే నెల 20 వరకు పెంచటానికి చర్యలు తీసుకోవాలని కె.ఆర్.ఎం.బి. చైర్మన్ కోరారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన 811 టి.ఎం.సి.ల కేటాయించారు.ప్రస్తుతం కృష్ణాజలాల్లో విభజిత ఆంధ్రప్రదేశ్ కు 512 టి.ఎం.సి.లు, తెలంగాణకు 299 టి.ఎం.సి.లు ఒప్పందం చేసుకుని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్ కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం ప్రస్తుతం వాడుకుంటున్నామని తెలిపారు.


బ్రిజేష్ ట్రిబ్యునల్ వాదనల సందర్భంగా పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం క్యాచ్మెంట్ ప్రకారం కేటాయింపులు కోరడం తగదని నీటి కేటాయింపులు ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల వారిగానే కేటాయింపులు జరుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.ఎం.బి. మెంబర్ కమలకుమార్ జనగిద్ధి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాసరావు, పులిచింతల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.గుణకరరావు తదితరులు పాల్గొన్నారు. మొట్టమొదటిసారి పులిచింతల డ్యామ్ కు విచ్చేసిన నూతన కె.ఆర్.ఎం.బి. చైర్మన్ బి.పి.పాండేను సాగునీటి సంఘాల ప్రతినిధులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 7,267 టీచర్ ఉద్యోగాలు!

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతి నిధి:**ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఇఎంఆర్ఎస్).. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 7,267 టీచర్, నాన్ టీచర్ పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 19వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకోవచ్చు. మొత్తం ఖాళీల్లో ప్రిన్సిపల్ పోస్టుల సంఖ్య 225, పీజీటీ పోస్టుల సంఖ్య 1,460, హాస్టల్ వార్డెన్ (మేల్) పోస్టుల సంఖ్య346, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ (క్లర్క్) పోస్టుల సంఖ్య 228, అకౌంటెంట్ పోస్టుల సంఖ్య 61 స్టాఫ్ నర్స్ (ఫీమేల్) పోస్టుల సంఖ్య 550 టీజీటీ పోస్టుల సంఖ్య 3,962, హాస్టల్ వార్డెన్ (ఫీమేల్) పోస్టుల సంఖ్య 289, ల్యాబ్ అటెండెంట్ పోస్టుల సంఖ్య 146. ప్రిన్సిపల్ పోస్టులకు రూ.78,800 నుంచి రూ.2,09,200 వరకు.

# భారీ వర్షాల వల్ల చనిపోయిన వారి కుటుంబాలను మంత్రి మండిపల్లి పరామర్శ

**ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చెక్కు పంపిణీ**



**కడప, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త బ్యూరో** భారీ వర్షాల వల్ల రాయచోటిలో చనిపోయిన వారి కుటుంబాలను శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌లు పరామర్శించారు. రాయచోటిలో సెప్టెంబర్ 19న భారీ వర్షం కారణంగా గల్లంతైన బాలిక యామిని కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. అదే విధంగా ఎస్ఎన్ కాలనీలో మృత్యువాతపడిన ముగ్గురు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చెక్కులను మంత్రి మరియు జిల్లా కలెక్టర్ అందించారు. దీనికి అదనంగా మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్‌లు పరిశీలించారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికారిక యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని మంత్రి మండిపల్లి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి తహసీల్దార్ నరసింహాకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర సాకారం: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ, సెప్టెంబర్20, ప్రభాతవార్త: రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులు పడుతున్న కష్టాలు తెలిసిన సీఎం చంద్రబాబు వారి సంక్షేమాభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. స్వయంగా చీపురుతో ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేసి ప్రజల్లో స్ఫూర్తి




నింపారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు పిలుపు మేరకు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఐదేళ్ళ జగన్ పాలనలో ప్రజలపై చెత్త పన్ను వేసి అడ్డగోలుగా దోపిడి చేశారని, కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పర్మినెంట్ కార్మికులకు కోటి



బీమా, రూ.10లక్షలు జీవిత బీమా, 33లక్షలు ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు కార్మికుల ఆరోగ్య పరీక్షలు, ఔషదాలు అందిస్తున్నామని చెప్పారు. జగన్ హయాంలో కార్మికులకు కనీసం మాస్క్, గ్లౌజులు కూడా ఇవ్వలేదని విమర్శించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా కార్మికులకు బట్టలు, మాస్కులు, గ్లౌజులు త్వరలో అందించనున్నట్లు పేర్కొన్నారు. శాశ్విత కార్మికులతో పాటు ఒప్పంద కార్మికుల ప్రయోజనాలకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జగన్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో 87లక్షలు టన్నుల చెత్త ఎక్కడికక్కడ కొండల్లా పేరుకుపోయిందని చెత్త పన్ను వేసి ప్రజలను దోపిడి చేశారే తప్ప రోడ్లపై చెత్తను తొలగించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 80శాతం తొలగించడం జరిగిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చెత్తను నిర్దేశిత ప్రాంతాల్లోనే వేయాలని కోరారు. వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టుకు 1925 కోట్లు నిధులు ప్రభుత్వం కేటాయించిందని త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీలకు చట్టసభల్లో అవకాశం కల్పిస్తే మోడీ చరిత్రలో నిలిచిపోతారు

మంగళగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: రాహుల్ గాంధీ దూకుడుకు కళ్లెం వేసేందుకు, సంఘ పరివార్ ను ఒప్పించి, ఓబీసీలకు వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ కల్పించి చట్టసభల్లో అవకాశం కల్పిస్తే, అంబేద్కర్ లా నరేంద్ర మోడీ కూడా చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచి పోతారని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు అడుగులు పడుతున్నట్లు ఢిల్లీ నుండి విశ్వసనీయ సమాచారం తన వద్ద ఉందన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ ప్రభుత్వ నమూనాలో, దేశవ్యాప్తంగా ఓబీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలంటుంటే, జాతీయస్థాయిలో విద్య ఉద్యోగరాజకీయ రంగాలలో ఓబీసీలకు ఏకంగా 46 శాతం రిజర్వేషన్లు



అమలు జరపాలనే విప్లవాత్మక నిర్ణయం, కేంద్ర ఎన్డీఏ సర్కారు తీసుకోబోతున్నట్లు తెలుస్తుందన్నారు. బీహార్ ఎన్నికలకు ముందే ఈ అంశాన్ని వెల్లడించి, దేశవ్యాప్తంగా ప్రభావం చూపించేలా, కేంద్రం పక్కా ప్లాన్ పగడ్బందీ వ్యూహాలతో ప్రత్యర్థి పార్టీల్ని చిత్తు చేసేలా, బిజెపి నేతృత్వం లోని ఎన్డీఏ నరేంద్ర మోడీని అభినవ అంబేద్కర్ లా మార్చేలా వ్యూహరచన చేస్తుందన్నారు. బడుగుబలహీన వర్గాలుగా ఉంటూ వస్తున్న ఓబీసీ ల ఓటు బ్యాంకును, బిజెపి కంచు కోటగా మలచుకునేందుకు వ్యూహరచన చేస్తోందన్నారు. 1వ,2వ కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వాలలో జీఎస్టీ, ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, మహిళా రిజర్వేషన్లు, జమ్మూకాశ్మీర్ విభజన, సిఏఏ లాంటి వాటిని సమర్థంగా అమలు జరిపిందన్నారు. అదే విధంగా 3వ సారి ప్రభుత్వం చట్టసభలలో ప్రత్యర్థులు కోరుతున్న ఓబీసీల రిజర్వేషన్లు 42 శాతాన్ని మించి, ఓబీసీల రిజర్వేషన్లు 46 శాతం అమలు జరిపేలా, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి, ఓబీసీ మహిళలకు సబ్ కోటానిచ్చేలా, విప్లవాత్మక రాజ్యాంగబద్ధ చట్టాలను తీసుకొచ్చేందుకు ఉక్కు సంకల్పంతో ముందుకెళ్లాలని చూస్తుందన్నారు. ఓబీసీ లకు రిజర్వేషన్లివ్వాలనే నిర్ణయానికి బిజెపిలో 2019లోనే బీజం పడ్డప్పటికీ, పార్టీలో కొందరు వ్యతిరేకించడంతో అప్పట్లో ఆగిపోయిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దాన్ని అందుకొని జనంలోకి వెళ్లడంతో, కాంగ్రెస్ కోరుతున్న దానికంటే మిన్నగా ఓబీసీలకు రిజర్వేషన్లిచ్చేలా బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అడుగులు వేస్తుందన్నారు. బీహార్ ఎన్నికలకు ముందే 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి, ఈ విషయాన్ని ప్రకటించేందుకు బిజెపి సిద్ధపడుతుందన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు



నూజెండ్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త: మండలంలోని త్రిపురాపురం, నాగిరెడ్డి పల్లె, చింతలచెరువు తదితర గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు శనివారం జరిగాయి. కార్యక్రమాల్లో పాల్గొన్న చెత్త తొలగింపు, విద్యార్థులచే అవగాహన ర్యాలీలు, చెట్లు నాటడం వంటి పనులు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఉమాదేవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో సత్యనారాయణ, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ సుబ్బారామయ్య, కార్యదర్శులు రవీంద్ర, వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, హెచ్ఎం శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎల్‌డివో వెంకటరెడ్డి



నూజెండ్ల, సెప్టెంబర్20, ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలోని మీ సేవ కేంద్రాన్ని డిఎల్‌డివో యం.వెంకటరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీ సేవ ద్వారా అందిస్తున్న సేవలు వాటి రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగా మీ సేవా కేంద్రాలు పని చేయాలని చెప్పారు. ప్రజల నుంచి అధిక రుసుము వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చేనేతకు పూర్వవైభవం తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి

తాడేపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : చేనేత కార్మికులను ఆదుకునేందుకు వారి వృత్తి నైపుణ్యాలు పెంపొందించేందుకు, వారికి ఆదాయ మార్గాలు పెంచేందుకు రాష్ట్ర సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. శనివారం ఉదయం 11గంటలకు మంగళగిరి రాజీవ్ గృహకల్ప రోడ్డులోని కమ్యూనిటీ హాల్లో జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి చేనేత స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ కింద కార్మికులకు అవగాహన సదస్సులో ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ...చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర చేనేత నాయకులు గుత్తికొండ ధనుంజయరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర



ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని చేనేతకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలనే ఆశయంతో ఉన్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న 90శాతం సబ్సిడితో మగ్గాలు డాబీలు తదితర నేత వృత్తికి సంబంధించిన పరికరాలను సబ్సిడిపై 10శాతం చెల్లించి లబ్ది పొందాలని ఈ క్లస్టర్ మంచి డిజైన్లను రూపొందించేందుకు ఒక డిజైనర్ కూడా ఉంటారని కావున కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళగిరి స్మాల్ క్లస్టర్‌కు 97.540లక్షలు మంజూరు కాగా మొదటి విడతగా 33.37 లక్షల విడుదల అయ్యాయన్నారు. జిల్లా చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు సిహెచ్ సాయిప్రసాద్ క్లస్టర్ అభివృద్ధి పథకం యొక్క వివరాలను కార్మికులకు తెలియజేశారు. తితిదే ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, జిల్లా పద్మశాలి సాధికార కమిటీ అధ్యక్షులు బట్టు సదానందశాస్త్రి, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వంగర హనుమాన్, పట్టణ మాజీ అధ్యక్షులు దామర్లరాజు, ఊట్ల శ్రీమన్నారాయణ, చేనేత పారిశ్రామికవేత్త పొట్లాబత్తుని లక్ష్మణరావు, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, ఆకురాతి నాగేంద్రం, మునగాల ప్రసాద్, జిల్లా చేనేత జౌళిశాఖ అధికారులు రాజవర్ధన్, శ్రీధర్ రాఘవరావు, ఉమామహేశ్వరరావు విజయవాడ వీవర్స్ సర్వీస్ సెంటర్ అధికారి ఢిల్లీ రావు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ బేస్డ్ ట్రీ కేర్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టీవార్డ్‌షిప్ సర్వే

తాడేపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : కేఎల్ యూనివర్సిటీ స్మార్ట్ విలేజ్ రివల్యూషన్ కార్యక్రమంలో భాగంగా పెనుమాక గ్రామంలో కమ్యూనిటీ బేస్డ్ ట్రీ కేర్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టీవార్డ్‌షిప్ సర్వే నిర్వహించింది. కార్యక్రమంలో గ్రామప్రజలు, అంగన్‌వాడీ టీచర్లు మరియు కేఎల్ యూనివర్సిటీ





విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా చెట్ల ప్రాదాన్యం, పర్యావరణ పరిరక్షణ, చెట్లను దత్తత తీసుకోవడం, వాటి సంరక్షణపై అవగాహన కల్పించబడింది. చెట్లు ఇంటి బయట లేదా సామాజిక ప్రదేశాల్లో నాటడం వల్ల పర్యావరణం రక్షించబడుతుందనే విషయంపై గ్రామస్థులకు వివరణ ఇచ్చారు. గ్రామస్థులు ముందుకు వచ్చి నూతనంగా నాటిన చెట్లను దత్తత తీసుకొని వాటికి నీరు పోయడం, అవసరమైనప్పుడు మందులు పిచికారీ చేయడం, చెట్లను జంతువుల నుండి కాపాడడం వంటి చర్యలకు కట్టుబడి ఉన్నారని తెలిపారు. కెఎల్‌యు విద్యార్థులు, గ్రామస్థులు, అంగన్వాడీ టీచర్లు కలసి చెట్లను నాటి, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాధాన్యం గురించి గ్రామస్థులకు సందేశం అందించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులు, గ్రామ ప్రజలు కలసికట్టుగా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలనే స్ఫూర్తిని కలిగించగలిగింది.

# కమీషనర్ ఆదేశాల మేరకు హోటళ్లు, ఆహార కేంద్రాలపై ఆకస్మిక తనిఖీ

మంగళగిరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఆహార కేంద్రాలు, హోటళ్లు, రెస్టారెంట్లు పై కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారుల బృందం శనివారం మంగళగిరి పట్టణంలో ఆకస్మిక ఆహార తనిఖీలు నిర్వహించారు. పలు ఆహార కేంద్రాల్లో పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలు సరిగా పాటించడం లేదని కమీషనర్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన తనిఖీలలో కొన్ని హోటళ్లలో పరిశుభ్రత లేకపోవడం, నాణ్యతలేని ఆహార పదార్థాలు ఉపయోగించడం, వంటశాలల్లో సరైన పారిశుద్ధ్య చర్యలు పాటించకపోవడం వంటి లోపాలను అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమేనన్నారు. ప్రజల ఆరోగ్యంతో రాజీ పడటానికి వీలు లేదనీ, ఆహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా పరిశుభ్రత, నాణ్యత, పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలన్నారు. ఆహారం నిల్వ చేసే విధానం, వంటశాలల శుభ్రత, వినియోగించే ముడి పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ,





లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడంతో పాటు, అవసరమైతే లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పౌరులు కూడా ఎక్కడైనా అపరిశుభ్రమైన పరిస్థితులు గమనించినట్లయితే కార్పొరేషన్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. తనిఖీల్లో కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్స్ కళాశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెమినార్

తాడేపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంవలో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలి జన్స్ సెమినార్ నిర్వహించారు. సెమినార్‌లో విట్ (ఏపి) లో ప్రొఫెసర్ బి.రంజిత్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో మొత్తం ఏఐ తోనే ఉంటుందని వాటి గురించి అందరూ తెలుసుకొని, నేర్చుకోవాలని సూచించారు కళాశాల చైర్మన్ చందు రామారావు, సెక్రటరీ చందు విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, చందు సరోజిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## వీరాంజనేయుని దర్శించుకున్న ఇన్‌కం ట్యాక్సు డైరెక్టర్



పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న అతి మహిమాన్వితమై విరాజిల్లుతోన్న శ్రీ వీరాంజనేయస్వామివారిని శనివారం నాలుగు రాష్ట్రాలకు చెందిన ఇన్‌కం ట్యాక్సు డైరెక్టర్ జనరల్ ఆనంద్ రాజేశ్వర్ బైవార్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ వీరాంజనేయస్వామివారికి అష్టోత్తర సహస్రనామార్చన నిర్వహించారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ డైరెక్టర్ జనరల్‌కు స్వామివారి ప్రతిమను, ప్రసాదాలను, శేషవస్త్రాన్ని అందజేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోని ఇతర ఆలయాలను కూడా దర్శించుకున్నారు.

## ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు కూటమి ధ్యేయం



పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇంటింటికి తాగునీటి కుళాయిని అందించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో జెజెఎం గ్రాంటు రూ.90లక్షల అంచనా విలువతో ఏర్పాటు చేసే పథకానికి శనివారం ఎమ్మెల్యే నరేంద్రకుమార్ శంఖుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తూ ముందుకు దూసుకుపోతుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు మంచినీటి కోసం ఎన్నో వ్యయప్రయాసలు పడుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇంటింటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు కావడం వల్ల రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధిలోకి తీసుకెళ్ళాలో ఆ విధంగా ఆలోచనలు చేస్తూ అభివృద్ధిలో నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఇన్‌చార్జి ఎంపిడిఓ మల్లికార్జునరావు, కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ రమేష్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, నాయకులు బొప్పన బాపనయ్య, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, పూల సుబ్రహ్మణ్యం, బండారుపల్లి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు. రూరల్ ఎస్సై గండు కిరణ్‌బాబు బందోబస్తు నిర్వహించారు.

## వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో విజ్ఞాన్‌కు చోటు



పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఆరుగురు అధ్యాపకులు వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో చోట సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కె.చంద్రశేఖర్, ఫార్మసీ డిపార్టుమెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్డ్స్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జోత్స్నాదేవి బోడపాటి, కెమికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి.సుబ్బయ్య, హైదరాబాద్‌లోని ఆఫ్ క్యాంపస్ మెకానికల్ విభాగానికి చెందిన డాక్టర్ ఎండీరహమాన్‌లు వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో నిలిచారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు ఆగస్టు 2025సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్ట్‌ల డేటాను తీసుకోవడంతోపాటు స్టాండర్స్ సైన్స్ మేట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44సైంటిఫిక్ ఫీల్డ్స్, 174సబ్ ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకొని ఈ ఫలితాలను వెల్లడించారని తెలిపారు. అందులో భాగంగా రీసెర్చ్ వర్క్, రీసెర్చ్ పబ్లికేషన్స్, హెచ్ ఇండెక్స్, సైటేషన్స్, రీసెంట్ పబ్లికేషన్స్, ఇతరత్రా పబ్లికేషన్స్‌లలో ఈ ఆరుగురు అధ్యాపకులు ప్రచురించిన పేపర్లన్నింటిని కూడా పరిగణలోనికి తీసుకొని వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో గుర్తించారని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆరుగురు ప్రొఫెసర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుదాం: ఎమ్మెల్యే నరేంద్రకుమార్



పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: పట్టణాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుదామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలోనే మన రాష్ట్రాన్ని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి నెల మూడు శనివారం వివిధ థీమ్లతో ముందుకు సాగుతున్నారన్నారు. ప్రకృతి పచ్చదనంపై అడుగు కార్యక్రమంలో భాగంగా సిద్ధి వినాయకనగర్‌లో ప్రధాన సమస్య అయిన డ్రెయిన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. రూ.16లక్షల నిధులతో నిర్మాణం చేసే ఈ డ్రెయినీ ఈ ప్రాంత వాసులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. అదేవిధంగా 31వ వార్డు, తెలగపాలెంలో రూ.8.40లక్షల నిధులతో డ్రెయిన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. రానున్న కాలంలో పట్టణంలో అవసరమైన మేర రోడ్లు, కాలువల నిర్మాణాలు చేపట్టేందుకు కూడా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు, డిఈ వెంకయ్య, తోట ప్రసాద్, ఆకుల సాంబశివరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, గోవాడ వెంకటకృష్ణారావు, తానికొండ దుర్గయ్య, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, కత్తుల రవికిరణ్, గురుబాలు, తానికొండ సాయి, బండారుపల్లి శ్రీనివాసరావు, షేక్ సుల్తాన్, కొండిబోయిన బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ బందోబస్తు నిర్వహించారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్కాగా నిర్వహించాలి

పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేయడంలో బిఎల్వోలదే కీలక పాత్రయని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం బిఎల్వోలతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026కు సంబంధించి 2002లో జరిగిన ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎన్నికల ఆపరేట్లు సయ్యద్ లాల్, షేక్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణపురిలో పచ్చదనాన్ని నింపుదాం: బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్



పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణంలో పచ్చదనాన్ని నింపుదామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 4,5వార్డుల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫైజుల్లాఖాన్(పండు), రియాజ్, రఫీ, సుబాని, బాష, సచివాలయాల సిబ్బంది, మునిసిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి



పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని వాసవిక్లబ్ జోన్ ఛైర్మన్ ఆకి కిషోర్ పిలుపునిచ్చారు. వాసవిక్లబ్ జోన్ ఛైర్మన్ అధికార పర్యటన సందర్భంగా స్థానిక నేతాజీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు తదితర సామాగ్రి పంపిణీ జరిగింది. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు, ఉపాధ్యాయులు జోన్ ఛైర్మన్ కిషోర్‌ను ఘనంగా సత్కరించారు. అధ్యక్షుడు కొత్తూరి వంశీకృష్ణ, కార్యదర్శి పల్లపోతు గణేష్‌కుమార్, కోశాధికారి పోలిశెట్టి విజయకుమార్, శివ, తుమ్మలపెంట భావనారాయణ, కొత్తూరి శ్రీనివాస్, అవ్వారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## నెహ్రూపై చంద్రబాబు వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి

-కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్

పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: ఆధునిక భారత నిర్మాత, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను ఫ్యూడల్ అంటూ చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెహ్రూను ఫ్యూడల్‌గా అభివర్ణించడాన్ని తప్పు పట్టారు. చంద్రబాబునాయుడు చరిత్రకు వక్రబాష్యం పలికి నెహ్రూపై నిందనలు మోపి సానుభూతి రాజకీయం చేసే నాయకుల వరుసలో చేరారని విమర్శించారు. సమావేశంలో పలువురు నాయకులున్నారు.



## ప్రజారోగ్య సిబ్బంది సమాజానికి వెన్నెముక



పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: ప్రజారోగ్య సిబ్బంది సమాజానికి వెన్నెముక వంటి వారని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సఫాయి మిత్ర సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి పిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ ప్రజారోగ్య సిబ్బంది నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్నప్పటికీ కొంత సమయాన్ని తమ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలకు కేటాయించాలన్నారు. మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, డిఈ వెంకయ్య, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, పట్టణ సర్వేయర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



పొన్నూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త: వృక్షో రక్షతి రక్షిత: అన్న ఆర్యోక్తిని అనుసరించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, వాటిని పెంచాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సిద్ధి వినాయకనగర్‌లో గో గ్రీన్-ప్రకృతి పచ్చదనంపై అడుగు కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సిద్ధివినాయకనగర్‌లో ఇరిగేషన్ కాలువ కట్టపై మొక్కలు నాటారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, డిఈ వెంకయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




### శాప్ ఫుట్‌బాల్ టోర్నీలో
# సెమీఫైనల్‌కు భారత్
### భూటాన్‌పై 1-0తో గెలుపు

**న్యూఢిల్లీ:** భూటాన్‌పై విజయంతో భారత్ శాప్ అండర్ 17 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకుంది. కొలంబోలోని రేస్‌కోర్స్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన తమ రెండవ గ్రూప్ బి మ్యాచ్‌లో భూటాన్‌ను 1-0 తేడాతో ఓడించింది. ఈ విజయంతో, రెండు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో ఉన్న భారత్ పురుషుల జట్టు ఛాంపియన్‌షిప్-2025 సెమీ ఫైనల్లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. రెండవ అర్ధభాగంలో సూపర్‌సబ్ రహాన్ అహ్మద్, 57వ నిమిషంలో మ్యాచ్ యొక్క ఏకైక గోల్ చేసి, భారత్‌కు విజయాన్ని అందించడంలో కీలకంగా వ్యవహరించాడు. అంచనాల కంటే మించి భూటాన్ దృఢంగా ఉండటంతో ఊహించిన దానికంటే బ్లూ కోల్ట్స్ గట్టి సవాలును ఎదుర్కొంది. తొలి అర్ధభాగంలో భారత్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. కానీ భూటాన్ జట్టు ధీటుగా ఎదుర్కొంది.



27వ నిమిషంలో కామ్గోహావో డౌంగెల్ అద్భుతమైన వాంగ్ఖెరక్పామ్ గుస్లీబా క్రాస్ నుండి హెడర్ ద్వారా గోల్ యత్నం చేసినా అది సాధ్యం కాలేదు. కెప్టెన్ డెన్నీ సింగ్ వాంగ్‌ఖేమ్ 37వ నిమిషంలో శక్తివంతమైన క్రాస్‌ను తిప్పాడు. చివరికి 58వ నిమిషంలో ఆట మలుపు తిరిగింది. రహాన్ అహ్మద్ అప్రమత్తంగా వ్యవహరించి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. అంతేకాకుండా రహాన్ భూటాన్‌కు నిరంతరం ముప్పుగా నిలిచి భూటన్‌ను కట్టడి చేయడంతో భారత్ విజయం సాధించింది. తదుపరి మ్యాచ్‌లో భారత్ ఈ నెల 22, సోమవారం పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ ఆటలో గెలిచిన జట్టు గ్రూప్ బి లో అగ్రస్థానంలో ఉంటుంది.

### వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో
# ఖాళీ చేతులతో అథ్లెట్లు
### పతకం లేకుండా ముగిసిన భారత్ ప్రచారం

**న్యూఢిల్లీ:** ప్రపంచ అథ్లెటిక్స్ కప్ షిప్-2025లో భారత్ అథ్లెట్లు నిరాశపరిచారు. ఒక్క పతకం కూడా సాధించలేక ఖాళీ చేతులతో తిరిగి వచ్చారు. టోక్యోలో చివరి రోజు శనివారం జరిగిన పురుషుల 20 కి.మీ రేస్‌వాక్‌లో సెర్విన్ సెబాస్టియన్ 31వ స్థానంలో నిలిచాడు. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం ప్రచారం శనివారం ముగిసింది.




గ్లోబల్ ఈవెంట్‌లో పోటీలో ఉన్న చివరి భారతీయుడు సెర్విన్, రేసును 1:23.03 సెకన్లలో ముగించాడు. ఈ ఏడాది మే లో అతని వ్యక్తిగత మరియు సీజన్ అత్యుత్తమ సమయం 1:21.14 సెకన్ల కంటే ఇది దాదాపు రెండు సెకన్లు తక్కువ. కాగా మూడు ఎడిషన్లలో భారత ట్రాక్ మరియు ఫీల్డ్ స్టార్లు ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ల నుండి ఖాళీ చేతులతో తిరిగి రావడం ఇదే మొదటిసారి. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున పతకం సాధిస్తాడని ఆశించిన నీరజ్ చోప్రా పురుషుల జావెలిన్ త్రో ఫైనల్‌లో నిరాశపరిచి 8వ స్థానంలో నిలిచాడు. అలాగే ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ అర్షద్ నదీమ్ పోడియం వెలుపలే నిష్క్రమించాడు. సచిన్ యాదవ్ జావెలిన్ త్రో ఫైనల్‌లో 86.27 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ దూరంతో నాల్గవ స్థానంలో నిలిచాడు. పురుషుల హైజంప్‌లో సర్వేష్ కుషారే 6వ స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో అతను 2.28 మీటర్ల ఎత్తుతో వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనను కూడా నమోదు చేశాడు. మహిళల 800 మీటర్ల పరుగులో పూజా కూడా 2:01.03 సెకన్లలో పూర్తి చేయడంతో భారత్ తరపున ఒక్క పతకాన్ని కూడా సాధించలేకపోయారు.

## నేడు రెండో
# పోరు
### రిఫరీగా మళ్లీ పైక్రాఫ్ట్
### భారత్, పాక్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** 2025 ఆసియా కప్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ ఈ నెల 21న మరోసారి తలపడనున్నాయి. గ్రూప్ ఎ నుంచి సూపర్ 4 దశకు అర్హత సాధించిన భారత్, పాకిస్తాన్ హై ఓల్టేజ్ మ్యాచ్‌లో మరోసారి ఢీ కొట్టనున్నాయి. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారత్ విజయం సాధించగా, పాకిస్తాన్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో గెలిచి, గ్రూప్ దశలో ఆడిన ఒక మ్యాచ్‌లో భారత్‌తో ఓడిపోయింది. దీంతో ఈ మ్యాచ్‌లో పుంజుకోవాలని పాక్ చూస్తుండగా, మరో విజయంతో ఫైనల్ వైపు తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని భారత్ చూస్తోంది. ఈ నేపథ్యంలో భారత్, పాక్ మధ్య జరిగే ఈ సూపర్ ఫోర్ మ్యాచ్ ఫస్ట్ మ్యాచ్ కంటే మరింత ఉత్కంఠంగా ఉండనుంది. కాగా ఈసారి పాక్‌కు భారీ పంచ్ పడింది. ఈ టోర్నీలో భారత్ తో గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో చోటు చేసుకున్న షేక్ హ్యాండ్ వివాదంలో పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. టాస్ సమయంలోను, మ్యాచ్ అయిపోయాక భారత్ ఆటగాళ్లు పాక్ ప్లేయర్లకు షేక్ హాండ్ ఇవ్వలేదు. దీన్ని అవమానంగా భావించిన పిసిబి భారత్ ఆటగాళ్లను ఏమీ చేయలేక, మ్యాచ్ రిఫరీ పైక్రాఫ్ట్‌పై పడింది. భారత్ ఆటగాళ్ల పట్ల పక్షపాతంగా రిఫరీ వ్యవహరించి, క్రీడా స్పూర్తికి విరుద్ధంగా ప్రవర్తించాడని ఆరోపించింది. ఈ విషయాన్ని హైలెట్ చేస్తూ రిఫరీ పైక్రాఫ్ట్‌ను ఆసియా కప్ నుండి తొలగించాలని డిమాండ్ చేసింది. లేకుంటే యూఏఈతో మ్యాచ్ ఆడబోమని, టోర్నీని బాయ్‌కాట్ చేస్తామని బెదిరిస్తూ ఐసీసీకి లేఖ రాసింది. దీంతో ఆసియా కప్ టోర్నీని బాయ్‌కాట్ చేయాలనుకుంటే భారీ మొత్తంలో ఫెనాల్టీగా నగదు చెల్లించాలని వార్నింగ్ పాక్‌కువార్నింగ్ ఇచ్చింది. అంతేకాకుండా భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌కు మళ్లీ పైక్రాఫ్ట్‌నే రిఫరీగా నియమిస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుని పాక్‌కు గట్టి షాక్ ఇచ్చింది.

### ఒమన్‌పై గెలిచినా బౌలింగ్‌లో
# టీమిండియా ఫెయిల్
### ఆసియా కప్‌లో ముగిసిన గ్రూప్ దశ

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025లో టీమిండియా గ్రూప్ దశను విజయంతో ముగించింది. ఒమన్‌తో జరిగిన చివరి నామమాత్రపు మ్యాచ్‌లో టీమిండియా 21 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ సూపర్ 4 దశకు చేరుకున్నాయి. ఒమన్ పై విజయంతో గ్రూప్ ఎ లో మొదటి స్థానంలో భారత్, పాకిస్తాన్ రెండవ స్థానంలో నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిచింది కానీ, ఇది టీమిండియా స్థాయి విజయం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బౌలింగ్‌లో టీమిండియా దారుణంగా విఫలం అయిందనే అపవాదు క్రికెట్ వర్గాల నుంచి వస్తున్నాయి. అందుకు కారణం టీమిండియా బౌలింగ్ ఎటాక్‌ను పసికూన ఒమన్ టీమిండియాను ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొని కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 167 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు వరుణ్ చక్రవర్తికి రెస్ట్ ఇచ్చారు. అయినా కూడా హార్థిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, శివమ్ దూబేతో కూడిన మంచి బౌలింగ్ లైనప్ ఉందని అంతా అనుకున్నారు. కానీ 188 పరుగుల టార్గెట్‌ను ఒమన్ ముందు ఉంచిన టీమిండియా ప్లేయర్లు పవర్ ప్లేలో ఒక్క వికెట్ కూడా తీయ్యలేకపోవడం వారి ప్రదర్శనకు అద్దం పడుతోంది. మొత్తం 20 ఓవర్లలో కేవలం 4 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగారు. ఒమన్ టాపార్డర్ బ్యాటర్లు చాలా అద్భుతంగా ఆడారు. అందులో ఎలాంటి డౌట్ లేదు. కానీ, టీ20లో వరల్డ్ ఛాంపియన్‌గా ఉన్న జట్టు ఓ ఇద్దరు బౌలర్లు బుమ్రా, వరుణ్ చక్రవర్తికి రెస్ట్ ఇస్తే బౌలింగ్ ఇంత వీక్‌గా మారుతుందా అనే డౌట్ ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. మొత్తంగా 8 మంది బౌలర్లను కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రయోగించాడు. కానీ, వారిలో కేవలం టాప్ 4 మాత్రమే ఒక్కో వికెట్ తీసుకున్నారు. ఆరుగురు




బౌలర్లు 8కి పైగా ఎకానమీ నమోదు చేశారు. ఇది ఒక ఛాంపియన్ టీమ్ బౌలింగ్ ఎటాక్ లాగా అయితే అనిపించలేదని ప్రతి భారతీయ క్రికెట్ అభిమానే కాకుండా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సభ్యులు సైతం ఫీల్ అవుతున్నాడు. ఒమన్ లాంటి టీమ్ మనపై 4 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేస్తే, పెద్ద టీమ్స్ ఎలా ఆడతాయంటూ ప్రశ్నలు వస్తున్నాయి.

### చైనా మాస్టర్స్ ఫైనల్‌కు
# సాత్విక్-చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** చైనా మాస్టర్స్-2025లో భారత్ పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ ఫైనల్‌కు చేరుకున్నారు. శనివారం జరిగిన మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ 21-17, 21-14 తేడాతో ఆరోన్ చియా-సోహ్ వూయ్ యిక్‌లను ఓడించింది. కాగా హాంకాంగ్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరుకున్న తర్వాత, ఈ భారత్ జోడీ 41 నిమిషాల సెమీఫైనల్ పోరులో మలేషియా ద్వయాన్ని ఓడించి బిడబ్ల్యూఎఫ్ టూర్‌లో వరుసగా ఫైనల్‌కు చేరుకుంది. రాంకిరెడ్డి మరియు శెట్టి చివరిసారిగా ఈ టూర్‌లో వరుసగా ఫైనల్స్‌కు చేరారు. జనవరి 2024లో ఈ షట్లర్లు మలేషియా ఓపెన్, ఇండియా ఓపెన్‌లలో రన్నరప్‌గా నిలిచారు. మలేషియన్లను 21-12, 21-19 తేడాతో ఓడించి ప్రపంచ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించిన తర్వాత, చియాసోహ్‌పై భారత జట్టుకు ఇది ఒక నెల వ్యవధిలో రెండో విజయం. భారత జట్టు తమ రెండవ కాంస్య పతకంతో వరల్డ్స్‌లో తమ ప్రచారాన్ని ముగించింది.

### గోల్డ్‌కార్డు వీసాల జారీకి
# ట్రంప్ ఉత్తర్వులు
### పదిలక్షల డాలర్లు చెల్లిస్తే వీసా మంజూరు

**న్యూయార్క్, సెప్టెంబరు 20:** గోల్డ్ కార్డు వీసాలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంకతం చేశారు. సంపన్న విదేశీయులు అమెరికాలోకి ప్రవేశించేందుకు గోల్డ్ కార్డు స్కీమ్ బాగా పనిచేసే అవకాశాలు ఉన్నాయి. ఇదొకరకంగా అమెరికాకు కలిసి రానున్నది. గోల్డ్ కార్డు ప్రోగ్రామ్ కింద అమెరికా వీసా కోరుకునే వ్యక్తి సుమారు పది లక్షల డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది, లేదా ఏదైనా సంస్థ నుంచి రావానుకుంటే 20 లక్షల డాలర్లు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. గోల్డ్ కార్డు కోసం డబ్బులు చెల్లిస్తే, ఆ కస్టమర్ల వీసా వేగంగా యాక్సిస్‌కు వస్తుంది. దేశంలో గ్రీన్‌కార్డు పొందేందుకు కూడా మార్గం సుగమం అవుతుంది. గోల్డ్ కార్డు అద్భుతమైందని ట్రంప్ అన్నారు. గిఫ్ట్ డబ్బును తీసుకుని, పన్నులను తగ్గించనున్నట్లు చెప్పారు. దీంతో రుణభారం కూడా తగ్గుతుందన్నారు. గోల్డ్ కార్డు ద్వారా వందల బిలియన్ల డాలర్లు సొమ్ము వస్తుందని, దీని వల్ల కొన్ని కంపెనీలు తమ ఉద్యోగులను సురక్షితంగా ఉంచుకుంటుందన్నారు. ఈ కార్డు కింద దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థి నాన్‌రిఫండబుల్ ఫీజు




చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుడి ప్రాసెసింగ్ ఫీజు అందిన తర్వాత వీసా జారి గురించి పనులు ప్రారంభిస్తారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఒకవేళ ఆ అభ్యర్థికి అప్రూవ్ అయితే, ఆ వ్యక్తి పది లక్షల డాలర్లు గిఫ్ట్ ఇవ్వాల్సి ఉంటుంది. గోల్డ్ కార్డు కోసం వచ్చే నిధులన్నీ ట్రెజరీలో జమా చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆ డబ్బును అమెరికా వాణిజ్య పరిశ్రమ అభివృద్ధికి వినియోగించనున్నారు. అమెరికా సమాజానికి ఉపయోగపడే హై వాల్యూ కస్టమర్స్‌కు గోల్డ్ కార్డు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టగానే, గోల్డ్ కార్డుల గురించి ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సంపన్న ఇన్వెస్టర్లు, వ్యాపారవేత్తలను ఆకర్షించేందుకు ఈ స్కీమ్‌ను రూపొందించినట్లు వైట్‌హౌజ్ తెలిపింది. గోల్డ్ కార్డులతో వచ్చే ఆదాయంతో ఇమ్మిగ్రెంట్లకు అవసరమైనఏర్పాట్లు చేయనున్నారు.

## ట్రంప్ వీసా రుసుం పెంపుతో
# ఉద్యోగులంతా వెనక్కి!

**న్యూయార్క్, సెప్టెంబరు 20:** హెచ్1బీ వీసా విషయంలో ట్రంప్ తాజా నిర్ణయంతో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. మైక్రోసాఫ్ట్ , మెటా వంటి ప్రధాన ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు కీలక అడ్వైజరీ జారీ చేశాయి. హెచ్1బి వీసాదారులందరూ కనీసం 14 రోజుల పాటూ అమెరికాను విడిచి వెళ్లొద్దని సూచించాయి. ప్రస్తుతం అమెరికా వెలుపల ఉన్న ఉద్యోగులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు రావాలని ఆదేశించాయి. అమెరికాలో తమ భవిష్యత్తు కోసం విదేశీ ఉద్యోగులు ఈ ఆదేశాలను పాటించాలని కోరాయి. ఈ మేరకు ఉద్యోగులకు ఆయా సంస్థలు అంతర్గత మెయిల్స్ పంపినట్లు తెలిసింది. హెచ్1బీ, హెచ్4 వీసాదారులు 24 గంటల్లోపు అంటే ఈనెల 21 లోపు ఆలస్యం చేయకుండా అమెరికాకు తిరిగి వచ్చేయాలని మెటా, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఆదేశించాయి. అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచుతూ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ నిర్ణయంతో అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపులకు కంపెనీలు సిద్ధంగా లేనట్లయితే వర్క్ వీసాపై వెళ్లేవారు

### దిగ్గజ కంపెనీల నుంచి మెయిల్స్ జారీ




ఇంటి ముఖం పట్టాల్సిందే. దీని ప్రభావం భారతీయ వృత్తి నిపుణులు, నైపుణ్యం కలిగిన చైనా కార్మికులపై ఆధారపడే టెక్ రంగంపై అధికంగా ఉండనుంది. అగ్రరాజ్యంలో మాస్టర్స్ ప్రోగ్రామ్ చేయాలనుకునే భారతీయుల ఆశలు ఆవిరయ్యే ప్రమాదం ఉన్నది. అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు టెక్ కంపెనీలకు ట్రంప్ నిర్ణయం పెద్ద దెబ్బే అని చెప్పాలి. ఎందుకంటే భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్ 1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. ఇపుడు ఈ కంపెనీలపైనా ఈ ప్రభావం ఎక్కువ ఉంటుందని అంచనావేస్తున్నాయి.

## భారత్ రుణ రేటింగ్‌ను 'ట్రిపుల్ బి ప్లస్'కు పెంచిన జపాన్ రేటింగ్ సంస్థ!



**న్యూఢిల్లీ,** సెప్టెంబరు 20: భారత దీర్ఘకాలిక సావరిన్ రుణ రేటింగ్‌ను జపాన్ రేటింగ్ సంస్థ అప్‌గ్రేడ్‌చేసింది. ట్రిపుల్ బి నుంచి తాజాగా ట్రిపుల్‌బి ప్లస్‌కు పెంచుతున్నట్లు జపాన్‌కు చెందిన రేటింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ (జెఆర్‌అండ్‌ఐఐ)వెల్లడించింది. దేశ ఆర్థికవ్యవస్థ భవిష్యత్ అంచనాను స్థిరంగా కొనసాగించింది. ఈ ఏడాదిలో భార త్ రేటింగ్‌ను పెంచిన మూడో రుణరేటింగ్ సంస్థగా జపాన్‌సంస్థ నిలిచింది.2025 మే నెలలో మన రేటింగ్‌ను ట్రిపుల్‌బి మైనస్ నుంచి ట్రిపుల్‌బిగా అతిపెద్ద క్రెడిట్‌రేటింగ్ ఏజెన్సీ మార్నింగ్‌స్టార్ డిబిఆర్ మార్చింది. అమెరికాకు చెందిన ఎస్‌అండ్‌పి గత ఆగస్టులో భారత్‌రేటింగ్‌ను బిబిబిమైనస్‌నుం చి ట్రిపుల్‌బికి మార్చింది. అత్యంతశరవేగంగా అభివృద్ధిచెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి అని రేటింగ్ పెంపులో భౌగో ళిక సానుకూలతలు, బలమైన దేశీయ గిరా కీ, అనుకూల ప్రభుత్వ విధానాలు వంటివి కలిసి వస్తున్నట్లు జపాన్‌సంస్థ వెల్లడిం చింది.పన్నురాబడుల్లో పెరుగుదల, రాయి తీల హేతుబద్ధీకరణ, జిఎస్టీ హేతుబద్ధీకరణ, నిర్వహణ సామర్థ్యం ఉన్న స్థాయిలో రుణాలు వంటివి రేటింగ్‌కు మూలం అని పేర్కొంది. ప్రభుత్వ ద్రవ్య స్థిరీకరణ పురోగతి అత్యంత మెరుగ్గా ఉందని ఆర్‌ఐ రేటింగ్ సంస్థ భారత్ ఆర్థిక వ్యవస్థనుప్రశంసించింది.

## వాణిజ్యం




### బ్రేక్ తీసుకున్న మహిళలకు
# 'రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్'
### రెండో ఐటి సేవల సంస్థ బంపర్ ఆఫర్

**బెంగళూరు, సెప్టెంబరు 20:** దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ మహిళా టెక్కీలకు బంపర్ ఆఫర్‌ప్రకటించింది. కుటుంబం, ఇతర బాధ్యతల కోసం కెరీర్‌కు బ్రేక్ ఇచ్చి మళ్లీ ఉద్యోగంలో చేరాలనుకునే వారికి ఆఫర్ ఇస్తోంది. ' రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్' అనే కొత్త నియామక ప్రక్రియ ప్రారంభించింది. ఇక్కడ కనీసం 6 నెలలు ఉద్యోగ జీవితానికి బ్రేక్ తీసుకున్న మహిళలను తమ కంపెనీలోకి తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రోగ్రామ్ గురించి ఇన్ఫీ ఉద్యోగులకు మెయిల్ చేసింది. అలాంటి మహిళా ఉద్యోగుల్ని రిఫర్ చేస్తేవారికి రివార్డులు అందిస్తామని ప్రకటించింది. రివార్డు గరిష్టంగా రూ. 50 వేల వరకు ఉంటుంది. ఇది ఉద్యోగుల్లో సరికొత్త జోష్ నింపింది. జేఎల్3 కి రిఫర్ చేస్తే రూ. 10 వేలు ప్రోత్సాహకం ఉంటుంది. జేఎల్4 కు రూ. 25 వేలు, జేఎల్5కి రూ. 35 వేలు, జేఎల్6 కు రూ. 50 వేల చొప్పున ప్రోత్సాహకాలు అందించనుంది. అర్హతల విషయానికి వస్తే.. ముందుగా కనీసం 2 సంవత్సరాలు పని చేసి ఉండాలి. వరుసగా 6 నెలల పాటు ఉద్యోగం నుంచి బ్రేక్ తీస్కొని ఉండాలి. టెక్ లీడ్, డెవలపర్, మేనేజర్ స్థాయిల్లో .నెట్, జావా, ఒరాకిల్, పైథాన్, సేల్స్‌ఫోర్స్ ఇలాంటి టెక్నాలజీలకు సంబంధించిన ఉద్యోగాల్ని భర్తీ చేయాలని చూస్తోంది. ఇన్ఫోసిస్ తన ఇఎస్‌జి(ఎన్విరాన్‌మెంటల్, సోషల్ అండ్ గైడెన్స్) విజన్ 2030లో భాగంగా ఉద్యోగుల్లో మహిళల ప్రాతినిథ్యాన్ని పెంచాలని, 45 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఇన్ఫీ ఉద్యోగుల్లో మహిళల వాటా 39 శాతంగా ఉంది. ఇక్కడ కేవలం ఉద్యోగం ఇవ్వడం మాత్రమే కాదు బ్రేక్ తర్వాత తిరిగి వస్తున్న మహిళలకు నైపుణ్యాభివృద్ధి, మెంటార్‌షిప్ ట్రైనింగ్ కూడా ఇవ్వనుంది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 900 మంది మహిళల్ని తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14